UNIVERSAL
LIBRARY
OU_204899
UNIVERSAL
LIBRARY

OUP—391—29-4-72—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 V46V    Accession No. PG T568

Author వెంకటకవి, వేమకూర.

Title విజయవిలాసము. 1929.

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

# విజయవిలాసము

చేమకూర వేంకటకవిప్రణీతము.

శ్రీరామా బుక్ డిపో,
బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్స్,
సికింద్రాబాద్. (దక్కన్)

చెన్నపురి:
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.
1929

All Rights Reserved.

Printed at
the "VAVILLA" Pres
Madras.—1929.

# పీఠిక.

సుభద్రాపరిణయ మనునామాంతరము గల యీవిజయవిలాసమును చేమకూర - వేంకటకవి రచించెను. ఇయ్యది తంజావూరునకుఁ బ్రభువగురఘునాథరాజున కంకిత మొనర్పఁబడి యున్నది. ఈరఘునాథరాజు క్రీ. శ. 17-వ శతాబ్దారంభమున రాజ్యము చేసినట్లు కానవచ్చుచున్నది. కావున నీకవియును ఆకాలముననే యుండె ననుట స్పష్టము. విజయవిలాసము వ్రాయుటకుఁబూర్వము వేంకటకవి సారంగధరచరిత్ర మను నొకపద్యకావ్యమును రచించి యీకృతిపతికే యంకితముఁ జేసి యుండెను.

చేమకూర - వేంకటకవి ఆంధ్రనియోగిబ్రాహ్మణవంశసంజనితుఁ డని కొందఱును, భోగినీకులసంజాతుఁ డని మఱికొందఱును భిన్నాభిప్రాయులై యున్నారు. ఎట్టికులమునఁ బుట్టినను, ఈసరసకవి తనకవితామహిమచేఁ దనకులమునకు వన్నెయును వాసియునుఁ దెచ్చి యుండె ననుటకు సందేహము లేదు. విజయవిలాసము తెలుఁగునఁ గలయుత్తమప్రౌఢకావ్యములలో నొకటి యని సకలపండితజనంబులచే నేకగ్రీవముగాఁ గొనియాడఁబడుచున్నది. ఈసుకుమారకావ్యము వ్యంగ్యప్రధాన మై, ప్రతిపద్యరసాస్పదమై ఉచితశబ్దార్థాలంకారశోభితమై వినువారివీనుల నమృతంపుసోన లొలుకుసరసవచోరచనల నలరారుచున్నది.

ఇందలియితివృత్తము శ్రీమహాభారతమునుండి గ్రహింపఁబడి
ది. అర్జునుఁడు బ్రాహ్మణగోసంరక్షణార్థమై విలునమ్ములు గొన ధర్మరాజు
ంతఃపురంబుఁ జొచ్చి సమయభంగంబుఁ గావించుటయుఁ, దన్నివార

ణార్థమై భూప్రదక్షిణ మొనర్ప నగ్రజుననుజ్ఞఁ గొని బయలుదేఱుటయు, మార్గమధ్యంబున నులూపి యనునాగకన్యకచే వరింపఁబడుటయు, నటమీఁదఁ బాండ్యదేశాధీశుం డగుమలయధ్వజమహారాజుచే సంమానితుండై తదీయనందనయగుచిత్రాంగదను వివాహమాడుటయు, నచ్చటనుండి శ్రీకృష్ణునిచెల్లె లగుసుభద్రను వివాహమాడుతలంపున యతివేషముదో ద్వారకాపురంబుఁ జేరుటయుఁ, గృష్ణానుమతిచే దేవకీవసుదేవు లొసంగ బలరామునికిఁ దెలియకుండ సుభద్రను వివాహమై ద్వారకాపురంబు వెడలి త్రోవ నడ్డగించుయాదవసైన్యంబులఁ గెల్చి యింద్రప్రస్థంబుఁ జేరి సహోదరబంధుమిత్రసమాదరణముం బొందుటయు, సుభద్రయందుఁ బుత్త్రరత్నం బగునభిమన్యుఁ గాంచుటయు మొదలు గాఁగల విషయంబు లిం దతిమనోహరములుగ నభివర్ణింపఁబడి యున్నవి.

తండియార్పేట,<br>
చెన్నపురి.

వావిళ్ల. వేంకటేశ్వరులు.

శ్రీ.

# విజయవిలాసము.

## పీఠిక.

శ్రీలెల్లప్పుడొసంగ నీసకలధాత్రీచక్రమున్ బాహుపీ
ఠిలగ్నంబుగఁ జేయ దిగ్విజయ మీ డీకొన్నచందాన సే
వేళన్ సీతయు లక్ష్మణుండుఁ దను సేవింపంగ విల్ పూని చె
ల్వాలీలన్ దగు రామమూర్తి రఘునాథాధీశ్వరుం బ్రోవుతన్. 1

ఉ. శ్రీకలకంఠకంఠియు ధరిత్రియు దక్షిణవామభాగముల్
కైకొని కొల్వ వారిఁ గడఁకన్ గడకన్నులకాంతిఁ దేల్చి తా
నాకమలాప్తతం గువలయాప్తతఁ జెల్వెడు రంగభర్త లో
కైకవిభుత్వ మిచ్చు దయ నచ్యుతు శ్రీరఘునాథశౌరికిన్. 2

ఉ. శ్రీరుచిరాంగి నీభవనసీమ ధ్రువంబుగ నిల్చి నేలు ది
ధారుణి నీవ యన్నక్రియ దక్షిణపాణి నెఱుంగఁ జేయుశృం
గారరసాబ్ధి వేంకటనగస్థిరవాసుఁడు పూర్ణదృష్టి నెం
తే రఘునాథభూరమణదేవు గుణంబులప్రోవుఁ బోవుతన్. 3

తే. ధీయుతుఁ డటంచు నలువ దీర్ఘాయు వొసఁగి
కాయు రఘునాథవిభు వజ్రకాయుఁ గాఁగ
వీరవరుఁ డని హరుఁ డత్యుదారకరుణఁ
జేయు నెప్పుడు విజయు నజేయుఁ గాఁగ. 4

మ. మొగుడుందమ్ముల విప్పునప్పుడు రజంబున్ జక్రవాళంపుఁగొం
డగడన్ దేఱఁగ దైనపట్లఁ దమమున్ మందేహులన్ దోలి వా
సి గడల్కొంతతియందు సత్త్వముఁ బ్రకాశింపన్ ద్రిమూర్త్యాత్మఁ డం
దగు తేజోనిధి వేడ్కఁ జేయు రఘునాథాధీశుఁ దేజోనిధిన్. 5

శా. మాద్యద్దంతిముఖార్చనానియమమున్ బాటించు నెల్లప్పుడున్
సద్యఃపూర్ణఫలాప్తిచే మనుచు నంతర్వాణులన్ మామనో

హృద్యం డౌ రఘునాథశౌరియని కూర్మి న్సాటికిన్ బోటికిన్
విద్యాబుద్ధు లొసంగి ప్రోతు రతనిన్ విఘ్నేశుఁడున్ వాణియున్. 6

శా. ప్రాగల్భ్యంబున విష్ణుశంభుమతముల్ పాటించి సర్వంసహా
భాగం బందు సమప్రధానగతి యొప్పన్ రాజలోకంబులోఁ
దా గణ్యుం డని యచ్యుతేంద్రరఘునాథక్షోణిభృన్మౌళికిన్
శ్రీ గౌరుల్ సమకూర్తు రాహవజయశ్రీ గౌరులన్ నిత్యమున్. 7

మ. ప్రకటశ్రీహరియంఘ్రిఁ బుట్టి హరుమూర్ధం బెక్కె యాపాదమ
స్తకముల్ వర్ణన కెక్కు దేవి సహజోఽంచత్కులోత్పన్ననా
యకరత్నం బని యచ్యుతేంద్రరఘునాథాధీశ్వరస్వామికిన్
సకలైశ్వర్యములు న్నిజేశువలనన్ దాఁ గల్గఁగాఁ జేయుతన్. 8

క. ఆరాజశేఖరుఁడు ప్రియ, వారిజముఖి తోడుగాఁగ వర్ధిలువిమల
శ్రీరుచిరవంశమున ధా, త్రీరంజనసుకృతి చెవ్వనృపతి జనించెన్. 9

క. ఆచెవ్వనృపాలాగ్రణి, యాచంద్రార్కముగఁ గాంచి నరుణాచలవృ
ద్ధాచలములఁ గట్టించె మ, హాచతురసమీరగోపురావరణంబుల్. 10

తే. శీవి నచ్యుతరాయలదేవి యైన, తిరుమలాంబకు ననుజ యై తేజరిల్లు
మూర్తిమాంబను బెండ్లి యై కీర్తి వెలయఁ, జెవ్వవిభుఁడు మహోన్నతశ్రీఁ జెలంగె.

క. ఆమూర్తిమాంబ కఖిలమ, హీమండలనాథుఁ డచ్యుతేంద్రుఁడు సుగుణో
ద్దాముఁడు జన్మించెం ద, ద్భూమీపతి రంగధాముపూజ న్మించెన్. 12

శా. శ్రీరంగేశుఁడు వచ్చి యచ్యుతధరిత్రీభర్త యై భాగ్యరే
ఖారూఢిన్ విలసిల్లి తాను తనకున్ గైంకర్యముల్ చేసెఁ గా
కేరా జైనను జేయఁగాఁ గలిగెనే యిట్టివిమానం బహో
భూరిస్నిగ్ధముగా మహామణిమయంబుల్ గాఁ గిరీటాదులున్. 13

చ. గెలిచిన గెల్పు లర్థితతికిన్ దిన మిచ్చినయీవులున్ వహుల్
తలఁచిన విక్రమార్కు లొకలక్షయుఁ గర్ణులు కోటియున్ గదా
కలిగిన నీడువత్తు రనఁగాఁ దగు సాహసదానసద్గుణం
బులు ధరయందుఁ బుట్టఁగనె పుట్టినయచ్యుతభూమిజానికిన్. 14

శా. వీరాగ్రేసరుఁ డర్థిపోషణగుణావిఖ్యాతభావ్యద్యశో
ధౌరేయుండు మణీతులాదికమహాదానావళుల్ సేయఁ దా
నారా మార్గము పెట్టినట్టిఘనుఁ డాహా లోకమం దచ్యుత
క్ష్మారాణ్మౌళి యొనర్చుపుణ్యమహిమల్ శక్యంబె లెక్కింపఁగన్. 15

క. ఆపుణ్యఫలంబునను దయాపాథోరాశి యైనయలయచ్యుతభూ
మీపతికిన్ రఘునాథక్ష్మాపాలుం డుదయ మయ్యె జైవాతృకుఁ డై. 16

ఉ. పుట్టిన దాదిగాఁ దనదుపుణ్యమె దాదిగ వైరిభూమిభృ
ద్ఘట్టమదంబు దాఁ దిగ పదాదిగఁ దీశనుతప్రతాపుఁ డై
పట్టమహాభిషేకజమహాభాగ్యధురంధరుఁ డై యయోధ్య య
న్పట్టణ మేలుసామియొ యనన్ రఘునాథవిభుండు వర్ధిలున్. 17

మ. రసికుం డౌరఘునాథుకీర్తిసతి యారా తోల్త వాగ్బంధమున్
రసవాదంబును రాజవశ్యవిధి నేరం బోలుఁ గాకున్న వె
క్కసపుంబ్రౌఢి వహించి శేషఫణి మూఁగం జేయఁ దారాద్రి ను
ల్లసము ల్వల్కఁగ ఛత్త్రచామరమహాలక్ష్ములన్ శక్యమే. 18

చ. నలువగ నెన్న నైనరఘునాథనృపాలుఁడు గల్గఁగా మహీ
స్థలి నిఖిలైకధర్మములుఁ దామరతంపర లై చెలంగఁ గొ
ల్లలుగ నశేషసజ్జనకులంబు సుఖంబు గనెన్ సమస్తవి
ద్యలుఁ గన టెల్లఁ బాసి మొఱపై వెలవెట్టె సభాంతరంబులన్. 19

ఉ. శైలము లెక్కి యష్టమదసామజపాళులమీఁదుగా మహా
కోలము వెన్ను దాఁటి పలుగొమ్ము మొనం బడి సర్వదావిష
జ్వాలలు గ్రమ్ము శేషుఁ గలచాయని యోడక వచ్చి కూడె నా
భూలలితాంగి కెంత వలపో రఘునాథనృపాలునందునన్. 20

సీ. రత్నాకరాంతోర్వరావిహారుం డౌట నగ్రహారము లసంఖ్యముగఁ జేసె
నమితదానవినోది యగుటఁ గళ్యాంశరభద్రకుంభీక్షణపరతఁ దనరె
దక్షిణనాయకోత్తముఁ డౌట మేలైన మలయజగంధిమండలము నేలె
భరతవిద్యాధురంధరుఁ డౌట రంగస్థలంబు రామాలంకృతంబు చేసె
తే. నార కర్ణాటసింహాసనాధిరాజ్య,భరణనిపుణగుణోద్దండబాహుదండ
జనితసాపత్న్యసంవాదజయరమామ,హీలలితకేళి రఘునాథనృపతిమౌళి. 21

శా. రాజున్ భోగియుఁ సౌమ్యుఁడున్ గవియుఁ సర్వజ్ఞుండు నీడౌ ననన్
దేజఃప్రౌఢవచోవివేక నయ భూతి శ్లాఘులన్ మించు నా
రాజున్ భోగియుఁ సౌమ్యుఁడున్ గవియు సర్వజ్ఞుండు నెబ్బంగులన్
రాజింపన్ రఘునాథభూరమణవర్యుండే ధరామండలిన్. 22

సీ. అదిరిసింగపుఁబల్ల మమరించె నేరాజు మేలుఁ దేజీకిఁ బదివేలు సేయఁ
గిలిబింగరుదిండ్ల పికిలిపచ్చులయందలం బెక్కె నేరాజు లక్ష సేయఁ

కనకమయంబుగాఁ గట్టించె నేరాజు సాటి లేనినగళ్లు కోటి సేయ
కంఠమాలిక మొదల్ గాఁ బెట్టె నేరాజు గొప్పసొమ్ములు పదికోట్లు సేయ
తే. నతఁడు విభుమాత్రుఁడే బహుళాగ్రహార, నిత్యసత్త్రమహాదాననికరపోషి
తాహిమాచలసేతుద్విజాభిగీర్ణ, పుణ్యవిభవుండు రఘునాథభూవిభుండు. 23

చ. త్రికరణశుద్ధి నచ్యుతుని శ్రీరఘునాథనృపాలు వైఖరిన్
సకలమహీసురావళికి సత్త్రము లెవ్వడు వెట్టలేఁడు గా
కొకదొరయందు లెక్క విని యొక్కొకనాఁటికి యింతలెక్క మిం
తకుఁ దగసాగెనా యనక తా ముద మందినఁ జాలు నెమ్మదిన్. 24

సీ. అడుగుమాత్రమె కాక యంతకెక్కుడు గనీఁ జాలెనే యల బలిచక్రవర్తి
యావేళ కటుదోఁచినంతమాత్రమె కాక కోర్కి కెచ్చిచ్చెనే యర్కసూతి
తూఁగినమాత్ర మిత్తునని గా కిచ్చె వచ్చినది కొమ్మనియెనే శిబివిభుండు
కలమాత్ర మపు డిచ్చెఁ గాక కట్టడ గాఁగ ననిశంబు నిచ్చెనే యమృతకరుఁడు
తే. వారి నేరీతిఁ బ్రతిసేయవచ్చు నెల్ల, యర్థులఁ గృతార్థుల నొనర్చునట్టియప్ర
తిపదితరణికి మహాప్రతాపతిగ్మ, ఘృణికి నచ్యుతరఘునాథనృపతిమణికి. 25

ఉ. తప్పులు వేయుఁ గల్గినను దాఁగను నమ్మినవారిపట్లఁ దాఁ
జెప్పినమాట యూర్జితము సేయు నొకం డొరుమీఁదఁ గొండెముల్
సెప్పిన వానికై మనవి చెప్పినరీతిగ నెంచు నీడుగా
నిప్పటిరాజు లచ్యుతనరేంద్రుని శ్రీరఘునాథశౌరికిన్. 26

సీ. ఆకారమున నలునంతవాఁ డౌనె కా హయసమ్యగారూఢి నంతవాఁడె
యతిదయామతి రామునంతవాఁ డౌనె కా యసమానగురుభక్తి నంతవాఁడె
యమృషోక్తి ధర్మజునంతవాఁ డౌనె కా యన్నసత్త్రఖ్యాతి నంతవాఁడె
యాలంబునఁ గిరీటియంతవాఁ డౌనె కా యమితనాట్యప్రౌఢి నంతవాఁడె
తే. రసికమాత్రుండె యంతఃపురప్రవీణ, సారసారస్వతాధారశారికాశు
కవనకృతముఖశుకకళాకలనవ్యాప్త, బుధజనాస్థాని రఘునాథభూమిజాని. 27

ఉ. మాటలనేర్పులా సరసమార్గములా కొలు వుండురీతులా
పాటలగంధులా కళలభాగ్యములా బహుదానలీలలా
నాటకశాలలా యొకట నన్వల దెన్నిటఁ జూడ నన్నిటన్
మేటియుఁ గీర్తిలోలుఁడుఁ జుమీ రఘునాథనృపాలుఁ డిమ్మహిన్. 28

వ. అని రఘునాథమహీకాంతుననంతశోభనగుణమ్ములలోనఁ గొన్ని యభివర్ణించి. 29

తే. నన్ను నడిపినబహుళసన్మాన మెంచి, యఖిలవిద్యావిశారదుఁ డగుటఁ గాంచి
యవని నింతటిరాజెవ్వఁ డని నుతించి, కృతు లొసఁగఁ గీర్తికలదని మతిఁ దలంచి.

ఉ. తా రసపుష్టిమైఁ బ్రతిపదంబున జాతియు వార్తయుఞ్ జమ
త్కారము నర్థగౌరవముఁ గల్గున నేకకృతుల్ ప్రసన్నగం
భీరగతిఞ్ రచించి మహి మించినచో నిఁక శక్తు లెవ్వ ర
య్యా రఘునాథభూపరసికాగ్రణికిఞ్ జెవి సోఁకఁ జెప్పఁగన్. 31

మ. కలిగెం గాఁ దనసమ్ముఖం బనియె సత్కారంబు తాఁ జేయ నా
తల కెందే శిరసా వహింతు రనియుం దాఁ గాక లే రెందు సా
ధులకుం దిక్కనియుం దయన్ మనుపురీతు ల్గాక శక్యంబె వి
ద్యల మెప్పింపఁగ నచ్యుతేంద్రరఘునాథస్వామి కెవ్వారికిన్. 32

చ. అని గణియించి రైనను గుణాంశ మొకించుక కల్గినం బళా
యను నదిగాక మిక్కిలి నిజాశ్రితపక్షము గల్గు సత్కృపా
ఖని యణుమాత్ర మైన నొక కానుకఁ దెచ్చినఁ గొండగాఁ గనున్
మనమున నచ్యుతేంద్రరఘునాథుఁడె శ్రీరఘునాథుఁ డెన్నఁగన్. 33

క. కావున నే నొనరించిన, యీవిజయవిలాస మనెడి కృతిరత్నంబున్
గేవలభక్తిని గానుక, గావించెద నని నితాంతకౌతూహలినై. 34

క. శుభవాసరమున నయ్యెడ, నిభరాజముఖోపదానిరీక్ష్యచ్ఛ మహా
విభవాభిరాముఁ డై భా,పభవాకృతి భద్రపీఠవాసోజ్జ్వలుఁ డై. 35

సీ. కుందనంపుఁబసిండి కుళ్లాయిజగలపైఁ జౌకట్లసిగనిగ ల్చాకళింప
హురుమంజిముత్యాలయరచట్టపై గొప్ప పతకంపుహారము ల్పరిఢవిల్ల
వెలఁజెప్పరానికెంపులవంకజముదాడి పీతాంబరంబుపైఁ బెరిమె కెఱప
గబ్బిమన్నెకుమారగండపెండారంపుజిగి పదాగ్రంబుపైఁ జెంగలింప

తే. దొరల మంత్రులఁ గవుల నాదరణ సేయుం, గరముకంకణకాంతి నల్గడల నిండ
నిండుకొలు వుండెఁ గన్నులపండువుగను, శ్రీని నచ్యుతరఘునాథభూవిభుండు. 36

తే. అట్టు లోడ్డోలగం బున్నయవసరమున
వినయభయసంభ్రమములు నా వెంట నంట
ననుఁ గృపాదృష్టిఁ జల్లఁగాఁ గనుచు నుండ
సమ్ముఖమ్మున కరిగి యంజలి ఘటించి. 37

ఉ. ఏలికమాత్రమే మహిమ నీశ్వరుఁడే తలపోసి చూడ నా
పాలిటిరామభద్రుఁ డని బంగరుఁబూవులఁ బూజ చేసి నేఁ
జాల నలంకృతిం బొసఁగుసత్కృతి కానుక చేసి కీర్తి భూ
శ్రీలలితాంగులన్ వలనఁ జేసిన శ్రీరఘునాథశౌరికిన్. 38

ఉ. శ్రీరసభావముల్ వెలయఁ జెప్పఁ బ్రబంధము లెన్నియేని మీ
పేరిట నంకితం బిడిన బిడ్డల నెందఱఁ బేరు పెట్టినన్
దీరు ని మీఋణం బయినఁ దెచ్చితిఁ గాన్క పరిగ్రహింపు మ
య్యా రఘునాథభూపరసికాగ్రణి మామకకావ్యకన్యకన్. 39

సీ. ఘోటక ఖుర పుట క్షుణ్ణ ధరా జాత పాంసువుపై నుల్లభంబు గాఁగ
ఘటసింహాద్రిక్రమోద్భటసింహనాదముల్ స్వస్తివాచంబులచంద మొందఁ
బదిదిక్కు లాక్రాటఁ బగిలి బీటలువాఱ భేరీనినాదముల్ బూరటిల్ల
విజయ సమారబ్ధ వేళ కౌతుకమున మొగమున గరువంపుమురువు దోఁప

తే. గారవు పెండ్లికి నేఁగిన ట్లనికి నేఁగి, యక్షతంత్రంబు లిని యేటిలక్ష మనుచు
లేక మోవక గెల్చుట నీకె చెల్లు, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 40

సీ. ఎంచి రంటివి గాని యీసారి గట్టిగాఁ దెగుఁ గార్య మనువార్తఁ దెలుపవైతి
మించి రంటివి గాని మేపని యదరంగ నడిచె సైన్యం బని నుడువవైతి
వంచి రంటివి గాని యాఖిలతరభటోద్భటసంగరం బని పలుకవైతి
మొగిసి రంటివి గాని ముకుటము ల్తెగి రాజశేఖరుల్ పడుట సూచింపవైతి

తే. పనుచు నీధాటి కెరవాఱునహితవీరు, లదరు ననుమాట వెడలక బెదరి పల్కు
చారుఁ గని నేర మెంతురు సారెసారె, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 41

సీ. భిన్నకటంబులై పేరు పెంపును లేక గంధనాగంబు లెక్కడ నడంగె
బాహ్లిక శక సింధు పారసీకోద్భవ హయఘట్ట మేగొందియందు డిందెఁ
బోటుగంటులఁ దూఱి పోవుదారుణ మైన మాస్టీలగమి యెందు మ్రగ్గిపోయె
గర్వంబు మీసలు గన్నట్టు లుండెను దొరలయామిక లెందుఁ దొలఁగి పోయెఁ

తే. నరులపాలింటి లీలలఁ బన్ను మొన్న, మాయ నన్నెరు నీఖడ్గ మంత్రవాది
గెలిపినను నేటిమేలైన గెలుపు గంటి, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 42

సీ. రంభ వాకిటను దోరణములు గట్టెను తీవర మొకకొంత నిలుపడియె
మేనక యింటిలో మేల్కట్లు సవరించు సంరంభ మొకకొంత సవలువాఱెఁ
గనకాంగి యింటిలోఁ గర్పూర వేదికల్ సవరించు టొకకొంత జాగుపడియె
హరిణి బంగరుమేడ నరవిరిసెజ్జలు నిర్మించు టొకకొంత నిలుక దయ్యె

తే. ఉబ్బుగొబ్బున నీశౌర్యమహిమ వినక, తెగువతోడుత నెదిరించి తిరిగి విఱిగి
పాఱిపోయినమన్నీలపాటు సూచి, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 43

సీ. అతులభూరిప్రతాపార్కదీధితి చేతఁ గట్టిగాఁ గాఁకలు పుట్టు పిదప
ఘోరారిగళరక్తధారాళవృష్టిచే నాని దుక్కికిఁ బదనైనపిదప
హయదట్ట ఖుర పుటహల్యాముఖంబున నంతట దున్ననయ్యిట్టిపిదప
మొలచినసీకీర్తి మొలకలు తఱుచుగా నెదపెట్టి పైరు గావించుపిదపఁ

తే. గాపు నిలుపవె బేతాళగణము నెల్ల, నట్టిపట్టుల కతెగి నీ పరుల నోడ
పాటు చేసితి వనుట యేపాటి తలఁప, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 44

సీ. ఒకరు వోయినదెస కొకరు వోవక పాఱి నరివీరులకు దాహగరిమ మించె
గడగడ వడఁకి నల్గడల కేఁగక భీతిఁ జెందినవారిపైఁ జెమట పుట్టె
మున్నాడి యెలగోలు మూఁకలఁ బోట్లాడుపరులపైఁ బాటలప్రభలు మీఱెఁ
జేగ దెచ్చుక కొంత సిగ్గున నెదిరించురాజులయొప్పు బీరము దొలంగెఁ

తే. దెగువతోడుత ధరియించి తీవ్రకోప, భరితరూక్షాక్షినియమితప్రభలపేర
నీవు ఘర్మార్కవిస్ఫూర్తి నెఱపునపుడు, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 45

సీ. తలలు వీడఁగఁ బాఱు ధరణీశ్వరులఁ జూచి యంటి వెన్నాడనియట్టిమహిమ
పడినయేనుంగుల ప్రక్కల కొదిగినరాజులఁ జూడని రాజసంబు
జళిపించుచంద్రహాసములు పాఱఁగ వైచి మ్రొక్కువారలమీఁద మొనపుకరుణ
నెత్తురు గనుపట్టి హత్తినభీతిచేఁ గలవరించినవారిఁ గాచుగరిమ

తే. మెన్నఁ దనమీఁద బలముతో నెనసి మొనసి, యెఱుగురాణువఁ బొమ్మను వీరవరుని
కీర్తి గంటిమి జగదేకకీర్తనీయ, సమరనిశ్శంక రఘునాథ సాహసాంక. 46

క. అని విన్నపింపఁ జిత్తము, ననుగొత్తఁ బరిగ్రహించి నాపై నింతం
తనరాశ్రితవత్సలత్వము, కనిపింపఁగ హర్షభర వికస్వరముఖుఁడై. 47

తే. కలనయిన మిమ్ముఁ గా కన్యుఁ గొలువ నంటి
కృతు లొకరికీను మీకె యంకితము లంటి
పలికినప్రతిజ్ఞ చెల్లింప వలదె యిట్లు
వాఙ్నియమరూఢి నీయంత వాఁ డింకేఁడి. 48

క. వాసింతుఁ గవిత చెప్పిన, వీసర వోవకట భక్తివిశ్వాసంబుల్
నీసొమ్ములు సామాన్యుఁడ, వే సూర్యవరప్రసాది విజ్జగ మెఱుఁగన్. 49

క. ప్రతిపద్యమునందుఁ జమత్కృతి గలుగం జెప్పనేర్తు వెళ్లిద వెఱగా
కృతి వింటి మపారము గా, క్షితిలో నీమార్గ మెవరికిన్ రాదు సుమీ. 50

తే. క్షత్త్రధర్మమ్మెకద నీకుఁ గలది మొదలఁ
దమ్ములు సుతుల్ హితులు గూడ మమ్ముఁ గొలిచి
తిపుడు కృతియును జెప్పి మా కిం పొనర్చి
తోఁకటఁ గా వెన్నిటను బ్రయోజకుఁడ వీవు. 51

తే. అని సుధామధురోక్తుల నాదరించి, మంజులపదార్థభూషణాంబరకదంబ కరి తురంగాది వాహనోత్కరము లిచ్చి, న న్నసాధారణముగ మన్నన యొనర్చె.

చ. అభినవభోజరాజబిరుదాంకుఁడు శ్రీ రఘునాథశౌరికిన్
శుభమతి నేలినందులకు జూడిదచేసితి నార మిక్కిలిన్
సభల గణింప మన్నన లొనర్పఁ బ్రబంధము నింతయుత్తమ
ప్రభునకు నంకితం బొనరుపం గలిగెం గద యంచు వేడుకన్. 53

ఉ. ఆనతి యిచ్చినా యది శిలాక్షర మెవ్వని నేని మెచ్చినా
వానిఁ గృతార్థుఁ జేయుఁ దగవాఁ డయినన్ శరణంబుఁ జొచ్చినా
యానరు నేర మెంచక తనంతటివాని నొనర్చు నిచ్చినా
యేనుఁగుపాఁడి యీడు గలదే రఘునాథనృపాలమౌళికిన్. 54

ఉ. ఎందును విద్యలే యెఱుఁగ రెవ్వ రెఱింగినఁ గొంతమాత్రమే
యందును సాహితీరసమహత్త్వ మెఱుంగ రెఱింగిరేని యా
యంద మెఱుంగలే రెఱిఁగినప్పటికిన్ విని మెచ్చి యీయ ర
న్నం దగు నచ్యుతేంద్రరఘునాథవిభుండె ప్రవీణుఁ డన్నిటన్. 55

సీ. ఏరాజుభుజశౌర్య మేదులఖానాది వజ్రీలచెలిమికి వశ్యవిద్య
యేరాజువిక్రమసారంబు విద్వేషిమహిమపలాయనమంత్రశక్తి
యేరాజువీక్ష సమీహితకర్ణాటరమనాట్యవిద్యకు రంగభూమి
యేరాజుచరితంబు వారాశివేష్టితమేదినీపతులకు మేలుబంతి

తే. యతఁడు చెలువొందుఁ జినచెవ్వయచ్యుతేంద్ర
జనకజననపుణ్యపరిగణ్యఫలనిభాత్మ
పుత్త్రభావప్రమోదసంపూర్ణహృదయ
పంకజాతుండు రఘునాథపార్థివుండు. 56

సీ. సింహాసనము మీట శిథిల సూటులు విని గట్టిగా నిలుపఁ గంకణము గట్టెఁ
గోటిసంఖ్యలు మీఱఁ గూర్చినధనరాశి గొల్చువారల కిచ్చెఁ గొల్చువరకు
తుండీర పాండ్యాది మండలేశ్వరులపై దండెత్తి విడిసె నుద్దండమహిమ
నేల యీనినయట్లు నిలిచినవైరులఁ బంచబంగాళ మై పాఱఁ దఱిమె

తే. గర్వితారాతిమస్తకఖండనోత్థ, రక్తధారానుషంగాతిరక్తధార
నిజకృపాణికఁ గావేరినీటఁ గడిగె, నిఖిలగుణశాలి రఘునాథనృపతిమౌళి. 57

సీ. ఘనఘనాఘనముల కాలసంకెలఁ బెట్టు పాండ్యుని వెన్నాడి పట్టెఁ దఱిమెఁ
దుండీరనాథుండు దురమునఁ బరవంగఁ జూచి ప్రాణము దయఁ గాచి విడిచెఁ
గయ్యాన వెనుకఁ ద్రొక్కనిరాజు లెదిరింపఁ జేరిన రాజకోశములఁ గట్టెఁ
బోరాడఁగా రానివైరులకోటలు పంపులచే లగ్గపట్టి తివిచె

తే. నితఁడు సామాన్యుఁడే ధర నెంచి చూడ, విజయనిస్సాణరాణనిర్విణ్ణహృదయ
భీతరాజన్యసైన్యనిర్భీతిదాన, బిరుదనిజపాణి రఘునాథ భిదురపాణి. 58

ఉ. ఇచ్చెనెడన్ బదార్థ మడి గిచ్చునొ తా దయసేయఁగా దనన్
వచ్చునొ మించి యొక్కఁడన వచ్చునఁ దానది యిచ్చగించునో
యిచ్చిన నిచ్చెనే సరిగ నెవ్వరిపై దయచేసెఁ జేసెనే
యచ్చతురాస్యుఁడుం దెలియఁ డచ్యుతు శ్రీరఘునాథు చిత్తముం 59

## షష్ఠ్యంతములు.

క. ఏతాదృగ్గుణ ఖనికిన్, సీతాదృక్షోహ నాంఘ్రి సేవా ధనికిన్
శాతాసి కలిత బాహా, స్ఫీతాసి విమత రాజ నికాయావనికిన్. 60

క. సాక్షాన్మనోజునకు క్షోద క్షమ రస భావ సుకవి లోభోజునకున్
దాక్షిణ్యగణేయునకున్, దక్షిణ సామ్రాజ్య విభవ ధౌరేయునకున్. 61

క. సుస్థిర లక్ష్మీమహిత మణి స్థగిత గృహాంగణునకు నేపాళ నృపా
ల స్థాపన చణునకు సక, లాస్థాన ప్రణుత వర గుణాభరణునకున్. 62

క. కీర్త్యుదారాధరితా, మర్త్య మహీరుహ సుధాబ్ధి మహిమాఘృణికిన్
ధాత్ర్యవదరికంపృణికిన్, మూర్త్యంబాగర్భశుక్తిముక్తామణికిన్. 63

క. అఘటన ఘటనా చాతుర్య ఘనోర్జిత కార్య నిర్వహణ ధూర్వహ ధీ
మఘవాచార్యున కచ్యుత, రఘునాథ వసుంధరాధిరాడ్వర్యునకున్. 64

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన విజయవిలాసం బను శృంగార
ప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టిదనిన నైమిశారణ్యమహర్షులకు రోమహర్షణి
యిట్లని చెప్పం దొడంగె. 65

శ్రీరస్తు.

# విజయవిలాసము

## ప్రథమాశ్వాసము.

శా. చంద్ర ప్రస్తర సౌధ ఖేలన పరి శ్యామా కుచద్వంద్వ ని
స్తంద్ర ప్రత్యహ లిప్త గంధ కలనా సంతోషిత ద్యోధుని
సాంద్ర ప్రస్ఫుట హాటకాంబురుహ సంచచ్చంచరీకోత్కరం
బింద్రప్రస్థపురంబు భాసిలు రమాహేలాకళావాసమై. 1

ఉ. ద్వారక ముద్దుఁజెల్లె లఁట తన్నగరీమణి సృష్టి యన్నిటం
దరుగ దైనచో నిఁకయ నేర్పులమే రని యెంచి చేసెఁ బో
ధారుణి విశ్వకర్మ గుఱి దానికి నెక్కుడ సేసి లేసిసిం
గారము గల్గు టట్లు వెనుకన్ సృజియింపక యుండునే సుమీ. 2

క. వెండియుఁ బైఁడియుఁ దడఁబడ, చూడం బురి నెందుఁ జూడ నుండఁగవలయున్
భండారము లై యందఱి, యిండ్లఁ గైలాస మేరు పృథ్వీధరముల్. 3

సీ. తడఁబాటు గలదు వేదముల నాతని కంచుఁ బరమేష్ఠి మెచ్చరు ధరణిసురులు
కడమాటు పగవారిఁ గని తా మఱచె నంచు భార్గవు మెచ్చరు బాహుజనులు
పనికి రా కొకమూలఁ బడియె నాతనివస్తు వని కుబేరుని మెచ్చ రర్యజనులు
పేటిపా టైన నాఁగేటిపాటున మించు నని హలాయుధు మెచ్చ రంఘ్రిభవులు
తే. పాడిఁ దప్పక ధర్మంబు పట్టువిడక, లక్షలకు నమ్మఁ జాలి నల్గడల భూమి
వరులు మే లనఁ దగి యిట్లు పురిఁ బొలుతురు, చదువుసాములధనధాన్యసంపదలను.

ఉ. నీసరి యైన దేవతటినిం గలఁగించెద నీ పదంపుమా
నాసరి శేషపన్నగఫణానివహంబు నటంచు నప్పురిం
బాసలు సేసికొన్న పన భాసిలు సాలశిఖాళి ఖేయముల్
పొసమె యైన విష్ణుపదముం బలిపీఠము ముట్ట నేటికిన్. 5

ఉ. కే లమృతాంశులోకకము కెమ్ముద మంచుఁ దలంచి బాలవా
తులిపపిండిసోయగపుమేడల గుజ్జెనగూళ్లసందడిన్

బాలిక లుండి యావలఁ జనంగని చింతలి వంటయింటికిం
జే లిడి యొందుఁ బోఁగలదు నేఁటికి నే మని యాదు రెందులన్. 6

ఉ. పున్నమరేలఁ దత్పురముప్రాంతసె ప్రో శిఖరాళి దాఁకి వి
చ్ఛిన్నగతిన్ సుధారసము చింది పయిం దిగవాఱ నంతనుం
డిన్నెల సన్నగిల్లు నది నిక్కము గా వని రేసి యా పదా
ర్యన్నె పసింది మేడలకు రాఁ గని యే మిల సౌధనామముల్. 7

ఉ. వేడుక నప్పురీహయులవేగముఁ గన్గొని లేళ్లు గాడ్పుతోఁ
గూడి చన న్వలెన్ మనము గూడఁగ రోసిక యోడినట్టివా
రోఁడనివారి మోచు టని యొద్దికఁ బందము వైచి కూడ లే
కోడెనొ కాక మాయఁగఁ బ్రయోజన మే మనిలుం గురంగముల్. 8

ఉ. చుట్టును గట్టి యుండు నొకచో సెడ మించుక లేకయుండఁ ద
త్పట్టణ బాహ్యభూముల మహావళమాడల మేమి చెప్ప ని
ట్టట్టు దెమల్ప రా కరిభయంకర మై దివితోడ రాయుచున్
బెట్టనికోట గాదె గజబృంహము లెందును రాజధానికిన్. 9

ఉ. గాళకు లాపురీభటశిఖామణు లెక్కటివీరు లుక్కునన్ లఁ
శిలశరాళను స్పర్ధమి పెట్టినబాటులు వైరి కెల్ల దే
తాకుఁడు వచ్చి డగ్గఱిన దబ్బర గా దొకదెబ్బ వేయఁగాఁ
జాలుదు రేమి చెప్ప మఱి సంపద సేయరు సాహసంబులన్. 10

సీ. ఆరామసీమలయందు నుండి కవళ్లు ముద మెసఁగ వసంతుఁ డెదురు మాచు
మునిమాపుకడలఁ బ్రొన్ననపంటిసెఱజోడు శిశిరమునిరములకెలనఁ జూచుఁ
బ్రొద్దు వోయినవేళ రోహిణీప్రాణేశుఁ డుడ్డు మేడల మీఁద వెనకఁ జూచుఁ
దెలతెలవాఱంగ మఱియు గంధవహుండు సోకఁగ గుడ్లగూఁబ చొచ్చు చూచు
తే. నాపురివిలాసవతులయొయ్యారములకుఁ, గడు సొగసి వారిరాకలు కాచి కాది
విరహులఁ గలచువారె యివ్విధము గాఁగ, నున్న వారల నిఁక వేఱె యెన్న నేల.

క. మగవానిని మగవాఁడును, మగువను మగువ గనును వలచు మఱి యే మన న
న్నగరపురాజకుమారుల, జిగిబిగిసోయగము చెలువసింగారంబుల్. 12

చ. పొలయులు కాని యున్నపువుఁబోణులు ఖండిత నాయికా లలా
మలు మరి సియ్యఁబోల్ వలచుమాపిను రేటికి వచ్చె నమ్మ తాఁ
బిలువని పేరఁటం బనుచు బెగ్గిలి వాగులఁ గౌఁగిలింపఁ గా
బొలుపుగ నందుఁ బెండ్లినముపుల్ నవువన్ పలినాలితెమ్మెరల్. 13

ఉ. ప్రాయపుగాయకుల్ వెలసి పాన సెగాదిగఁ జూడ నేర్పు తా
రా యివి దండ మీఁదఁ గొసరం దొరఁకొంటిరి మంచిసాములే
పో యటు లైనచో సరసము ల్గద మీ కిపు డంచు నప్పురిం
గాయజుతూపు లమ్ముదురు కందువమాటలఁ బుష్పలావికల్. 14

సీ. గొప్పలై మిన్నందుచప్పరా లెక్కి లాఁగులు వైచుచోఁ జంద్రకళ లనంగఁ
గవకంబు వర్షించుఘనుల మ్రోల నటించి మెఱయుచోఁ దొలకరి మెఱుపు లనఁగఁ
మాటికిఁ జూసర మది కాసఁ గొల్పుచోఁ బ్రతిలేనిబంగారుప్రతిమ లనఁగ
గుపితనాథులఁ గూర్మిఁ గొసరుజంకెన నాటఁ గనుచో మరుశిలీముఖము లనంగఁ
తే. జెలఁగి యింపుగనగఁ బాడఁ జెప్పఁ జదువ, నలవ వలపింప నేర్చినయలరుఁబోండ్లు
విపుల భరత కళాశాస్త్ర నిపుణ లైన, నిరుదుపాత్రలు గలరు తత్పురమునందు. 15

సీ. అతివినోదముగాఁగ రతుల మెప్పించు నీ పచ్చలకడియాలపద్మగంధి
చక్కెరమో విచ్చి చవులఁ దేలించు నీ ముత్యాలకమ్మలముద్దులాడి
తృణముగా లోఁజేయు సెంతటివాని నీ నీలాలముంగఱనీలవేణి
వెలలేనిపొందిక విడిపడి మెఱయు నీ కెంపులబొగడలకీరవాణి
తే. యనుచుఁ దమలోన నెఱజాణతనము మీఱ, వారకాంతామణులమేలువార్త లెల్ల
వెన్నెలబయళ్ల గేలి గావించి నగుచు, విటులు విహరింతు రప్పురి వీథులందు. 16

తే. పోఁక మ్రాఁకులమహిమ కప్పురపుటనఁటి, యూకుఁదోఁటలసౌభాగ్య మంద కలదు
ప్రబలుఠాకికసాధనసంపదలమహిమ, వీటిరహి మెచ్చవలయుఁ బో వేయునోళ్ల. 17

ఉ. అణిమెఱుంగుముత్తెపుటొయారపుముగ్గుల రత్నదీపికా
శ్రేణులు ధూపవాసనలు హృద్యనిరంతరవాద్యఘోషముల్
రాణఁ బొసంగఁ బ్రోలు మిగులం గనువిం దొనరించు నిత్యక
ల్యాణముఁ బచ్చతోరణము నై తను లందఱు నుల్లసిల్లఁగన్. 18

ఉ. ఆపుర మేలు మేలు గిరి యంచుఁ బ్రజల్ జయవెట్టుచుండ నా
జ్ఞా పరిపాలన ప్రభుఁడు శాంతి దయాభరణుండు సత్యభా
షా పరతత్త్వకోవిదుఁడు సాధుజనాదరణుండు దానవి
ద్యా పరతంత్ర మానసుఁడు ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁ డై. 19

శా. దేవబ్రాహ్మణభక్తిప్రౌఢి ప్రియవక్తృత్వంబు కానాది వి
ద్యావైదుష్యము దిక్కు ధర్మమునకుం దాక్షిణ్య మర్యాదకున్
ఠా వౌచిత్యము జీవగఱ్ఱ హితశిష్టవ్రాతసంతోషణ
శ్రీ వజ్రాంగి యజాతశత్రుఁడు మహీభృన్మాత్రుఁడే చూడఁగన్. 20

సీ. అవలఁబోయిన వెన్క నాడు టెన్నఁడు లేదు మొగముముందఱ నంట మొదలెలేదు
మనవి చెప్పినఁ జేయ కునికి యెన్నఁడు లేదు కొదవ గా నగుపుట మొదలె లేదు
చన విచ్చి చౌక చేసినది యెన్నఁడు లేదు పదరి హెచ్చించుట మొదలె లేదు
మెచ్చినచోఁ గొంచె మిచ్చు టెన్నఁడు లేదు మొగమిచ్చకపుమెచ్చు మొదలెలేదు
తే. మఱియుఁ దొల్లిటిరాజులమహిమ లెన్న
నితఁడె పో సార్వభౌముఁ డప్రతిముఁ డనఁగ
ప్రజలఁ బాలించె సకలదిగ్వ్యాసమాన
కీర్తివిసరుండు పాండవాగ్రేసరుండు. 21

సీ. ఎంత లెస్సగ నున్న నంత వేడుకె కాని ప్రజలకల్మి కసూయపడుట లేదు
తనుఁ గొల్వవలె నంద ఱను ప్రియంబే కాని మానిసి వెగటించు టైన లేదు
నిచ్చ వేఁడిన నర్థి కిచ్చు చిత్తమె కాని మును పింత యిచ్చితి ననుట లేదు
కేవలక్ ధర్మ మార్గించుదృష్టియె కాని న్యాయంబు దప్పిననడక లేదు
తే. కలఁడె యిటువంటిరాజు లోకమున నెందు, జలధి వలయిత వసుమతీ చక్ర మెల్ల
నేలవలె శాశ్వతముగాఁగ నీఘనుండె, యేల వలె నన్యు లన నానృపాలుఁ డలరి. 22

ఉ. కోప మొకింత లేదు బుధకోటికిఁ గొంగుబసిండి సత్య మా
రూపము తారతమ్యము లెఱుంగు స్వతంత్రుఁడు నూతనప్రియా
టోపము లేనినిశ్చలుఁ డిటుల్ కృతలక్షణుఁ డై చెలంగఁగా
ద్వాపరలక్షణం బనఁగ వచ్చునొకో యలధర్మనందనున్. 23

క. దుర్జయ విమతాహంకృతి, మార్జన యాచనక దైన్య మర్దన చణ దోః
ఖర్జులు గల రతనికి భీ, మార్జున నకుల సహదేవు లనునను జన్ముల్. 24

క. పంచామరతరులో హరి, పంచాయుధములొ గిరీశుపంచాస్యములో
యంచున్ సకలజనంబులు, నెంచన్ బాండవులు వెలసి రేవురు ఘను లై. 25

చ. ఒరిమయు భక్తియు న్ననరు నోర్పుఁ గనంబడఁ బెద్దపిన్నయం
తరువు లెఱింగి మాట జవదాఁటక చెయువ్వల వేఱు లేక యొం
డొరులమనమ్ములో మెలఁగుచుండిరి పాండుకుమారు లెంత నే
ర్పరు లిల నన్నదమ్ములనురాగము వారలదే సుమీ యనన్. 26

ఉ. అన్నలపట్లఁ దమ్ములయెడాటమునన్ సముఁ డంచు నెన్నఁగా
నెన్నిక గన్నమేటి యెదు రెక్కడ లేక నృపాలకోటిలో
వన్నెయుఁ వాసియుం గలిగి వర్తిలు పౌరుషశాలి సాత్త్వికుల్
తన్ను నుతింపఁగాఁ దనరుధార్మికుఁ డర్జునుఁ డొక్క డెంతయున్. 27

చ. అతని నుతింప శక్యమె జయంతుని తమ్ముఁడు సోయగంబునన్
బతగకులాధిపధ్వజుని ప్రాణసఖుండు కృపారసంబునన్
క్షితిధరకన్యకాధిపతికిన్ బ్రతిజోదు సమిజ్జయంబునం
దతని కతండె సాటి చతురబ్ధిపరీత మహీతలంబునన్. 29

తే. పాఱఁజూచినఁ బరసేన పాఱఁజూచు, వింటి కొరగిన రిపురాజి వింటి కొరగు
వేయు నేటికి నలపాండవేయుసాటి, వీరుఁ డిల లేఁడు ప్రతి రఘువీరుఁ డొకఁడు.

క. అతిలోకసమీకజయో, న్నతిచే ధర్మజున కిం పొనర్చుచు వినయో
న్నతుఁడై సమస్తజనస, మ్మతుఁడై నరుఁ డుండె నిటు లమానుషచర్యన్. 30

ఉ. అంతట నొక్కనాఁడు గదుఁ డన్ యదువంశభవుండు రుక్మిణీ
కాంతుఁడు కూరిమిన్ బనుపఁగాఁ గుశలం బరయంగ వచ్చి యే
కాంతపువేళ ద్వారవతియందలి వార్తలు దెల్పుచున్ దటి
త్కాంతి మనోహరాంగు లగు కన్నెల చక్కఁదనంబు లెన్నుచున్. 31

పంచచామరము. కన న్సుభద్రకు న్సమంబు గాఁగ నేమృగీవిలో
కనన్ నిజంబు గాఁగ నేజగంబునందుఁ జూచి కా
కనన్ ...గియ వర్ణనీయ హావ భావ ధీ వయః
కన న్సనోష్ఠరేఖ లెన్నఁ గాఁ దరంబె గ్రక్కునన్. 32

ఉ. ప్రాయపుఁ జెక్కునన్ జెలువపల్కులు చిల్కల గారవించుఁ గ
న్దోయి చకోరపాళి దయతోఁ బెనుచుం జనుకట్టు మచ్చికల్
సేయు సదా రథాంగయుగళి న్నడ లంచల బుజ్జగించు నా
నేయెడ నింపు గావు గణియింప నవీన వయోవిలాసముల్. 33

చ. అతివకుచంబులు న్నెఱుఁగుటారును వేనలియున్ ధరాధిపో
న్నతియు నహీనభూతికలనంబు ఘనాభ్యుదయంబు నివ్వటో
దిత మని మాటిమాటికిని నిక్కెడు నీల్గెడు విఱ్ఱవీఁగెడున్
క్షితి నటు గాదె యొక్కొకరికి న్నడుమంత్రపుఁగల్మి కల్గినన్. 34

సీ. కేళికాసరసిలోఁ దేలి యాడుటఁ జేసి శైవాలలత కొంత సాటివచ్చుఁ
బువ్వుమాలికలతోఁ బొందు సల్పుటఁ జేసి యెలదేఁటిగమి కొంత యీడు వచ్చుఁ
గంటికింపగు రేఖ గల్గియుండుటఁ జేసి మినుకుఁగాటుక కొంత దినుసు వచ్చుఁ
బిఱుఁదునొయ్యారంబు మెఱయుచుండుటఁ జేసి చమరివాల మొకింత సమము వచ్చుఁ

తే. గాక నీలత్వమున సరి గావు తెలియ
గాంతి గలిగి యొక్కట మొత్తమై నిడుద లై ద

లమ్ములై మెఱుఁగులై కారుక్రమ్ముచున్న
వికచకమలాక్షి నునుసోగకెంద్రుకలకు. 35

ఆ. నలినలీలనంచు నలినలి గావించు, నించుమించు లాడు నించుమించు
లేమనగవుఁజూపు లేమన నగుబాపు, జగ మెఱుంగు గాని జగమెఱుంగు. 36

చ. జలరుహగంధిబీనులపసల్ నవసంఖ్య నదేమి లెక్కనుల్
జేయనఖాంకురాళి నెలచేడియ సైకముఁ గాను జుక్కనుల్
బోలఁ దుకగబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేను బంతనుల్
గలికిముఖారవింద మలకల్వలరాయనిఁ ద్రోసిరా జనుల్. 37

క. అయ్యారే చెలు వెక్కుడ, నయ్యారే గెలువఁ జాలు నంగజుసాగి
స్వయ్యాళులలో సరి లే, రయ్యా యుచిరాంగరుచుల నయ్యంగనకున్. 38

క. కను హెచ్చు కొప్పు దానిం, గడఁ జనుదోయి హెచ్చు కటి యన్నిటికిన్
గను హెచ్చు హెచ్చు లన్నియు, నను మే పస లేదు గాని నారీమణికిన్. 39

ఉ. అంగము జాళువాపసిఁడి యంగము క్రొన్నెలవంక నెన్నొసల్
ముంగురు లింద్రనీలములముంగురు లంగజుడాలు వాలుఁజూ
పుంగవ యేమి చెప్ప నృపపుంగవ ముజ్జగ మేలుఁ జేయు న
య్యంగనఁ బోలు నొక్కసకియుం గనఁ బో నెఱ మించ నన్నిటన్. 40

ఉ. ఎక్కడఁ జెప్పినాఁడఁ దరళేక్షణచక్కఁదనంబు గొంత న
మ్మక్క యదే మనంగ నిపు డందు శతాంగము నిల్పలేదు నే
నొక్కకయుంగ మెంచ వలయుం గదివేలముఖంబు లాయెఁ బో
చొక్కపుఁజూపులో సొలపుఁ జూడనఁ గాక యెఱుంగవచ్చునే. 41

వ. అని బహుభంగులం బొగడ నంగన ముంగల సిచ్చినట్లుఁ దోఁ
గనుగొనినట్లునై నృపశిఖామణి డెందమునందుఁ బట్టఁ జా
లనియనురక్తి నవ్వరవిలాసిని నెన్నఁడు మాటుఁ గల్గునో
యని తమకించుచున్నసమయంబున గ్రక్కున దైవికంబునన్. 42

మ. ఒకభూమీదివిజుండు చోరహృతధేనుత్రాణసుఁడై వేఁడికొం
టకుఁ దా ధర్మజుకేళిమందిరముదండం బోయి కోదండసా
యకము ల్దెచ్చుటఁ బార్థుఁ డిష్టసమయన్యాయానుకూలంబుగా
నొకయేఁ డుర్విప్రదక్షిణం బరుగునుద్యోగంబు వాటిల్లినన్. 43

ఉ. అన్నకు మ్రొక్కి తీర్థభజనార్థముగాఁ జనిపిందు నంచుఁ దా
విన్నప మాచరించుటయు విప్రహితంబునకన్న ధర్మ మే

మున్నది గోప్రదక్షిణమె యుర్వీప్రదక్షిణ మంచు నిట్టు లే
మన్నను మాన కన్నరుఁడు ప్రార్థన సేయఁగ నొట్టకేలకున్. 44

చ. తనదుపురోహితుం డయిన ధౌమ్యునితమ్ముని గారవంపునం
దనుని విశారదు న్సకల ధర్మవిశారదు వెంటఁ బోవఁగా
నొనరిచి కొండఱన్ బరిజనోత్తముల న్నియమించి యాదరం
బెనయ సమస్తవస్తువులు నిచ్చి యుధిష్ఠిరుఁ డంపె వేడుకన్. 45

చ. పరిణయ మాట కేఁగుగతిఁ జారు లనేకులు వెంట రా శుభో
త్తరముగ నయ్యెడం గదలి తద్దయుఁ దాలిమి మీఱ ధర్మత
త్పరుఁ డయి యందు నిందు నరపాలురు కాన్కలొసంగఁ గా నిరం
తరమును బుణ్యతీర్థముల దానము లాడుచు నేఁగి యవ్వలన్. 46

భుజంగప్రయాతము. సునాసీరసూనుండు సూచె న్నిమజ్జ
జ్జనౌఘోత్పతత్పంక శంకాకరాత్మో
ర్మి నిర్మగ్న నీరేజ రేఖోన్నమద్భృం
గ నేత్రోత్సవ శ్రీని గంగాభవానిన్. 47

క. సంతోషబాష్పధారలు, దొంతరగాఁ జూచి మ్రొక్కె దోయధివరసీ
మంతిని సాత్రిజగద్ది, వ్యంతిని భాగీరథీ స్రవంతిని బొగడెన్. 48

శా. తా స్థైరింప కపర్దయుండఁగ భవద్గేహంబునన్ దాల్చి తే
జోజనమ్ము న్మరజన్ముఁ గాంచి యల నీహారక్ష్మాభృత్కుమా
రీ సాపత్న్యముఁ గన్న మోహపుఁబురంధ్రీరత్న మా దీవ కా
వే నత్వజ్ఞుఁడు నిన్ను గేల దలపై నెక్కించుకో జాహ్నవీ. 49

క. వెల్లువెగఁ బల్లవిస మా, తెల్లనిదోర కుతిక మోవఁ దిన ప్రతుకుట సి
చల్లదనంబునఁ గాదే, కల్లోలవతీమతల్లి గంగా లక్ష్మీ. 50

క. పువ్వారుబోఁడి వై సరి, యెవ్వా రన భీష్ముఁ గాంచి యింపొందితి వీ
వవ్వావి యెఱుఁగుదువె మా, యవ్వా పోషింపఁ బాడి యగు నను నీకున్. 51

చ. సకలశుభంబు లిమ్మనుచు సన్నుతు లీగతిఁ జేయ నా ప్రవం
తిక దయఁ దెల్పఁ బంచినగతిం జనుదెంచె నుదంచ దూర్మికా
నికర విలోల ఖేల దళినీ కలగాన లసత్ప్రఫుల్ల హ
ల్లక సుఖడోలికా విహృతి లాలన బాలసమీర మయ్యెడన్. 52

క. చనుదెంచిన వాయని యతి, జననాయకుఁ డలరుచు న్విశారదుఁ గని యీ
యనుకూలమారుతాగతి, గనుగొన నాహ్లాదసూచకం బైనది గా. 53

తే. తల నిగంగాతీర్థము, చిలికినవాఁ డీశ్వరుండు చేరెఁడులోఁ గోఁ
గలిగినఁ దరఁగలఁ దేలం, గలిగినఁ దన్మహిమ లెన్నఁగాఁ దర మగునే. 54

క. మునుకలు గంగానదిలో, నొనరించుటకన్న భాగ్య మున్నదె యనుచు
న్మను కలుగంగా దిగి పరి, జనములు కైలా గొసంగ స్నానోన్ముఖుఁడై. 55

క. తను నిగుడ గుడాకేశుం, డమరినదీ విమలవారి నాడించు నంటన్
యమునానదిఁ గూడిన తో, యము నా నది యనరెఁ దత్కచామేచకమై. 56

ఉ. దానము లెన్నియే నచటి తైర్థికభూసుర సంఘ మెల్ల సం
దాన ముదంబు చెందఁగ నొనర్చి సృషద్వ్రతచర్య నిత్యముం
దానము చేయుచున్ హరికథ శ్రవణం బొనరించుచు చుండె నం
దానముచిద్విపత్తనయుఁ డాశ్రితకల్పమహీరుహం బనన్. 57

క. భోగవతినుండి యెప్పుడు, భాగీరథికడకు వచ్చి భాసిలు మున్నే
నాగకుమారిక యయ్యెల, నాగ యులూపి తమి నొక్కనాఁ డటఁ గెంతన్. 58

ఆ. హిమనగైకసైకతమునందు విహరించు, కైరవేషువేషు ఘననిభాంగు
నవరుదవ్వుల దవ్వులనే చూచి క్రీడిగ, నెఱిఁగి యాగ యారగేందువదన. 59

క. మును ద్రౌపదీస్వయంవర, మున కేఁగిన కామరూపభోగలవలన
న్విని యున్నకతనఁ దమకము, మనమునఁ బెనఁగొనఁగఁ జేరి మాయూన్వితయై. 60

ఉ. గుట్టసియాండ గిబ్బచనుగుట్టలపైఁ బులకాంకురావళుల్
తెట్టువ గట్టఁ గోరికలు దేఁటులు వట్టఁగ వేసుకల్మది
న్బొట్టిగొనంగ నచ్చెరువు లొంగలితెప్పల వీఁగ నొత్తఁగాఁ
బెట్టిన దండ దీయక విభీతమృగేక్షణ సూచె నాతనిన్. 61

క. పీనాక్షి నపుడు వెడసిం, గాణిం గొని యలరుఁదూపుగమిఁ జక్కఁ రయ్య
ఖాణముగాఁ కలిగినకం, ఖాణప్రదోరి సింజిని గాడఁగ నేసెన్. 62

ఉ. పైపయిఁ గౌతుకంబు దయివాఱి యుటుండఁగ నంత మజ్జనం
బై పువ్వుఁజప్పరమ్మున నొయారముగాఁ గయిసేసి దానలీ
లాపరతంత్రుఁడై కలకల న్నగుచుండెడిసవ్యసాచి పిం
ఛోపలరోచిఁ జూచి తలయూఁచి *యులూచి రసోచితంబుగన్. 63

క. సిగ నంపెఁగపూ లొసపరి, వగ కస్తురినామ మొఱపు వలెవా టరరా
సొగ సిటు లుండఁగవలె నని, సొగసి లతాతన్వి యతనిసొగసు నుతించెన్. 64

క. రామరుకొఱలు సిలవు, రామరు సిరాకరించు రాకాచంద్రున్
రాగొట్టు మొగము కెంజిగు, రాకుఁ గని పరాకు సేయఁ గోర పదంబుల్. 65

* 'ఉలూపి' యని పాఠాన్తరము.

ఉ. తీరిచినట్టు లున్నవి గదే కనుబొమ్మలు కన్ను లంటిమా
చేరలఁ గొల్వఁగావలయుఁ జేతులయందముఁ జెప్ప గిప్ప రా
దూరులు మల్చివేసినటు లున్నవి బాపురె బొమ్మలోనిసిం
గారము శేషుఁడే పొగడఁగావలె నీతనిరూపరేఖలన్. 66

క. అకటా నస్మితఁ దేల్చిన, నొకటా నచ్చికము లేక యుండఁగ వచ్చు
న్నికటామృతధారలు మరు, ని కటారి మెఱుంగు లీతనికటాక్షంబుల్. 67

ఉ. ఆ దరహాసచంద్రికలయందము నాప్తులమీఁదఁ జిల్కున
త్యాదరశీతలేక్షణసుధారసధారయుఁ జూడఁజూడ నా
హ్లాదము గొల్పఁగాఁ గలకలామహిమంబుఁ దలంచి నాఁటిన
స్వాదిరి సేయవచ్చు జననాథు మొగంబును జంద్రబింబమున్. 68

ఉ. ఊఁదుకపోవు శంఖము నహో గళరేఖ శరాసనంబుల
న్నాదుకుఁ బట్టె కన్బొమలవైఖరి పంకలు గెరుచుం గటా
క్షోదయలీల సాయకసమూహముల న్విషమాస్త్రుఁ గెల్చుఁ బో
యేదొరసాటి యీనరుని కెన్నఁగ వీరవిలాససంపదన్. 69

ఉ. కమ్మనిజాళువా నొరయఁ గ్రాగిన చెక్కులటెక్కువాఁడు చొ
క్కమ్మగుజాతికెంపు వెలఁగాఁ గొనుమోవిమెఱుంగువాఁడు స
త్యమ్మగురూపసంపదఁ ధనాధిపసూనుని ధిక్కరించినాఁ
డమ్మకచెల్ల నాకుఁ బ్రియమమ్మక చెల్లదు వీని కియ్యకే. 70

సీ. ముద్దాడవలదె యీ మోహనాంగుని మోము గండచక్కెరమోవి గలఫలంబు
రమియింపవలదె యీ రమణు పేరురముపై వలగుబ్బపాలిండ్లు గలఫలంబు
శయనింపవలదె యీ ప్రియునిసందిటిలోనఁ గప్పువెన్నెలకొప్పు గలఫలంబు
వసియింపవలదె యీ రసికునంకమునందుఁ గౌలువంపుజఘనంబు గలఫలంబు

తే. రాజసము తేజరిల్లు నీరాజుఁ గూడి, యింపు సొంపులు వెలయఁ గ్రీడింపవలదె
నాకలోకంబువారల కైన లేని, యలఘుతరభోగభాగ్యముల్ గలఫలంబు. 71

క. అని యిటు లువ్విళ్లూరెడు, మనమునఁ గొనియాడి యంత మాపటివేళం
గనుఁ బ్రామి చొక్కుఁ జల్లిన, యనువున నందఱు వితాకులై యుండంగన్. 72

చ. ఇటు జరియించిన న్విజయుఁడే నిను నే నిఁక నంచు జాహ్నవీ
తటమున సంధ్య వార్చి జపతత్పరుఁడై తగువాని యామినీ
విటకులశేఖరుం గొనుచు వే పురికిం జని నిల్పె నట్టె యు
న్నటులనె మాయ యచ్చపద నల్లభుజంగి నిజాంగణంబునన్. 73

క. నిలిచిన జప మెప్పటివలెఁ, జలిచినవాఁ డగుచుఁ బాకశాసని యంతం
గలుషుంబిసాళివాలుం, దెలిగన్నులు విచ్చి చూచె నివ్వెఱనొందన్. 74

సీ. దట్టంపుఁదెలిసేటి తరఁగచాల్పడ కొత్తి నెలతాలఁజొత్తిఁ దా నిలుచు టేమి
కొలఁకుఁదామరగంటములఁ గ్రిందఁ బడవైచి కపురంపు దావిఁ దాఁ గవియు టేమి
చివురుకొంపపుమావిజేబు మాయను జేసి పసిఁడియుయ్యెలఁ దాఁ బ్రబలుటేమి
విద్దాపుటినుమువిన్నియ పొన్న దిగఁద్రావి యలరులపొన్నఁ దా హత్తుటేమి

తే. మసమసకసంజకెంజాయ మఱుఁగువెట్టి
మిసిమి కెంపులకాంతిఁ దా మెఱయు టేమి
మొనల నే గంగటి యున్న యవియు లేదొ
మాయయో కాక యిది యంచు మరలి చూడ. 75

సీ. జెనుమఁ గాటుకకంటిసోలపుఁజూపు వెనలోనఁ బట్టియుండెడి ప్రేమఁ బట్టి యాయఁ
జికిలిబంగరువ్రాఁత చిలుకుటొయ్యారంపుఁ జైఁట నిద్దంపుఁ గట్టు జైఁట వేయ
సొగసుగుచ్చెలసేటు వగలు కన్నులపండు గలుగ మాయపుఁ గొనఁ గలుగఁజేయ
నిండుసోగమెఱుంగుఁ జెరచొచ్చు గరువంపు బిఱుఁదు రేఖను గెల్చు బిరుదుచాటఁ

తే. సరి నడుకస్తురిపొలపు, కప్పురపువీడియపుఁదావి గలసి మెలఁగ
నొఱపులను జెల్ల నొజ్జయై యుండెనపుడు, భుజగగజగామిని మిటారి సోలుపుమీఱి.

క. అటు లున్నకొమరుఁ బ్రాయపుఁ, గుటిలాలకఁ జూచి మదన గుంభిత మాయా
నటనంబో యది గంగా, ఘటనంబో యని విచారఘటనాశయుఁడై. 77

ఉ. నెయ్యపువింటివాని వెను నెయ్యపు దగ్గఱఁ జాలు నయ్యసా
హాయ్యవిలాసి దరహాసము మోసముఁ దీర్ప నప్పుడా
తొయ్యలివంకఁ గన్గొని వధూమణి యెవ్వరిదాన వీవు పే
రెయ్యది యెందు నుంటి వసియింపఁగఁ గారణ మేమి నావుడున్. 78

చ. మెఱిపసిండిగాజులసమేళపుబచ్చలకీల్కడెంపు డా
కేలు మెఱుంగుగబ్బిచనుగ్రేవఁ దార్చుచు సోగకన్నులం
దేలఁగఁ జూచి యో మదవతీనవమన్మథ యింతగంతు పా
తాళము నే నులూచి యను దాన భుజంగమరాజకన్యకన్. 79

క. సరి లేనివిలాసము గని, వరియింపఁ దలఁచి తోడితెచ్చితి నిన్నున్
గురువీర వలపఁ గని, కఱు వీర దృఢాంక పాళిఁ గదియవదానన్. 80

చ. మం పెనఁగన్ గటాక్షలవమాత్రముచేతనె యుజ్జగంబు మో
హింపఁగఁ జేయుధార మిఁక నీవు వహించితి గానఁ గొల్చి

చంపకగంధి చిత్తరపుఁ జన్నులమీఁద సుఖించుచుండు నా
సంపెఁగమొగ్గ ముక్కుఁ గడ సామరి సోమరి గాక యుండునే. 81

క. అనవచ్చెలివాక్యంబులు, విని యచ్చెరు వొంది రూప విభ్రమ రేఖా
ఘను లెందు నాగకన్యలె, యని విందుము నేఁడు నిక్క మయ్యెం జూడన్. 82

క. అన్నన్న మొగము వెన్నని, యన్నన్న జయించుఁ గన్ను లన్నన్నలినా
సన్నములు నడుము మిక్కిలి, సన్నము మాటలు సుధాప్రసన్నము లెన్నన్. 83

ఆ. నువ్వుఁబువ్వు నవ్వు నవ్వునాసిక, చివురుపవురు జవురు నునుపుమోవి
మబ్బునుబ్బు గెబ్బు బిబ్బోకవతివేణి, మెఱపుసొఱపు బఱపుఁ దెఱవమేను. 84

క. రవరవలు నెఱపు సిలుపు, రవ రవణముతోడఁ జెలి యరాళకచంబుల్
కవకవ నవ్వుం బలిబిజ, కవకవఁ గలకంఠకంఠ కఠినకుచంబుల్. 85

ఉ. చెక్కులయందముల్ మొగముచెల్వముఁ జన్గవసొంపు వేణి తీ
రెక్కుడఁ జూడ మన్నిటికి నెక్కువ దే మన సైకతంబుతో
నెక్కటికయ్యముల్ సలుపునిక్కటి యొక్కటి చాలదే మరుం
డక్కఁగొనన్ రతిం గెలిచి దక్కఁగొనన్నవమోహనాంగికిన్. 86

చ. అని మది మెచ్చి యొచ్చెముక యందము లేనిమనోహరాంగముల్
గనుఁగొని యాతఁ డా వ్రతము గైకొని యుండెడినన్ను నేల దో
డ్కొని యిటఁ దెచ్చె సీ వెడఁగుఁగోమటి భూమిగ మీఁద మారుతా
శనజగ మేఁద నెంత ఘన సాహస మింతుల కంచు నెంచుచున్. 87

క. కాముకుఁడఁ గాక వ్రతినై, భూమిప్రదక్షిణము సేయఁ బోయెడివానిం
గామించి తోడి తేఁ దగ, వా సురుచ వివేక మించుకైనన్ వలదా. 88

ఉ. నావుడు మోమునన్ మొలకనవ్వులయన్ జిలిగబ్బిగుబ్బచన్
దీవికిఁ గాన టెంచుక నటించుకపుల్ గనిపింపఁ బల్కె రా
జీవదళాక్షి యో రసికశేఖర యో జనరంజనైక లీ
లావహ రూప యో సుతీక నా సగనా యిటు లాన తీయఁగన్. 89

క. నిరుగీతిసాహితీమో, హనవాణులు చెవులఁ బట్టి యాడింపంగాఁ
గని యుండి కాముకుఁడఁ గా, నని పల్కిన నాకు వచ్చి కొఱె నృపాలా. 90

క. అతులిత విలాస రేఖా, కృతులన్ వలపించి యిటులఁ ద్రిభువనలీలా
వతుల నలయించు టేలా, వ్రత మనఁగా నీకు రూప వంచితమదనా. 91

చ. తెలియనిదానఁ గాను జగతీవర ద్రౌపదియందు ముందు మీ
రలసమయంబు సేయుట ద్విజార్థము ధర్మజుపాన్పుటింటిమూం

గలఁ డని శస్త్రశాల విలు గైకొను టందునిమిత్త మీవు ని
శ్చలమతి భూప్రదక్షిణము సల్పఁగ వచ్చుట నే నెఱుంగుదున్. 92

తే. చెలఁకువిలుకానిబారికి వెఱచి నీదు, మఱుఁగుఁ జేరితిఁ జేపట్టి మనుపు నన్నుఁ
బ్రాణదానంబుకన్నను వ్రతము గలదె, యెఱుఁగవే ధర్మపరుఁడవు నృపకుమార. 93

ఉ. సాయమె నీకు మేల్పడినసాటి నలంచుట యంత్రమత్స్యముల్
మాయఁగఁ జేసి మున్ ద్రుపదనందన నేలవె యంగభూపతా
తాయతయంత్రమత్స్య మిపు డల్లనఁ ద్రెళ్ళఁగ నేసి యేలుకో
తీయఁగఁ బంచదార వెను తీయఁగఁ బల్కు ననున్ ద్వితీయఁగన్. 94

క. అనుడు నుడురాజకులపా, వనుఁడు సమస్తమ్ము నెఱుఁగువలఁతిని గద యీ
యనుచితము దగునె పరసతి, గొనయుట రాజులకు ధర్మమే యహిరామహిళా. 95

చ. అన విని పాఁపపూఁపజవరా లెదలో నల పాఁప లేక యీ
తని తెలిముద్దు నెమ్మొగముఁ దప్పక చేటమిటారి కల్కిచూ
పునఁ దనివారఁ జూచి నృపపుంగవ యన్నిట ప్రాణ పూరకే
యనవల నంటిగా కెఱుఁగవా యొకమాటనె చర్మకర్మముల్. 96

ఉ. కన్నియఁ గాని వేఱొకతెఁ గాను మనోహరరూప నీకు నే
గన్నియ వట్టి యుండ తెలజవ్వన మంతయు నేఁటిదాఁక నా
కన్నులయాన నా వలపుఁగస్తురినామము తోడు నమ్ము కా
దన్నను నీదు మోవి మధురామృత మా నిట బాస సేసెదన్. 97

చ. ఇలనయి మత్స్యయంత్ర మొకయేటున నేసి సమస్తరాజులన్
గెలిచినమేలువార్త లురగీవరగీతిక లుగ్గడింప నీ
నుల నవి చల్లఁగా విని నినున్ వరియింప మనంబు గల్గి నీ
చెలువము వ్రాసి చూతు నదె చిత్తరువందు ననేకలీలలన్. 98

ఉ. చెప్పెడి దేమి నావలపు చేసినచేఁతలు కొల్లలౌను ని
న్నిప్పుడు గంటి నప్పుడ వయింపఁబడ సిడిచె నిల్వఁ బడ్డపా
టప్పుడ దెంత యైనఁ గల దట్టిహళాహళి కింతసేపు నీ
వొప్పెడిదాఁకఁ దాళుట కరయో మది మెచ్చవుగా నృపాలకా. 99

తే. అనిన ఫణిజాతి వీ వేను మనుజజాతి
నన్యజాతిఁ బ్రవర్తించు టర్హ మగునె
యేల యీకోర్కి యనిన రామాళి కనియెఁ
జెలువచెలువంపుఁబల్కులఁ జెలువచెలువ. 100

ఉ. ఏ మనఁ బోయెదం దగుల మెంచక నీ విటు లాడఁ దొల్లి శ్రీ
రాముకుమారుఁ డైనకుశరాజు వరింపఁడె మా కుముద్వతిన్
గోమలచారుమూర్తి పురుకుత్సుఁడు నర్మదఁ బెండ్లియాడఁడే
నీమన సొక్కటే కరఁగ నేరదు గాని నృపాలకాగ్రణీ. 101

ఉ. ఈ కలహంసయాన నను నిక్కడి కిక్కడి నుండి తెచ్చి నా
పా కడుదూర మిప్పు డని యక్కనఁ జేర్పక జంపుమాటలన్
వ్యాకులపెట్టు టేల విరహాంబుధి ముంపక పోదు నన్ జలం
బే కద నీకు మంచి దిఁక నీఁతకు మిక్కిలి లోఁతు గల్గనే. 102

చ. అని వచియించునప్పుడు ముఖాబ్జము నంటెడివిన్నఁబాటు చ
క్కని తెలిసోగకన్నుఁగవఁ గ్రమ్ముచు నుండెడిబాష్పము ల్గళం
బునఁ గనిపించుగద్గదిక ముప్పిరి గొన్నవలవంతఁ దెల్ప ని
ట్లను మదిలోఁ గరంగి రసికాగ్రణి యాకరభోరుబోరునన్. 103

ఉ. చక్కరబొమ్మ నా వ్రతము చందముఁ దెల్పితి నంతె కాక నీ
చక్కఁదనంబుఁ గన్న నిముసం బయిన న్నిలు పోప శక్యమే
యక్కనఁ జేర్ప కించు దయ నానతి యీఁ దల వంచె నంతలో
నెక్కడనుండి వచ్చెఁ బరళేక్షణకు న్ననుసిగ్గుదొంతరల్. 104

ఉ. అంకిలెటింగి యాసరసుఁ డంత నవాహనిధిజ్ఞుఁ డైనమీ
నాంకుఁ బొనర్చినాఁ డిది శుభైకముహూర్తము రమ్మటంచుఁ బ
ర్యంకము మీఁద నచ్చెలిఁ గరగ్రహణం బొనరించెఁ దన్మణీ
కంకణ కింకిణీగణ వికస్వర సుస్వరము ల్సెలంగఁగన్. 105

మ. ఒకమాణిక్యపుబొమ్మ యొట్టివగకీలో జాళువా జాలప
ల్లిక బాగాల్ కపురంపుటాకుమడుపుల్ వే తెచ్చి రా జున్న చా
యకు నందీయ నతంపు లేనగవుతో నావేళ నావ్యాళిక
న్యక కేంగేల నొసంగి కైకొనియె నయ్యాటంబు వాటిల్లఁగన్. 106

ఉ. శయ్యకుఁ దార్పఁగాఁ దుఱుము జాఱెఁ దనంతటఁ జక్కదిద్దఁ బోఁ
బయ్యెద జాఱె నయ్యదిరిపాటునఁ గ్రక్కున నీవి జాఱె రా
జయ్యెడ నవ్విలాసినియొయారముఁ జూచి కవుంగిలించె నా
నెయ్యెడ మేలె చూతురు గ్రహింపరు జాణలు జాఱుపాటులన్ 107

ఉ. కౌఁగిటఁ జేర్చునప్పటిసుఖంబె లతాంగికిఁ బారవశ్యమున్
మూఁగఁగఁ జేసె మోవిపలునొక్కు లురోజ నఖాంకముల్ మొదల్

గాఁగలరింతుకేళిసుఖలక్షణముల్ పయిపెచ్చు లయ్యె న
ట్లాఁ గద యెట్టివారలకు నగ్గలపుందమి గల్గి యుండినన్. 108

ఉ. చనుఁగవ సోముకందెపుఁబిసాళి యురంబున సోఁకఁ గాననే
మన సనువుల్ సుధారసము మాటికిఁ గ్రోలనె చూచుఁ జొక్కి గీ
ల్కొను పరసోక్తుల న్వినసె కోరు సదా యిటు లావిసంగమం
బున నవి భుంజించు మూఁడువలపుల్ వలచెన్ ఫణిరాజకన్యకన్. 109

తే. నాగరికముద్రగలమంచిబాగరి యగు, నాగవాసమునందు విలాసవతులదగు
కులుకుగుబ్బలప్రాయంపుఁగోమలి యగు, వలచి వలపింపదే యెంతవారి నైన. 110

క. ఈగతి రతికేళిసుఖ, సాగరమునఁ దేలియున్న సమయంబునఁ ద
ద్యోగం బెటువంటిదో స, ద్యోగర్భంబున సుపుత్త్రుఁ డొకఁ డుదయించెన్. 111

క. ఆచక్కనిబాలుఁడు వా, క్ప్రాచుర్యముఁ గాంచు నని శుభగ్రహదృష్టుల్
చూచి యిలావంతుం డని, యాచతురుఁడు నామకరణ మలరిచి యంతన్. 112

ఉ. కామినిఁ జూచి రమ్ము గజగామిని యిక్కడ నొక్కనాఁ డికం
దామస మైన నక్కడ హితవ్రతి పైత్రికకోటి యాత్రలో
నే మని యెంచునో యిపుడ యేఁగవలెన్ దరువాత నీసుత
గ్రామణి నీవు వచ్చెదరు గాక యని యూఱడిలంగఁ బల్కినన్. 113

ఉ. అంజనప్రేమ జాహ్నవికి నప్పుడ తోడ్కొని వచ్చి యల్ల వా
ల్గంటి నిజేశ్వరుం దనదుగబ్బి చనుంగవఁ జేర్చి బాష్పముల్
కంటఁ దొరంగుచుండఁ దిరుగం దిరుగం గనుఁగొంచుఁ గ్రమ్మఱన్
ఇంట దొఱంగి సంజను వెసం జను చక్కవపెంటియుం బలెన్. 114

ఉ. అంతట రాజురాకఁ గని యాప్తపురోహిత భృత్య వర్గ మ
త్యంత ముదమ్ము చెంది యిటు లార్తులఁ గాచుట కేమొ గాక యే
కాంతము గాఁగ నేఁగుదురె యంచుఁ దలంచితి మీరు వచ్చువ
ర్యంతము మమ్ము మే మెఱుఁగ మండఱప్రాణము లీశ భూవరా. 115

చ. అని పలుకం బ్రసన్నముఖుఁ డై విభుఁ డిష్ట సఖు న్విశారదుం
గని యొకవింత వింటె ఫణికన్య యులూపి యనంగ నొర్తు న
న్గొని తమనాగలోకమునకుం జని తన్ను రమించు మంచుఁ దా
ప్పనిప్రియ మెల్లఁ జెప్పి యెదఁ బాటొనరించి కరంబు డెందమున్. 116

ఉ. చెప్పెడి దేమి కన్నుఁగవ చేరల కెక్కుడు చంద్రబింబమే
తప్పదు మోము మోవి పవడంపు తెక్కడిమాట గొప్పకుం

గొప్పపిఱుందు గబ్బిచనుగుబ్బలు కౌఁగిటి కెచ్చు జాళువా
యొప్పులకుప్ప మేను నడు మున్నదొ లేదొ యెఱుంగ నింతకున్. 117

ఉ. చెంగున దాఁటుఁజూపు లిరుచిక్కని బేడిస లేమొ మీటినన్
గ్రంగన వ్రాఁగుగుబ్బలు చొకారపుఁదాళము లేమొ రూప మా
నం గన నైనచెక్కిళులు నాణెపుటద్దము లేమొ చొక్క మా
రంగున మీఱుదానియధరంబును గెంపగు నేమొ చెచ్చెలీ. 118

ఉ. ఆయెలనాగవేణి మెఱుఁగారుకటారికి మాసటీఁ డగున్
బో యన వచ్చు నమ్మెఱుఁగుఁబోఁడి పిఱుందు సమస్త భూమికిన్
రాయ లనంగ వచ్చు నలరాజనిభాస్యయొలుంగు గట్టివా
కోయిలకంచుకుత్తికలకున్ బయకాఁ డనవచ్చు చెచ్చెలీ. 119

క. మదిరాక్షి మోవిజిగి ప్రతి, వదనము గావించుఁ గీరవదనముతోడన్
మదనునివిలు గానవచ్చున్, సుదతీమణికన్ను బొమలసుదతీ రెంచన్. 120

చ. అలజడయందము న్మెఱుఁగుటారుమిటారము నాకు ముందుగాఁ
జలువకొలం బటంచుఁ జెలి చెప్పక తొల్తనె చెప్పఁ దత్తనూ
విలసన మెన్నఁ గన్నడియు విన్నది గా దిలలో లతాంగు ల
వ్వాలఁతుకకాలిగోరులకుఁ బోలరు పోలునొ యేమొ తారకల్. 121

సీ. మరుని గల్వలకథామహిమమ్ము విలసిల్లు నొఱపుజిత్తరుతివి నుల్లసిల్లు
వీనుల కమృతంపుసోన లై వర్తిల్లు శారికాముఖసూక్తి సందడిల్లుఁ
గస్తూరికాదినువస్తులఁ బ్రభవిల్లు పరిమళమ్ములజోకఁ బరిఢవిల్లుఁ
జెప్పఁ జూపఁగ రానిసింగారము ఘటిల్లు పెక్కుశయ్యలసొంపు పిక్కటిల్లు,
తే. వింతహారువులపనులచే విస్తరిల్లు, దివ్యమాణిక్యకాంతులఁ దేజరిల్లు
నందముల కెల్ల నంద మై యతిశయిల్లుఁ, బాఁపజవరాలిబంగారుఁబడకటిల్లు. 122

క. ఆ భోగము తద్వస్తువ, యాభోగము నెందుఁ గన్నయవి గావు సుమీ
నాభోగపురము సరి యా, నా భోగవతీపురంబు సార్థం బయ్యెన్. 123

ఉ. ఆమదిరాక్షి భోగవతి యన్నదిఁ గ్రుంకఁగఁ జేసి తత్పుర
స్థేముని హాటకేశ్వరు భజింప నొనర్చుట తోడి తెచ్చి న
న్నీమమునఁ నిల్పి యేఁగె నిదె యిప్పుడె నన్నెడఁ బాయలేనియా
ప్రేమము దింగ యంత యని పేర్కొనరా దని తెల్పెఁ దల్పినన్. 124

ఉ. మాఘకరి మించ నిట్టు లను మంత్రిశిఖామణి చోద్య మయ్యె నా
శైఖరి విన్న నే మనఁగ వచ్చు నహో మనుజేంద్ర చంద్రమ

శ్రీఖర చిల్వరాకొలము చేడియ నొక్కతెఁ జెప్ప నేల నీ
రేఖఁ గనుంగొన న్వలవదే ఖచరీ ముఖ సుందరీ మణుల్. 125

క. అని పలుక నలరి బలరిపు, తనయుం డటఁ గదలి మొదలి తైర్థికులును దా
నను మంచుఁగొండ యందనుఁ, జని తచ్ఛిఖ రావలోక జనితాదరుఁడై. 126

సీ. పదియూఱువన్నె గుబ్బలిరాచకూఁతురు పట్టంపురాణిగాఁ బరఁగుజాణ
పతియర్ధదేహంబు సతి యంట నిజముగాఁ బ్రాలు కన్నియఁ గన్నభాగ్యశాలి
ముజ్జగమ్ముఁ బవిత్రముగఁ జేయుతీర్థమ్ముఁ గొనసాగఁ జేసినయనఘమూర్తి
భూమిధరారాతిచే మొక్కపోవని యడిదిబిడ్డనిఁ గాంచి నట్టిమేటి

తే. యౌషధుల ముల్కించినయుత్తముండు
చల్లఁ దనముల కెల్ల నిక్షేపకుండు
సకలమాణిక్యరాశికి జననసీమ
యీనగస్వామి సద్గుణాస్థానభూమి. 127

వ. అని బహుప్రకారమ్ముల హిమగిరిప్రభావము వక్కాణించి తత్ప్రదేశంబున శాఖా
శిఖోల్లిఖితగ్లావృతం బగునగ్న్యవటవృక్షంబుఁ గనుంగొని, యచటనికటవిశంకట
కటకకమనీయమణిశృంగం బగుమణిశృంగంబు గని, యగణ్యపుణ్యాగమసమర్థంబగు
హిరణ్యబిందుతీర్థమ్మునఁ గృతావగాహుండై గోహిరణ్యధరణ్యాదిదానమ్ముల నేకంబులు
గావించి, ప్రాగ్భాగమునఁ గలికల్మషనరశరణ్యంబగు నైమిశారణ్యంబునొచ్చి, యచటం
గోటిగుణితాంగీకృతానతజనతాసమర్పితనారాయణుండగు బదరీనారాయణుం బూ
జించి, మనీషిమనీషితఫలప్రదానశుచిప్రయాగం బగుప్రయాగంబున కేఁగి, ముము
క్షుజనహృదయంగమం బగుత్రివేణీసంగమంబునఁ దానంబులుం దానంబులుం గా
వించి, యచ్చటి మాధవు నారాధించి, భవరసానుభవఖేదునానుక్రోశం బగుపంచ
క్రోశంబుఁ బ్రవేశించి, యభ్యర్ణమణికర్ణ యగుమణికర్ణికం గ్రుంకి, యన్నపూర్ణవిశా
లాక్షీసనాథుఁ గాశీవిశ్వనాథుం దర్శించి, తైర్థికసమాహితసమ్యగయ యగుగయకుం
జని, యచట నుచితకృత్యంబులు నిర్వర్తించి, పురుషోత్తమక్షేత్రంబునకుం జని,
యింద్రద్యుమ్నసరస్సున శిరస్సు మజ్జనంబైన మజ్జనదృక్చకోరజ్యోత్స్నాధుని జగ
న్నాథునిఁ గొలిచి, యాతల గౌతమీతటినీతోయస్నాతుండై జగన్మోహనమనోజ
వశీకరణకారణకళాప్రావీణ్యలావణ్యహావభావప్రకటనటనరేఖాశ్లాఘాదూరీకృతరం
భోర్వశీరంభోర్వశీతకిరణకిరణనిభవిభాగంగనమణిరంగమంటపోజ్జ్వలాసికా కృతలక్షణ
లాసికా కృతలక్షణ కటాక్షవీక్షణసుధారసధారాసేచనకాసేచితాసేచనకాం
గుండై, పాపాటవీవిపాటన పాటవసంసూచనదీక్షారామపరమేశ్వరుండగు ద్రాక్షారామ

భీమేశ్వరుం జేరి జోహారులు నుపహారంబులు సమర్పించి, సంతతానంతకాంతిరంహుం డగునంతర్వేది నృసింహు సేవించి, యందు భవసాగరతరణి యగు సాగరసంగమంబునఁ దీర్థంబాడి కృష్ణవేణ్యాదిపుణ్యతరంగిణుల మునింగి, యుత్తుంగశృంగవిలోకిలోకసాత్కృతసుపర్వపర్వతం బగు శ్రీపర్వతంబు లోచనపర్వంబుగాఁ జూచి ప్రణమిల్లి, మల్లికార్జును సమ్మోదమునఁ బ్రణుతించి తన్మనోజ్ఞభ్రమరీవిభ్రమరమ్య యగు భ్రమరాంబం బ్రశంసించి, భక్తశోభనపరంపరాసంపాదక పాదకమలరజోలేశు నహోబలేశు భజించి, నిజభజనరతజనప్రతిపాదితానశ్వరపదంబు లగు శ్రీవేంకటేశ్వరపదంబులకు నమస్కృతులు విస్తరించి, దుస్తరాంహస్తూలికానలదోహదాహదోహళినిజాహ్వయస్మరణవిస్ఫులింగంబగు శ్రీకాళహస్తిలింగంబు నంతరంగంబున హర్షతరంగంబు లుప్పొంగఁ గాంచి, కాంచీపురంబున కరిగి, కరిగిరీశ్వరుండై విరాజిలు వరదరాజుల నమ్రజనకమ్రఫలదాయకు నేకామ్రనాయకుం బూజించి, యవులఁ గావేరీకాంతరితకాంతాంతరీపంబున ప్రసన్నరూపంబునం బొటిల్లు కోటిహరిత్తురంగధాముని రంగధాముని సేవించి, కుంభఘోణచంపకారణ్యాదిపుణ్యక్షేత్రమ్ములీక్షించి దక్షిణసిరాకరవీచికానికరతుందిలమందానిలస్పందనాతిశీతలసికతాతలవిహితయాతాయాతనిరవధికపథికనికాయకాయమానాయమానలవల్యేలావల్లీవేల్లితక్రముకప్రముఖాఖిలశాఖిశాఖాశిఖాలతాంతరకుహరవిహరమాణవివిధగరుద్రథకులకలకలోద్వేలవేలామనోజ్ఞమార్గంబున నపవర్గరమేశ్వరం బగురామేశ్వరంబునకుం బోయి, సేతుసందర్శనం బొనర్చి, విధూతసృష్టప్రపంచజనవృజినజనుష్కోటియగు ధనుష్కోటిం గృతస్నానుండై, పాండుసూనుం డందులం దులాపురుషాదిమహాదానంబు లాచరించి, రఘువీరభూభుజభుజాదర్పదర్పణం బగురామాయణంబు పారాయణంబు చేసి, భూసురాశీర్వాదసంపదలం బొదలి, యచ్చోటుఁ గదలి, పదుమూఁడవనెలఁ బాండ్యమహీమండలాఖండలుం డగుమలయధ్వజుం డేలుమణిపురంబుఁ జేరం బోవు సమయంబున. 128

సీ. మంగళస్నానసంభ్రమముఁ దెల్పెడిరీతిఁ గెలనఁ గందామరకొలనఁ దేలి
ధవళముల్ విని చొక్కుహావణుఁ దెల్పెడులీల హాళిఁ గోయిలపల్కు లాలకించి
తలఁబ్రాలు వోయుబిత్తరముఁ దెల్పెడుచాయఁ బ్రొన్నల ల్పోయిళ్లకొలఁది నొసఁగి
బువ్వాన భుజియించుపొల్పుఁ దెల్పెడిజాడ గుమిఁ గూడికొని మరందములు గ్రోలి
తే. తనకుఁ దోడ్తోడ నగుపెండ్లిఁ గనఁబడంగఁ
జేయునటువలె గారాబుఁజెలులఁ గూడి
వనవిహారంబు గావించి గనెఁ బాండ్య
రాజసుతఁ జూచి యాపాండురాజసుతుఁడు. 129

తే. ఈ వెలందియొడల్ పైఁడితీఁగె వెలంది, యీ వెలందలలాటంబు తేనెలంత
యీసుపాణిపద్మశ్రేణియే సుపాణి, యీవిడాయ మృగీనుపశ్రీబిడాయ. 130
క. వాతెఱకు నమృతమే తుల, మేనులకింపులపిసాళి మిసిమికిఁ గ్రొమ్మిం
చే తుల చేతుల కబ్జము, లే తుల లేతుల వెలందు లీచెలి తులయే.
క. కన్నెనగుమోముతోడం, బున్నమచందురునిసాటిఁ బోలుప వచ్చు
న్నెన్నుదురుతోడ మారొ్కని, మున్నందఱుఁ జూడ రేక మోడ్పక యున్నన్.
క. కమలముల నజ్జగించుం, గుముదంబుల బుజ్జగించుఁ గోమమూపులు పు
న్నమచందమామ వెలుఁగుల, కోమ రంతయుఁ బణికి పుచ్చుకొనఁ బోలు జుమీ.
శా. చెండ్లుఁ గుబ్బలు వాలువాతలుకులా చెక్కుల్ దాల్ సింగిణీ
విండ్లుఁ గన్బొమ లింద్రనీలమణులా వేణీరుచుల్ తమ్మితేఁ
మూండ్లు బాహువు లింతచక్కఁదన మెందుం గాన మీజవ్వనిం
బెండ్లాడం గలవాఁడు చేసినది సుమ్మీ భాగ్య మూహింపఁగన్. 134
మ. అని కన్గొంటె విశాలదా యనిన నాహా యే మనన్వచ్చు నో
జనవాథాగ్రణి యీవినూతనతనూసౌందర్య మీక్షించినన్
దనుఁ దా మెచ్చువిధాత చిత్తమున సితన్వంగితోఁ బోల్పఁగాఁ
గన లే దచ్చటఁ జూడమా తుహినభూభృత్సేతుపర్యంతమున్. 135
క. మలయధ్వజబాహుజను, స్తిలకుని గారాబుఁబట్టి చిత్రాంగద పే
రలఘుకులశీలగుణములు, గల దీకన్య యని చెప్పఁగా వింటి నృపా. 136
క. అన విని మనమునఁ గోర్కులు, గొనసాగఁగ సిన్నృపాలకునితో నెయ్యం
బొనరింపవలయు నేఁడే, య్యని నుండుప ననుచుఁ గొచ్చి వచ్చుచు నుండన్. 137
సీ. పద్మరేఖలఁ బొల్చు బాలికాతిలకంబు చరణంబు లూఁదినతెరువుఁ జూచి
మలయధ్వజతనూజ కొలువు సేసినదీవదంతపుఁజపికెంజిత్తరువుఁ జూచి
పొన్నగున్నలపొదఁ గన్నెపుష్పాడిలి నెన్నమరునిఁ బూజించినహరువుఁ జూచి
కొమ్మ కౌఁగిటఁ జేర్ప గోరంటు నంటిన మొనగుబ్బకస్తూరిమురువుఁ జూచి
తే. యీవనము చేసినదికా యదృష్ట మనుచు, రాజసుతుఁడు చిత్రాంగద పై జవాది
కమ్మతావి గుబాళించుకమ్మగాలని, కెలఁకులకుఁ జేరి యంతంత తలపు మీఱి. 138
మ. తనకుం గౌఁగిలి యీ వౌకప్పుడును నాథా సికరస్పర్శనం
బున గిల్గింతలె యుంచుఁ బద్మిని కరాంభోజంబునన్ మంపమం
దనటన్నా రుచలద్దళాంగుళులు గన్పట్టంగ నవ్వెల్గురా
యని రారా యని పిల్చె నాఁ దగె ద్విరేఫాద్యంతదీర్ఘధ్వనుల్. 139

ఉ. నా విని హావభావపరిణామవిధుండు విశారదుం డనన్
దేవరవార లందు నరుదే శకునమ్ములు మంచి వయ్యె నే
రావలె శోభనోత్సవపరంపర లిప్పుడు చూడఁ దంచు నె
త్తావులదీవు లై తనరు తామరమొగ్గలు రెం డొసంగినన్. 140

తే. ఆదియు నొకశకునంబుగా నధిపుఁ డంది, చేతి కం దిచ్చినట్లనె చేకుఱంగఁ
గలదు వలిగబ్బిగుబ్బెతచేరమి యనుచు, నాత్మలో నెంచి యాభావ మవనయించి.

చ. నెల యుదయించునప్పు డలనీరజముల్ కుముదంబు లౌను రేల్
గలువలజాయరాకనుఁ బగల్ కుముదంబులు నీరజంబు లౌఁ
దలఁపఁగ నింతవింత గలదా యని కందువమాటలాడుచుం
బళిర కిరీటి మోహిఁ దనప్రౌఢి విశారదుఁ డెన్నుచుండఁగన్. 142

ఉ. అంగజరాజు పాంథనిచయంబులపై విజయం బొనర్ప నేఁ
గంగ దలంచునంత మును గల్గఁగ దాకులు వట్టుజాళువా
బంగరుటాలవట్టములభంగిఁ గనంబడెఁ బూర్వపశ్చిమో
త్తుంగమహీధరాగ్రములఁ దోయజశాత్రవమిత్రబింబముల్. 143

క. ఒకమెట్టు తరణి డిగ్గిన, నొకమెట్టు శశాంకుఁ డెక్కు నుర్వీస్థలిలో
నొకరాజు సన్నగిల్లిన, నొకరా జంతంతకున్ మహోన్నతిఁ గనఁడే. 144

చ. తలిరుయి పట్టి మ్రాఁకులు జిగిర్ప వసంతుఁడు దా రసోపగుం
భితపదవాసనల్ నెఱప మెచ్చక చంద్రుఁడు మిన్ననం బ్రస
న్నతయును సౌకుమార్యముఁ గనంబడ డాల్ గరగంగఁ జేసె నే
గలి రచియించిరేని సమకాలమువారలు మెచ్చరే కదా. 145

చ. వెదవిలుకానికిం జెఱకువిల్లును గల్వాలకోరి కోకల్
గదలుకొనంగ నామనియుఁ గల్వలరాయఁడు నిచ్చి మన్ననం
బదయుఁడు వాని కెక్కుడుగ మార్వ్వలు తామును గాన్క తెచ్చె రా
బడిబడి గంధలుబ్ధమధుపంబులు రాఁ జనుదెంచెఁ దెమ్మెరల్. 146

చ. ఒకచిగురాకుఁ గొమ్మఁ బిక మొక్క ప్రసూనలతాగ్రసీమఁ దేం
ట్లొకఫలశాఖ రాచిలుక యుక్ రొద సేయఁగ గామపాంథు వా
యక పయి వెన్నెలల్ వొలయ నామని సొంపుల నింపు గొంప నా
నొకయొలమావిక్రింద మరుఁడో యనఁగా నరుఁ డుండె నయ్యెడన్. 147

క. విధుచకచకలును ఖంద్రే, వృధనుర్ధరు నంపసెకలు శుకపికశారీ
మధులిట్టులు మలయానిల, మధులిట్టులు తనదుశౌర్యమహిమఁ గలంకన్. 148

ఉ. చందనగంధినెన్నుదురు చందురులోఁ సగఁబాల బాలము
ద్దుం దెలిమావు లంగజునితూపులలోఁగల మేల్తరంబు లిం
దిందిరవేణిమోవి యొలదేనియలో నికరంబు తేఁటి యే
మందము మందయాన మొగమందము మీఱు నవారవిందమున్. 149

ఉ. బంగరుబొంగరాలపరిపాటి చనుంగవ మీలసూటి త
ళ్కుంగనుదోయి చంద్రప్రతికోటి మొగం బెలదేఁటిదాటిక
న్నుం గడుమేటి వేణి పులినంబులసాటి పిఱుందు నూరు చి
త్రాంగదపాటిజోటి గలదా యని మెచ్చుఁ గిరీటి యాటికిన్. 150

క. ఈకరణిఁ దలంచుచు నా, లీకనిభానన వెనక్ నిలిచి రే గడపెన్
లేకెటుల నిద్ర వచ్చున్, రే కగునస్యుడిది వెనక నిల్చినదాఁకన్. 151

తే. అపుడు నృపుఁడు ప్రగల్భవాంఛితప్ర, సన్నముఖుఁడయి మలయధ్వజక్షితీశ
కమలహితునకు మామకాఁగునను వార్త. దెలుపు మనుచు విశారదుఁ బిలిచి పనిచె.

చ. పనిచిన నేఁగి యాతఁడు నృపాలునిమంత్రిముఖాంతరంబునం
గనుఁగొని యంత్రమత్స్యము జగం బెఱుఁగన్ భుజశక్తి నేసి జి
ష్ణ్వనిఁ గయికొన్నయగ్గలుఁడు వచ్చినవాఁ డిదె తీర్థయాత్ర గా
జనవర యంచు విన్నపము సల్ప ససంభ్రమచిత్తుఁడై తగన్. 153

క. ఘనవగరువంటిదే చ, క్కనినగ రొక గాఱుచంబు గావించి పురం
బు నలంకరింపఁగాఁ జే, సినవాఁడై యపుడు సకలసేనలుఁ గొల్వన్. 154

చ. ఎదురుగ వచ్చి పాండ్యధరణీశ్వరుఁ డర్జునుఁ గాంచి నేఁడుగా
సుదినము మీరు రాఁ గలుగుశోభన మెన్నటి కబ్బుఁ బ్రోలికిం
బనుఁ డని యిద్దఱుం దొలసి భద్రగజంబుల నెక్కి వచ్చి గిం
పాదవ హాళాహళిం గడచు నెత్తెడుపాఁజులవిన్కు సూచుచున్. 155

తే. రాజవీథుల నెసఁగ సిరాజనములు, కటికవా రెచ్చరింప నైకటికభూమి
వందిజనములు వొగడఁ జెల్వొందిమిగులఁ, బురముఁ జొత్తెంచె విబుధకునుఁ డబ్బురముగాఁగ.

క. పెట్టుకొని నరునిఁ గనుచోఁ, బట్టణమునఁ గలసమస్తభామల కహహా
యొట్టివిచిత్రమొ మనసున, బుట్టినవాఁ డపుడు మనసుఁ బుట్టించెఁ జుమీ. 157

చ. చక్కదనంబు రూపునఁ బొసంగుటె కాదు గుణంబులందునుం
జక్కదనంబు గల్గునెఱజాణ జగంబుల సీమ లేని నా
చక్కనికూఁతునుం దొరయఁ జాలినవాఁ డితఁ డల్లుఁ డైనఁ గా
మిక్కిలి కీర్తి గల్గు నని మెచ్చు మనంబున రాజు సారెకున్. 158

చ. అదు గద గందును మణిపురాధిపుఁ డిట్లుచితోపచారముల్
గడు నొనరించి యుద్వహనకౌతుకహేతుకళావిశేష మా
విడిదికిఁ దెచ్చి నిల్పి యతివిస్మయ మందఁగ విందు వీనుఁగో
లుడుగరలన్ ధనంజయునియుల్లము రంజిలఁ జేసె నెంతయున్. 159

## ఆశ్వాసాంతము.

మ. పరసాగ్రే సరవాసర ప్రభుతనూజస్తూలలక్ష్మాపురం
దరజిహ్వాగధురంధరా భరతశాస్త్రప్రౌఢమార్గైకలా
స్యరసాస్వాదనకోవిదా శ్రవణభూషాదివ్యరత్నత్విషా
తరణి శ్రీకరగల్లభా విభవభృత్తంజాపురీవల్లభా. 160

క. యాచకవినుత వనితా, సేచనకమనోహరాంగశృంగారకళా
సూచకశ్రుతకవితా, లోచనకందళితహర్షలోలుపహృదయా. 161

క. తరుణీమన్మథ యాశ్రిత, భరణగుణాభరణశౌర్యబహురాజ్యధురం
ధరసత్యాదిమచక్రే, శ్వర యభినవభోజరాజవరబిరుదాంకా. 162

తోటకవృత్తము. అతులాగమశాస్త్రనిరస్తసురే
జ్యతులాధికవిద్వదవాప్తశత
క్రతులాభశుభోదయకారణర
త్నతులాపురుషాదికదానచణా. 163

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధప్రసిద్ధసారస్వతసుధాసారజనితయశోలతాంకూర చేమకూరలక్ష్మణామాత్యతనయ వినయధురీణ సకలకళాప్రవీణాచ్యుతేంద్రరఘునాథభూపాలదత్తహస్తముక్తాకటకవిరాజమానవేంకటకవిప్రణీతంబయినవిజయవిలాసం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ.

# విజయవిలాసము

## ద్వితీయాశ్వాసము.

శ్రీజానకీమనోహర
భ్రాజాంచితహృత్సరోజ పోష్యాఖిలది
గ్రాజనకలార్థిజనని
ర్వ్యాజకృపా యచ్యుతేంద్ర రఘునాథమణీ. 1

తే. అవధరింపు కథాకర్ణనాతివేల, హర్షులైనట్టిదివ్యమహాత్ములకును
శతసమస్తపురాణకథాశతాంగ, సూతుఁడై వెలసిల్లెడుసూతుఁ డనియె. 2

ఉ. ఆచెలువంపురాకొమరుఁ డంత వయస్యునిఁ జూచి యింపుతో
నీచతురత్వ మీవినయ మీయుచితజ్ఞత యెందు నేనియుం
జూచితె మైత్త్రికిం దగినచో టగు శోభనపుం బ్రసంగముల్
సూచన సేసి రాజు మది చొప్పడఁగన్ వలదా బళా బళా. 3

మ. అనినన్ మీమదిలోఁ దలంచినది మే లా సిద్ధసంకల్పు లీ
రని యావేళను జిత్రవాహనుఁడు గొల్వై యుండఁగాఁ బోయి యా
యన రా రమ్మని గారవించి సుముఖుం డై రాజు గారిప్పు డే
మనిరా యెయ్యది వార్త యంచుఁ బయిపై నాసక్తితోఁ బల్కఁగన్. 4

చ. అవనితలేంద్ర మావిభునివార్త మ దేమని విన్నవింతు సం
స్తవ మొనరించి రింతపడి సామిచరిత్రమె వేయినోళ్ల న
ర్ణవపతితోడ బాంధవ మొనర్చినమాధవు లీలఁ దారు బాం
ధవ మొనరింపఁ జిత్త మిడినారు. గుణాంబుధు లీరు గావునన్. 5

క. నా విని సంతోషము మది, నావిర్భవ మొంద నామహారాజునకున్
దేవెరిగ నాకన్నం, బావనగుణ నీయఁ గనుట భాగ్యము గాదే. 6

చ. కల దొకమాటఁ జెప్పఁగలకార్యము దొల్లి ప్రభాకరుండు నాఁ
గలఁ డొకఁ డస్మదీయకులకర్త యతం డనపత్యుఁ డై యచం
చలమతి శంకరుం గుఱిచి చాలఁ దపం బొనరింప నంతటం
గలుగఁ గుమారుఁ డొక్కఁడు గా నని యిచ్చె వరంబు వేడుకన్. 7

క. అంగజహరుని ప్రసాదము, నం గలుగుచు వచ్చె సుతుఁడు నాఁ డాదిగ మా
వంగడమున నది యిప్పుడు, వెంగడమై కూఁతు రుద్భవించె న్నాకున్. 8

క. ఆదుహితఁ గుమారుని మ, ర్యాదగఁ జూచికొనియుండు నాకన్నియకుం
బ్రాదుర్భవించువాని, న్నాదుకులంబునకు వలయు నాథునిఁ జేయన్. 9

క. కా దనరా దీకార్య మ, జాదులును బ్రసాదమా విశారద నాకు
న్నాదుహితం బొసఁగు మిచ్చి, నాదుహితం బెండ్లి సేయు నరనాథునకున్. 10

తే. అని యతనిఁ బంచె నామాట కర్జునుండు
సమ్మతించె ముహూర్తనిశ్చయము నయ్యె
హితుఁ డన విశారదుఁడె కాక యెందుఁ గలరె
కోర్కి వెలయంగ దొరఁ బెండ్లికొడుకుఁ జేసె. 11

క. సుత్రామనిభుఁడు పాండ్యధ, రిత్రీవిభుఁ డానతీయ శృంగారకళా
చిత్రాంగదయుత యగునా, చిత్రాంగదఁ బెండ్లికూఁతుఁ జేసిరి కాంతల్. 12

క. గరిత లలంకృతి సేయఁగ, గరువపుమురిపెపుఁ బొలుపు హెచ్చి కన్నియ దనరెం
బరిణయపుం గ్రొన్నేఁతల, నరపతి యొఱపలికె యిల్లు నటనఁ జెలంగెన్. 13

మ. తనవంశంబు నృపాలు పెండ్లిఁ గను తాత్పర్యంబునన్ వచ్చెనో
యనఁ జంద్రుం డలరెం గరీటి సుముఖుం డై యంతఁ గైసేసి తె
చ్చినభద్రేభము నెక్కి శివికమెయి వచ్చెన్ బాండ్యభూపాలులో
దనవుల్ చల్లఁగఁ గ్రొత్తముత్తియపుసేసల్ పువ్వులుల్ చల్లఁగన్. 14

ఉ. నలుగడ హృద్యవాద్యనినదం బొలయం గపురంపుటారతుల్
వెలయ ద్విజశ్రుతుల్ చెలఁగ విప్రవధూశుభగానలీల శో
భిలఁగ వివాహవేదికకుఁ బెండ్లికుమారుఁడు వచ్చె నిట్టు లా
వల నల పెండ్లికూఁతురును వచ్చె రణచ్చరణాంగదంబులన్. 15

శా. పంకేజాతములన్ దిసంతు లడంచున్ బాలామణీపాదముల్
పంకల్ దీర్చు మనోజసాయకములన్ వాల్చూపు లేణాంకునిన్
శంకల్ సేయు మొగంబు చక్కవకవన్ చక్కట్లు దిద్దుం గుచా
హంకారంబు మదాళిమాలికల నూటాడించు వేణీరుచుల్. 16

క. హరిపతి నడుమున కోడెన్, గరువపునడుపునకు నోడె గజపతి యిఁక నీ
నరపతి లోనగు టరుదే, వరవర్ణిని మెఱుఁగువాఁడివాల్చూపులకున్. 17

ఉ. చక్కనికన్యకామణికిఁ జక్కనివాఁ డగుప్రాణనాథుఁడుం
జక్కనిశోభనాంగునకుఁ జక్కనియింతియుఁ గల్గు టబ్బురం

బెక్కుఁడ నిట్టు లుండ నలదే రతిదేవికి సాటివచ్చుఁ బో
యిక్కనకాంగి మన్మథున కీ డితఁ డీడితరూపసంపదన్. 18

క. అని రూపకళలఁ జూపరు, గొనియాడఁగఁ బేరటాండ్రు గొందఱు తెర వం
చినఁ జూచె రతిన నస్త్రను, దమరాగాంబుధి పొటాల్న నటఁ దెర యెత్తెన్. 19

తే. కలదు లే దన నసియాడు కౌనుతీరుఁ
దసుకుమొగమున కెగయు గుబ్బలబెడంగుఁ
జూచి యాతసనిపువాలుఁ జూపు లపుడు
నిండువేడుక మిన్నంది కొంచెఁ జూడ్కె. 20

చ. చిలుకలకొల్కి గన్గొనియెఁ జేరలఁ గొల్వఁగ రాసికన్నులన్
మొలకమెఱుంగుసెలములు మద్దులు గాఱునొయారిమీసమున్
గలకలనవ్వుచక్కనిమొగంబు విశాలభుజంబు సింగమున్
గలఁచురుపాణపుంగవును గ్గనసాంకురువీరపుంగవున్. 21

క. అంగజరాజ్యం బేలుట, కం గట్టినతోరణం బోలె యన నతఁ డం
శృంగారవతికిఁ గట్టెన్, మంగళసూత్రంబు చతురిమం గళసీమన్. 22

మ. అనురక్తిం దలఁబ్రాలు వోసె నతఁ డంబుజాక్షి బంగారుతుం
దన రం గొనసెలవేణిపయి ముత్యాల్ దోయిలన్ ముంచి చ
య్యనఁ బాల్పొంగినక్రైవడిన్ సిరులు పెంపైఁ బూలు లేకెత్తిన
ట్లగు నర్థిల్లు ముఖన్న దిపనలకెల్లం దాఁపలం బై తగన్. 23

తే. తామ్రపర్ణీనదీరంగవణి చేలు
దొరతనము దెల్పఁగా రాశి దొరిలఁ బోసె
ముదితచేతులఁ దలఁబ్రాలు ముత్తియములు
ముదితచేతస్కులై సభాసదులు పొగడ. 24

క. ఈచందంబునఁ గల్యా, ణోచితకృత్యంబు లెల్ల నొనరిచి యంతన్
రాచూలిభోగ్యవస్తు, ప్రాచుర్యమునొఱకేళిభవనమునందున్. 25

చ. మినుకుఁగడానిజీనిపసిమేలిమినుంచము పై వసించి యుం
డినయెడ నొయ్యనన్ సఖులు నేర్పునఁ దోడ్కొని వచ్చి మ్రోల జ
వ్వని నిడి తోడిమాపులఁ బచ్చినవారును బోలె వెన్కకుం
జని రపుఁ గాంత పై నతనుసంగర మానవమోహసాంగికిన్. 26

ఉ. చంచలనేత్రఁ గాంచి నృపచంద్రుఁడు మోహము నిల్పలేక చే
లాంచల మంటి శయ్య కపు డల్లనఁ దార్చి కవుంగిలింప నుం

కించుఁ బయింట నంటఁ గమకించుఁ జలించు ట దెప్పు డెప్పు డం
చించుక నేపులోన మొఱయించు ననేకమనోవికారముల్. 27

ఉ. కానుక గాఁగ నిత్తు బిగికౌఁగిలి పల్కవె కీరవాణి నీ
డానుడితేనె నాచెవుల నానఁ గృపారసధార నాన న
న్నానన మెత్తి చూడు నలినానన గోలతనాన నేల లో
నానఁ జలంబు నీకు మరునాన సుమీ విడు నాన యింకిటన్. 28

ఉ. చక్కరవింటిదేవర ప్రసాదముఁ గైకొను మిప్పు డింద యో
చక్కరబొమ్మ యంచు విలసన్మణికంకణహస్త మంటి పే
రక్కఱఁ గప్పురంపువిడె మానెఱజాణ యొసంగి నిక్కలేఁ
జెక్కిలి ముద్దు వెట్టుకొనెఁ జెప్పెడి దే మిఁక నావినోదముల్. 29

ఉ. ఇగ్గడు వెన్కకుం బయికి నీడ్చినఁ బైఁట దొలంగఁ జేయఁ గే
లొగ్గడు రెమ్మిపోఁకముడి యూడ్చినఁ గ్రుంగిలి రెండుకొంగులుం
బిగ్గ నదంచుచున్ విడిచిపెట్టదు బాల ననం బనేమి యా
సిగ్గుకు సిగ్గు లే దిటులు సేసిన నిమ్మట నుండవచ్చునే. 30

తే. కోర్కె వెలయంగ నినుఁ దెచ్చి కూర్చినట్టి
తియ్యవిలుకానిబుణ మెందుఁ దీర్చుకొందు
నుదిద నీచేయి చూచుక యున్ననాకు
నింద మఱి యంది నీవి నీ వియ్యకున్న. 31

సీ. మకరకేతనుఁ గూర్చి మకరికాలతలు నీ చెక్కుల వ్రాయంగ మ్రొక్కుకొంటిఁ
గుసుమాకరునిఁ గూర్చి కుసుమమాలికలు నీ వేనలిఁ దుఱుమంగ వేఁడుకొంటి
గంధవాహునిఁ గూర్చి గంధసారంబు నీ గుబ్బలఁ బూయంగఁ గోరుకొంటి
మృగలాంఛనునిఁ గూర్చి మృగమదంబుల నీకుఁ దిలకంబు దిద్దఁ బ్రార్థించుకొంటి

తే. నిన్ను వరియించునప్పుడే యిచ్చ చేయు, వాఁడ నని మున్ను శృంగారవనములోన
వల వెతఁగి యేలుకోఁగదే కలికి యనుచుఁ, గేలి కలయించె నమ్ముద్దరాలి నపుడు.

క. పొక్కిలిపొంతఁ గరం బిడి, చెక్కిలిచెంత నొకకొంత చిఱునవ్వలయన్
జక్కిలిగింతం గొలిపెన్, మిక్కిలి వింతలుగ రతికి మేకొన నంతన్. 33

ఉ. డాసిన నింగితం బెఱిఁగి డాయఁగ నేరక తత్తరంబునం
జేసినసేఁతకున్ బదులు సేయ నెఱుంగక మేను మేనితో
రాసినయంతనే కళలు రంజిలి కౌఁగిట బాలయుండెఁ బో
యాసుఖ మింత దంత యన నైనది గాదు గదయ్య క్రీడికిన్. 34

ఉ. అంగజరాజ్యవైభవసుఖాంబుధి సీగతి నోలలాడి చి
త్రాంగద సేవఁ జేయ మలయధ్వజునిల్లటపల్లుఁ డై తదీ
యాంగబలంబు గొల్వ నరుఁ డందులరాజ్యము సేయుచుండ నా
సింగపుఁజిన్నిలేనడుముచెల్వకు గర్భము నిల్చె నంతటన్. 35

శా. మించెన్ బోరచికోరికల్ గనా విజృంభించెన్ దనూగ్లాని గా
న్పించెన్ మేచకకాంతి చూచుకములం జెక్కుల్ పైఁ దెల్పార
ట్టించెన్ గూర్కులు సందడించె నడ చాడించెన్ మృదామోదముల్
గాంచెన్ వాతెఱ యోసరించెఁ ద్రివళుల్ నానాఁటికిన్ బోటికిన్. 36

క. సీమంతవతీమణికి, స్సీమంతము జేసి రపుడు నెల లెనిమిదిగా
శ్రీమంతు లెక్కుగర్భ, శ్రీమంతుం గీతఁ దనుట సిద్ధము గాఁగన్. 37

క. ప్రొద్దులనెలలన్ వేవుర, ముద్దులుగాఁ జేయఁ దగుసుమహోయశములు గం
ముద్దులబాలునిఁ గనియెను, బ్రొద్దులనెలయెడల నిందుముఖి శుభవేళన్. 38

చ. ధనము లసంఖ్యముల్ హితబుధద్విజకోటికి నిచ్చి యర్వ డా
తనయుని బభ్రువర్ణమాయదట్టము నేలెను నంచు బభ్రువా
హనుఁ డనుపేరు వెట్టి చెలు వందఁగ బంగరుఁదొట్లఁ బెట్టి శో
భనవిభవాప్తి రంజిలిరి పాండవపాండ్యవసుంధరాధిపుల్. 39

సీ. తనకులస్వామిచంద్రుని సుధాంబుధిఁ బోలుఁ బాలుఁగ్గలమించులీలఁ గనుటఁ
దనపితామహునిబృందారకాధిపుఁ బోలు రెప్ప వేయక చూచురీతిఁ గనుటఁ
దనవంశకర్త నుత్పలబాంధవునిఁ బోలుఁ గరము లర్మిలిఁ జాఁచి గారవిలుటఁ
దనతాత యనుఁగుఁదమ్ముని నుపేంద్రునిఁ బోలు నల్లనల్లన నవ్వుటఁడుగు లిడుట

తే. ధరణి గాంభీర్యవైభవదానకృపలు, గల వని కనంబడఁగ వేఱ తెలుప నేల
యని గురుజనంబు లెంతయు నాదరింపఁ, జిన్నిబాలుండు ముద్దులు చిలుకుచుండె.

తే. ఆడితప్పనిధర్మజుననుఁగుఁదమ్ముఁ, డాకుమారకుఁ జిత్రవాహంబున కపుడు
వంశకరుఁగా నొసఁగి వేడ్క వారి చేత, నంపకముఁ గాంచెఁ దీర్థయాత్రాభిరతిని. 41

మ. చని యాదక్షిణపుణ్యభూమిఁ గనుచున్ సౌభద్రతీర్థంబునం
దును స్నానం బొనరింపఁ బోవ నట మానుల్ గొంద ఱోహో యిలుం
దన ఘైతన్ముఖపంచతీర్థములయం దత్యుగ్రనక్రంబు లుం
డును నాతేఁడులనుండి యిందు నొకనాఁడుం జేరరా దేరికిన్. 42

ఆ. మోక్షమునకుఁ బోవ మొన లెత్తుకొనిపోయె, ననెడువార్త నిక్క మగు నటంచు
గ్రుంకవెఱతు రెవ్వరును మీర లటు పోకుఁ, డనిన నవ్వుకొనుచు నర్జునుండు. 43

తే. ఏను దీర్థము లాడఁగ నేఁగుదెంచి, యేనుతీర్థము లాడనో యివలఁ జనుట
పౌరుషమె యంచుఁ గ్రుంకఁబో వారిచరము, పట్టెఁ బట్టిన నమ్మహాబాహుబలుఁడు.

క. ఎడమకరంబున నే య, య్యెడ మకరముఁ బట్టి బయిటి కీడిచి వైవన్
వడి భూమికిఁ జూపినకై, వడిఁ దొల్లిటిరూపు వాసి వాసి యెసంగెన్. 45

ఉ. పట్టుపగుబ్బలుం దొగరువాతెఱయుం జిఱునవ్వువెన్నెలల్
దొట్రిలుముద్దుమోమును దళుక్కనుమేను వెడందసోగ యై
పట్రిలుకన్నుదోయి నిడువాలుఁగురుల్ బటువుంబిఱుందు లే
గుట్రనుచుంగవుల్ గలుగుకోమలి యై యతిమ్రోల నిల్చెనన్. 46

క. ఆలోలనయనఁ గనుఁగొని, యాలోచనఁ జేసె నృపతి యద్భుతమతి యై
యాలో నిది యచ్చరప్రో, యాలో కాకల్ల మరునియాలో యనుచున్. 47

క. ఈబాలమోమునకు నా, జాబిల్లికి నెంతవచ్చుఁ సరివచ్చునొకో
యీబిడచనుఁగవ కొకనె, ట్టాబంగరుగట్టు తక్కువౌ నెంచంగన్. 48

క. నడు మెంతసన్నమో వో, పిడికిటిలో నణఁగు బెడఁగుజేడిసమీలం
గడకొత్తుఁ గన్ను లౌరా, యడయంపముఁ జెప్పఁ బాఁపజగతిం గలదే. 49

మ. అని యాక్రీడి మనంబునం బొగడి శృంగారాననక్రంబ వై
మును పట్టుండిన దేమి మీలు చెలువంపుంగల్కి వై యిప్పు డి
ప్పినదే మెవ్వరిభామినీమణివి నీపేరేమి నా పల్కుమా
విను మోభూవర యానఘార్విగఁ బరాప్సత్ప్రాంత మాన్యాంతమున్. 50

క. ఏనంద యనెడునచ్చర, చానన్ వరుణోనుమరునిసఖుని యనుంగన్
నా నెచ్చెలులు త్రిలోకీ, యానేత్రులు కలరు నల్వుర రసలశుభాంగుల్. 51

ఆ. వారు లలిత పద్మ సౌరభేయి సమీచి, యనెడు పేర్లు గలుగునట్టివారు
జగము లెల్లఁ జూచి చనుదెంచుచో మేము, నవధికాంతి సౌఖ్యవనము గాంచి. 52

మ. విహరించున్ మలయానిలం బచటఁ దావిం జిల్కు నెమ్మేనియా
విహరించున్ బికనాదముల్ చెవికిఁ గావించుం జవుల్ పోవ మా
సహకారావళిపదంబుఁ జూడఁగ వయస్యాహాళి వాటిల్లెడున్
సహకారావళిపదంబుఁ జూడఁగ వయస్యాహాళి యానే కదా. 53

క. అని యితరేతరచతురో, క్తిని సంభ్రమ మెఱయ నరిగి తేఁకువ నందున్
మునియొకఁడు దపము సేయం, గని యది విఘ్నంబు సేయఁ గడఁగి కడంకన్. 54

క. చెలికురులు గేలుఁజిగురులు, నిలిచన్నులు విరివికన్ను లించుకకౌనుల్
జెఱుఁ దొడలు నంచనడలున్, మెఱుపులయొఱపులు ఘటింప నిలిచి నటింపన్. 55

క. మాపాలు పాకింత గనుఁగొని, తాపసు డంట వలపు పేరు దైవ మెఱుంగున్
శాప మొనఁగె మకరులుగాఁ, గోపరసావేశరూక్షకుటిలేక్షణుఁ డై. 56

క. అందులకుఁ జాల భయపడి, యానఱ మనుగులకు వ్రాలి యతినినతతోఁ
గొందలపడ నవు డాతని, డెందము గ్రగ్గొనిరొ నక్కటికపుం బెంపున్. 57

ఉ. శీతలవృష్టిఁ జూచి మునిసింహుఁడు నావచనంబు మోఘ మే
భీతమృగాక్షులార మది బెగ్గల నేల యిఁకన్ వినుండు మీ
చేత గృహీతుఁ డై సలిలసీమను నెవ్వఁడు వెల్వరించు మి
మ్మాతఁడె శాపమోక్షకరుఁ డయ్యెడుఁ బొండని పంచెఁ బంచినన్. 58

చ. ఇలఁ గలనీళ్లు సూడ మన మేటికిఁ బోవలెఁ బోయినన్ వని
న్నిలువఁ బనేమి నిల్చిన మునిం గని తుళ్లఁగ నేల యంతలో
నలిగి శపింప నేమిటికి నాతఁడు వ్రాతఫలంబు దప్పునే
కలిగినవే కదా మకరికల్ మన కిప్పుడు వ్రాసి నంతటన్. 59

తే. అనుచు ననుతాపమునఁ బ్రోవఁ జనుచు నుండె
నారదుఁడు సూచి యచ్చరలార మీరు
చిన్నవోయిన మొగముల నున్నవార
లే మనినఁ బూర్వవృత్తాంత మెల్లఁ దెలిపి. 60

తే. ఋషితిలక కంటివే మాయదృష్టరేఖ, కుడిచి కూర్చుండి యిదె యొకబెడఁద దెచ్చు
కొంటి మే మేడ మకరులై యుండు టేడ, నక్కటా మే మిట్టిబాధ బింబాధరలకు. 61

క. అన విని యనిమిషముని యో, వనితాతిలకంబులార వసుధాగీర్వా
ణునిశాపము విధికృత మే, ఘనునకుఁ దప్పింప నలవి గా దటు లగుటన్. 62

ఉ. మీరలు దక్షిణాంబుధిసమీపమునం దగుపంచతీర్థమున్
జేరియుం గ్రాహరూపములఁ జెంది శతాబ్దము లున్నఁ గీర్తనే
వారతి భారతాన్వయుఁడు వాసవనందనుఁ డర్జునాఖ్యుఁ డే
తేరఁ గలం డతండు కడతేర్చు మిమున్ దృఢసాహసంబునన్. 63

క. చనుఁ డచటికి నిపు డింపెన, య న దుఃఖం బుచభిన్నహృ' యనంగా మున్
విని యుండురె కద యేటికి, మనమున నుమ్మలికఁ జెంద మదవతులారా. 64

శా. అంచున్ మమ్ముల నూఱడించ వినయాహ్లాదంబు లెంతే విజృం
భించన్ మ్రొక్కి జగంబులందును మిముం జేరొక్కన్నమాత్రంబునన్
బంచంబై దురితంబు లెల్లఁ జనఁగా భక్తిన్ మిము న్నేఁడు ద
ర్శించన్ ఖేదము వోయి మోదము మదిం జేసినారదా నారదా. 65

క. మీకతమున నూఱేండ్లని, మాకున్ మితి యెఱుకపడియె మంటి మటంచున్
లోకేశ్వరసుతుఁ గీవనఁ, జేకొని యిటు వచ్చి నిలిచి చిత్తములోనన్. 66

క. దుర్జనవిసర్జనముగ, నిర్జరలోకాధినాథునిసుతుం డగునా
యర్జును సజ్జనసముదా, యర్జునుఁ గనుఁగొంటి నేఁడె భాగ్య మది యెన్నఁటికో. 67

చ. అని తలపోయుచున్ మకరికాకృతు లూనియు నుండఁగా నిదే
పనిగ మదీయపుణ్యపరిపాక మనం జనుదెంచి నీవు న
న్ననిచితి వే కదా కడమ నాచెలు లౌ జలచారిచారులో
చనలకు శాపమోచనము సల్పి కృతార్థలఁ జేయు పార్థివా. 68

క. అని నంద వేఁడినం బంచాప్సరతీర్థము లాడి వారికిన్ శాపవిమో
చన మొనరింపఁగ నేవురు, జనుదెంచి శుభాంగలీల సన్నిధి నిలువన్. 69

క. కలలో నెఱుఁగ మెఁగణి, కలలోని చెలువమున్ సకలలోకములన్
కలలోలాక్షుల గరగరి, కల లోఁ గొనినారొ చంద్రకలలో వీరల్. 70

క. అని తనచే నిజరూపముఁ, గనినఁ గదా యనుచు వేడుకం దగు నృపతిం
గని యాయచ్చర లిట్లని, కొనియాడఁ దొడంగి రధికకుతుకాన్వితలై. 71

సీ. బలవైభవంబుచే గెలుచుమాత్రమె కాదు గమనలీలను గెల్చు గంధకరిని
కీర్తివిస్ఫూర్తిచే గెలుచుమాత్రమె కాదు నగుమొగమ్మునఁ గెల్చుఁ దొగలఱేని
బలుసాహసంబుచే గెలుచుమాత్రమె కాదు మిడుకుఁగౌనున గెల్చు మృగకులేంద్రు
నలఘుదానంబుచే గెలుచుమాత్రమె కాదు నెఱులకాంతిని గెల్చు నీరదమును
తే. సకలసద్గుణసౌందర్యసారమూర్తి, యనఁగ నిను నారదుఁడు దెల్ప వినియయుంటి
మిమ్మహాభుజు నిప్పు డో కొమ్మలార, కంటిమి గదమ్మ కన్నుల కఱవు దీఱ. 72

తే. బాహువలరాజుగర్వంబుఁ బాపురూపు, చాఁగురే రాజుకలల మించాఁగురేఖ
మేలు నలరాజుపోయఁగ మేలుఁ జెలువ, మమ్మ యీరాజుప్రతి గాన మమ్మ యెచట.

తే. అందమున నింద్రనీలశుభాంగుఁ డందు, రింద్రనీలశుభాంగుఁడే యితఁడు గానఁ
దండ్రిఁ బోలినరూపుమాత్రంబె కాన, యారభూలోకదేవేంద్రుఁ డంచుఁ బొగడి.

తే. నీకుఁ గల్యాణమారరమణీయరూప, నీకు వంశాభివృద్ధి యౌ నృపకలాప
నీకు జయ మగు సాహసశిఖరిత, నీకు సామ్రాజ్య మౌ మహనీయచరిత. 75

శా. అంచున్ వేలుపుమించుఁబోణులు శుభోదర్కంబు గాన్పించ దీ
వించన్ వారిఁ బ్రియానులాపములచే వీడ్కొల్పి గోకర్ణభూ
ప్రాంచద్ధూర్జటిఁ గొల్చి పశ్చిమసముద్రప్రాంతపుణ్యస్థలుల్
గంచున్ బోయి ప్రభాసతీర్థమున వేడ్కం గ్రీడి క్రీడించుచున్. 76

తే. ద్వారకాపుర మచటికిఁ జేరు వనుచుఁ, జెప్పఁగా విని కమునంతసిల్లి కలదు
గా యిఁక సుభద్రరూపరేఖావిలాస, విభ్రమంబులు గనఁ జూడ్కి విందుగాఁగ. 77

క. అరచందమామ నేలిన, దొరగా నెన్నుదురు నెన్నుదురు బిత్తరికిన్
విరువంపుమొల్లమొగ్గల, దొరగా బల్కుదురు బల్కుదురు జవ్వనికిన్. 78

క. అలకలు నీలము లధరం, బలపగడము గోళ్లు ముత్తియంబు లటంచున్
దెలుప మును విందుఁ జిలుకల, కొలికిలెఱుం గల్లఁ బూస గ్రుచ్చినరీతిన్. 79

తే. అనుచు నాకన్యఁ గైకొనునాసఁ బెరిగి, యతులకు విధేయు లగుదురు యాదవు లని
తను నెఱుఁగకుండవలెనన్న్యులనియుఁ దలఁచి, యనుచరజనంబు నందందపనిచి యంద. 80

సీ. మృగనాభితిలకంబు బుగబుగ ల్గలలలాటముపై మృదూర్ధ్వపుండ్రంబు గీర్చి
తనుసేయకౌశేయధారేయ మగుకటీరమునఁ గాషాయవస్త్రము ధరించి
శరణాగతాభయసంధాయకం బైన దక్షిణపాణిఁ ద్రిదండ మూని
రణచండకోదండగుణకిణాంకం బైన డాకేల నునుఁగమండలువు దాల్చి

తే. యుండెఁ బో శాంతరసమెల్ల నుట్టిపడఁగ, నంగనలపొందు రోసి సన్న్యాసి యగుట
గది యుచితమెందు నానవమన్మథమూర్తి, యంగనామణిఁ గోరి సన్న్యాసి యయ్యె. 81

క. ఇటులుండి చనదుకోరిక, ఘటియింప హలాయుధుండు గాఁ దనుహాలుం
డటులైన నేమి యనుటన, ఘటనాచతురుండు గిలిడ కాహా యనుచున్. 82

గోపాలనందనుండా, గోపాలకచక్రవర్తి కోమలదివ్య
శ్రీపాదపద్మములు గన, లోపలఁ దలపోయు నంతలోపల వెగన్. 83

ఉ. సొన్నపుసన్నచేలఁ గటిఁజుట్టి కిరీటము నౌళిఁ దాల్చి రే
మన్నియతోడఁ బుట్టు పెనుమానిక మక్కునఁ జేర్చి సచ్చి చెం
త న్నిలిచెన్ దయారస మెడం బొదువన్ యదువంశదుగ్ధవా
రాన్నిధిపూర్ణిమావిశదరశ్మి దరస్మితచారువక్త్రుఁడై. 84

ఉ. అప్పుడు సామి దాఁ దలఁచినంతనె వచ్చె నటంచు విస్మయం
బుప్పతిలంగ వేడ్క నన లొత్తఁగఁ గన్నుల హర్షబాష్పముల్
చిప్పిలఁ గ్రీడిపాదసరసీజములం బ్రణమిల్లి తద్రుచుల్
రెప్పల నప్పళించుచును లేవక యుండఁగ సంభ్రమంబునన్. 85

ఉ. గ్రుచ్చి కవుంగిలించుకొని కూరిమితోఁ గుశలంబు వేఁడి తా
వచ్చినరాక లోఁ దెలిసి ద్వారకరైవతకాద్రి ప్రాంతనే
యిచ్చటికిన్ సమీప మని కృష్ణుఁడు దెల్పుచుఁ దోడితేరఁగా
వచ్చె రథంబుపై నపుడు వాసవి వేసవి యేఁగు నంతటన్. 86

తే. వచ్చి రైవతకారామవాటి నిల్చి, కృష్ణుఁ డం దిష్టగోష్ఠి నారేయి గడపి
యిచట నుండుము తావకాభీష్ట మిపుడు, సేయుదు నటంచుఁ బైతృష్వసేయు నిలిపి.

ఉ. ద్వారక కేఁగి యందు బుధవర్గము బంధుజనంబు లాప్తులుం
గోరి భజింప నుండి యొకకొన్ని దినంబులమీఁద భక్తమం
దారుఁడు వాసుదేవుఁడు ముదంబున రైవతకాచలోత్సవ
శ్రీ రచియింపఁగా వలయు రే పని మంత్రులఁ జూచి పల్కెనన్. 88

ఉ. అప్పుడే వారుఁ దీర్పరుల నందులకున్ సమకూర్చి జాళువా
యొప్పులకుప్పలై మెఱయుచుండెడు మేరువులుం గురుంజులున్
జప్పరముల్ వితానములు సర్వము నాయితపెట్టి కానుకల్
దెప్పలుగా నమర్చి రతితీవ్రత రైవతకాచలంబునన్. 89

చ. అపు డొకమాటఁ గంసరిపుఁ డానతియిచ్చెనొ లేదొ మంచిగా
కప్పుఁగపురంపుగిన్నియలు కస్తురివీణెలు రాశిగాఁగఁ గొం
డపాడవు దెచ్చి వైచి రచనల్ మఱి చక్కనవస్తు లంటిమా
యపరిమితంబు లే మనఁగ నవ్విభుపట్టణభాగ్యసంపదల్. 90

తే. గంధమాల్యాభరణవస్త్రకలితు లగుచుఁ, గామినీరత్నములు దారుఁ గలసి మెలసి
చనిరి రైవతకోత్సవంబునకు నపుడు, వీరు వారన కయ్యదువీరువారు. 91

చ. కలయఁగఁ జంద్రకావిఱవికంబలెఁ గుంకుమఁ బూసి చూచు మో
హాలఁ గనుక వాడు నేర్పసినఁ బూసినయట్లనె లెస్సయున్న దే
బళి యని కేళిసేరమునఁ బక్కన నవ్వుచు శంబరారి యి
ట్లిలఁ గయిసేసి యేఁగిరి గిరిం గన నాయచిరాంగు లిర్వురున్. 92

ఉ. రేవతిగుబ్బచంటిమకరీమయరేఖ లురస్స్థలంబునన్
భావజచిహ్నముద్రలయి భాసిల మేలిమికందుదుప్పటిం
బైవలెవాటు వైచి నునుమైజిగిగందపుఁబూఁత లై తగన్
రైవతకాద్రి కేఁగె బలరాముఁడు కేళికళాభిరాముఁ డై. 93

క. నగధరుని వెంట నడిచిరి మిగులం గైసేసి యతఁ దమిం గస్తూరి
ఘుమఘుమలు మసిరిబంగరు, నిగనిగ నెఱ యాడె అవలు నెఱయం దెఱవల్. 94

చ. పురజను లంపునం గనఁగఁ బొంతల రుక్మిణి సత్యభామయుం
దొరయఁగఁ జక్కనాయ్వరును దో జన నావెనుకం బదాఱువే
ల్తరుణులు గొల్చి రాఁగఁ బ్రమదంబునఁ గృష్ణుఁడు పట్టివేళ్లచ
ప్పురములనీడనే యరిగెఁ బట్టినకానుక లెల్లఁ జూచుచున్.

క. ఆగతి నరిగి సమస్తజ, నాగతి రైవతకగిరిమహామహాలీలా
భోగము గన్నులపండువ, యై గాఢకుతూహలంబు నదరం జేయన్. 96

ఉ. మున్నతిభక్తిఁ బూజలు సమున్నతిఁ దా నొనరించి యాత్మరో
చిన్నికరంబులం బిదప సేవ లొనర్పఁగఁ జేయుచుండె నం
త న్నవరత్న హేమరచితం బగుపల్లకి నెక్కి వేడ్క రా
నన్నలు రామకృష్ణు లరయంబున రమ్మని గారవింపఁగన్. 97

క. చెలియలు సుభద్ర వచ్చె, న్జెలియాలు వేయాఱులు నిరుపేంతలఁ గొలువన్
దొలకరి మెఱపో యిది యని, తొలకరిదొరబిడ్డ వెలుఁగుతోడం జూడన్. 98

ఉ. యావతచూలికాభరణ మప్పుడు కొండఱు బోట్లు ముంగలన్
రైవతకోత్సవాగమనంబు బరాబరి సేయుచుండఁ బ
ద్దేవకి కర్చనానతు లతిప్రమదంబునఁ జేసెఁ బైపయి
ద్దైవతరాజనందను ధనంజయునిం బతిగాఁ దలంచుచున్. 99

తే. ఈకరణిఁ బూజ లొనరించి యిష్టసఖులఁ, గూడి యగ్గిరికందరారామతోటల
నొదవువైఖరు లెల్లఁ గన్గొనుచు సరస, గోష్ఠి నుండెడుపద్మరాగోష్ఠిఁ జూచి. 100

క. మును విన్నది తా నప్పుడు, గనుఁగొన్నది యొక్కతీరుగాఁ దార్క్ష్యా
పెనఁగొన్నమహైశ్వర్యం, బున నన్నరుఁ డిట్టు లనుచుఁ బొగడం దొడఁగన్. 101

ఉ. చూడఁడె దేవతాసతుల శోభనకాంతివిలాసవైఖరుల్
చూడఁడె నాగకన్యకల లోకమనోహరరూపసంపదల్
చూడఁడె మర్త్యకామినులసోయగముం దమకంబు పెల్లుతీ
పాడఁగ నివంటియొఱ పైనమిటారినిఁ జూడ మెందులన్. 102

క. చెక్కులజిగి చనుగుబ్బల, చక్కఁదనము మొగముతేట జడతీ రౌరా
చొక్కి మగువనిఁ జూచినఁ, జొక్క మనం గూడ దిట్టిసుజ్ఞానులకున్. 103

ఉ. కన్నులు దీర్ఘముల్ నగుమొగం బవురా తలకట్టుతమ్మిపూ
పున్నమచందమామలకుఁ బొక్కిలి చక్కఁదనంబుఁ జెప్పఁ గా
నున్నదె మేలుబంతులు పయోధరముల్ వఱి కౌను సున్న యౌరా
నెన్నిక కెక్కు వ్రాఁతఫల మివ్వరవర్ణినికి న్నిజంబుగన్. 104

తే. భ్రమరకమనోహరం బౌటఁ బద్మ మగును
తారకావ్యాప్య మగుటఁ సుధానిధి యగు
రెంటిజగడాలు మోమున నంటి యుంట
నబ్జముఖ యంట లెస్స యీ యలరుఁబోఁడి. 105

సీ. ధారాధరము వెన్నుదన్ని పుట్టినచాయ నున్నది బింబాధరోష్ఠి వేణి
జక్కవకవ లొమ్ము త్రొక్కి నిల్చినజాడ నున్న దీనవలాపయోధరములు
చిన్నప్రాయపులేడిఁ జెవులు వట్టాడించుగతి నున్నది రామకన్నుదోయి
నల్లచీమలబారు నడుము దాఁకినవీఁక నున్నది చెలువంపుఁగన్నెయారు

తే. విపులపులినంబు వెన్కకు వీఁగ నొత్తు, నందమున నున్నది మందయానపిఱుఁదు
దీని కెన యైనలక్షణాంగనఁ గాన మాను, నోజ జగ్గంగి యీజగన్మోహనాంగి. 106

క. సైకము నడుము విలాసిని, సైకము నెమ్మొగము కప్పు మృదుమధురోక్తుల్
పైకముఁ దెగడు న్నవలా, పైకములో నెల్ల మేలుబంతిది బళిరా. 107

ఉ. ఇత్తరళాక్షి మేనిసిరి యేలిక మేలికడాని పైఁడి కి
గుత్తపుగుబ్బలాఁడి జడసొంపటి చీఁకటితూలదూప కి
పుత్తడిబొమ్మకన్నుఁగవపోలిక వాలికగండుమీల కి
బిత్తరిముద్దునెమ్మొగము చిన్నమపున్నమచందమామకున్. 108

తే. కామినీమణిసిసువాలుఁగన్నుఁగవకు, నెన్నికను రానితొగరేకు లీల సేక
తగదు తగ దిఁక నలినపత్త్రంబులందు, నీ దగుసొ యేమొ నుంటు వేయింట నొకటి.

క. మహిలో సరి గలదా యీ, మహిళారత్నంబు మేనిసుషమకుఁ దలియన్
మిహిరాంశుఁదనపుసలాకన్, మిహికాకరరేఖ మించు మించున్ మించున్. 110

సీ. కలిగెఁబో యింకనిలుకుచగుబ్బలఁ జూడ శ్రీశైలాముల సేవఫలము
కలిగెఁబో యీనాభివళుల యందముఁ జూడ గంగాతరంగముల్ గన్నఫలము
కలిగెఁబో యీరామకనుబొమల్ చూచెంగ మును ధనుష్కోటిలో మునుఁగుఫలము
కలిగెఁబో యీభామకటివిలాసముఁ జూడ భూప్రదక్షిణము సల్పినఫలము

తే. తోడుతోడనె యిటులు చేకూడెవలదె, తన్వి గాఢంగ నింక నీకన్విఁ గూడి
సరససంభోగసల్లాపసరణిఁ దేలు, నాఁడు గా ఫలియించు నాతపంబు. 111

క. అని కొనియాడుచు నుండన్, వనితామణి నంత నుత్సవము చేసి పురం
బున కన్పుచు మాయామునిఁ, గనుఁగొని యాహాలి నితాంతకౌతూహలి యై. 112

తే. అతని నుత్తమయతియకా మదిఁ దలంచి, వినయమునఁ జేరి సాష్టాంగవినతిఁ జేసి
స్వామి యెందుండి యిచటికి వచ్చినారు, తీర్థయాత్రగ నది యెల్ల దెల్పుఁ డనిన.

క. హిమశైలసేతుమ, ధ్యమునం గలనదులు సిద్ధులు నాశ్రమములు తీ
ర్థములుం దాఁ గనుఁగొన్నని, క్రమమున దెలుపు ప్రమోదరసాదరవశుఁ డై. 114

మ. కలిగెన్ భాగ్యవశంబునం గనుఁగొనంగా మిమ్ము నమ్ముం గృతా
ర్థులఁ గాఁ జేయఁగ నాత్మలోఁ దలఁచి చాతుర్మాస్య మిచ్చోటనే

నలుపంగా వలె స్వామివారని నమస్కారంబు గావించి ప్రాం
జలియై వేఁడిన సమ్మతించె మహానాసన్న్యాసి యుల్లాసియై. 115

తే. చెలువనేత్రవిలాసంబు చెవులు సోఁక, బాలకుచలీల యొసఁగఁ గాలఁ బట్టి క్రాలఁ
గలికి నెఱివేణి చెలువంబు కాళ్లఁ బెనఁగి, నడల బోలేక నిలిచె నయ్యర్జునుండు. 116

క. సీఁగను నిటులా శౌనా, సీగినను నన్యోన్యసూక్తిసితమానసులై
పోరాసిమూర్తి నుండఁగ, నారామునికడను నంత హరి సనుదెంచెన్. 117

క. చనుదెంచిన స్వాములకున్, వినయము గానిప్పు మిచట వీరల నిలువుం
డనినార ముపవనంబున, ననిచి మనసుభద్ర సేవ కొనసుపు మన్నన్. 118

తే. వయసువాఁడును జక్కనివారు వీరు, మనసునర్మంబులేమియు మనకు దెలిసి
యున్నయవి గావు సేవకు ననుపఁదగునె, కన్నెనదియేము తెలిసికొమ్మన్న నతఁడు.

క. వీరు మహాత్ములు ఘనులప, చారం బగు నిట్టిగాడ సంయములను నుర్
గోరిక వెలయఁగఁ గన్యలె, గారా శుశ్రూష సేయఁ గాఁ దగుఁ జెలిక్. 120

ఉ. నెమ్మది సంశయింప కిది సేవొనరింపు మటన్న నట్లెకా
నిమ్మని యమ్మునిప్రవరుఁ గృష్ణుఁడు దోడ్కొని ద్వారకాప్రవే
శమ్ముగావించి యంపెఫురిఁ జయ్యనఁ జెల్లెలి బిల్వ నంపి రా
నమ్మ సుభద్ర సీయభిమతార్థము లెల్ల ఫలించు నియ్యెడన్. 121

శా. కామాదిస్ఫురణంబు లెల్ల నరగంగాఁ జేసి ధన్యాత్ములౌ
స్వాములీ వీరలు వీరికిం బొడవు లేదన్ సేవ గావింపు మెం
తో మోదంబున నాసతిచ్చి బలభద్రుండే నియోగించినాఁ
డేమో చెప్పితి నంచు నుండెనపు డుమ్మా సిమదిన్ సోదరీ. 122

క. అని శక్రన్యాంతకపుర, వనజాజలకుంజసంగవనమునఁ గుహనా
ముని నుండఁ జేసి పలికెన్, వెనరు మదిం బొసల రుక్మిణీసత్యలతోన్. 123

క. అతఁ డెవ్వఁ డెఱుఁగుదురె మీ, మతిలోనన యుండఁ నిందు మనకుండనపుం
బ్రతిమ యగుసుభద్రకు నై, యాపవేషముఁ బూనియున్న యర్జునుఁడు సుమీ. 124

క. తనమదిలో నిక దర్జునుఁ, డని తెలిసి సుభద్ర సేవ సరుగక యున్నం
జని మీరతనికి భోజన, మొనరింతురు గాని యూరకుండెదరు సుమీ. 125

మ. అతనిం బూజ లొనర్పుఁ డిష్టు డని నెయ్యం బొప్ప గోపాలుఁ డా
నతి యా నర్తకి మ్రొక్కి నిన్నుఁ గని యెన్నాళ్లకదా యంచు స
చ్ఛితివా యన్న కిరీటి హర్షి కలదా శైలేంద్రపై నాచుఁ డ
స్సుతు లేకాంతమునం బ్రియోత్తులను బూజల్ సేసి వీడ్కొల్పినన్. 126

తే. అన్నరుం డంత శ్రీకృష్ణుఁ డున్ననగరి, సరసఁ గన్నియరాణివాసమున నమరు
కేళివనిలోన నవరత్నకీలితంపు, బవిరిడాకులచిన్నియుప్పరిగలోన. 127

తే. తెలివసెలవంకబొమలును మెఱుఁగువాఁడి, చూపులును జూచి తనచేతిసూటి రోసి
యస్త్రసన్న్యాస మొనరించినట్టిసుమశ, రాసనుం డనఁ జెలిమీఁదియాస నుండె. 128

క. అందుండి మనసులోన ము,కుందుం డీగతి నొనర్చుకుశలత కతఁ డా
నందమునఁ బొందుచుండఁగఁ, గొందఱు గారాబుచెలులు గొల్వఁగ నంతన్. 129

ఉ. చందురకావిపావడ సాళిరుచుల్ సరిగంచుఁ జీర పైఁ
జిందులు ద్రొక్క వేణికటిసీమపయి న్నటియింప జాళువా
యందెలు మ్రోయ జంటిలికంటె చనుంగవ పిక్కటిల్లఁగాఁ
జందనగంధి వచ్చె రభసమ్మున నమ్మునిరాజుసేవకున్. 130

ఉ. వచ్చిన దానిఁ గాంచి తలవంచి జపంబు నెపంబు వెట్టి వి
వ్వచ్చుఁ డొకింతసేపు తనవంకఁ గనుంగొనకున్న మెల్ల నే
యచ్చటు నిల్చి నిల్చి వినయంబునఁ జేరి కుచంబు లొరగా
హెచ్చినభక్తి మ్రొక్కి యనియెం జెలి యంజలిఁ జేసి యింపుగన్. 131

ఆ. ఓమహానుభావ యేమి గావలె దేవ, పూజ కిపుడు పత్త్రపుష్పఫలజ
లాదికములు దెత్తునా యనవుడు నట్ల, నేఁడు మనుచు నతఁడు సేయి సూప. 132

సీ. తనయరుణాధరంబునకు నీడివి యన్నరమణ నేఱిచి పల్లవములు గొన్ని
తనతనుసౌరభంబునకు జోడివి యన్నచందాన వెదకి పుష్పములు గొన్ని
తనమధురాలాపమునకు సాటివి యన్నసరిని నారసి నెయ్యఁబండ్లు గొన్ని
తనలేనగవుతేటలను బాటి యివి యన్నపోల్కి దేఱిచి హిమాంబువులు గొన్ని

తే. పత్త్రపుటికావిభూషలపాత్త్రికలను, దెచ్చి వినయంబుతోడ నందిచ్చె నపుడు
పసిఁడిగాజులమిసమిసల్ పైకిఁ బొలయ, జకితబాలమృగీచకచకితనయన. 133

ఉ. గొంటుని ప్రేమ మేను పులకించెఁ గిరీటికిఁ బూలసంగి వా
ల్గంటి గిఱుక్కునం దిరుగఁ గమ్మని కస్తురితావి గ్రమ్ముకో
గింటెపుగబ్బిగుబ్బలజిగిన్ వెలిఁజిమ్ముకొ నూరిగిల్లుప
య్యంటచెఱం గొకింత దనయంగముపై నటు సోఁకి నంతటన్. 134

క. చేసె జప మతఁడు గడువి, శ్వాసము చెలిచూపుబేడిసలపై నిగుడన్
జేసినయది జపమున్ మఱి, వేసినయది గాల మనుట వృథగా కుండన్. 135

తే. భామ మోమున వ్రేలురూపంబుఁ జూచి, ముదితయొడఁ బాయకుండెడుమూర్తిఁ దలఁచి
రమణి మైనగ మైనవిగ్రహము గాంచి, పొఁవుమని వేఁడుకొను దేవపూజవేళ. 136

తే. వినతిఁ జేసిన భిక్ష గావింపుఁ డనిన, మాఱు వడ్డింప నివి దెత్తుమా యటన్న
బల్కు నారాయణా యనుభాషణంబె, యల నియోగులకు సన్న్యాసిగతి నతంబు. 137

క. భయభక్తుల నిటు లాకృత, కయతిగ్రామణికిఁ గన్యకామణి శుశ్రూ
ష యొనర్చుచుఁ గొన్నాళ్లుం, డి యొకానొకనాఁడు సనము వొంచములోనన్. 138

ఉ. వాసవిరూపచిహ్నములవార్తలు మున్ విని యుండినదుం గదా
యాసొబగెల్ల నేఁడు గన నయ్యెను వీరలయందు నైన ప
న్న్యాస్యసమసంగతం బగుమహోనునుమారుఁడు రామనూరుఁ డీ
గాసికి నోర్చునే కలరె కా నటతి మానిసిఁ బోల మానుసుల్. 139

క. అని సంశయ మొకయించుక, గొనుచు లే కెప్పటిపగిదిన యుచితసత్కారం
బనువుగ నతనికిఁ బూజన, మొనరించుచు నుండె నంతికోద్యానమునన్. 140

సీ. కరము సాఁచి నవాంబుకలశ మీవిడివడ్డ కుంకుమాంకపుముస్తుఁ జంక మెఱుపు
ననలుదేఁ బోఁ గాళ్లఁ బెనఁగు నంచ నవల్సఁ జూచు జంకెనవాఁడిచూపు బెళ్కు
క్రూరెమ్మ వంచుచోఁ జాఱుపయ్యంట దాఁగిలిమూఁతలాడు గుబ్బలబెడంగు
పొలఁతి కాయో పండో పోయినపని యన్నఁ బలుకమాటను నవ్వుసొలపుఁదేట
తే. మఱియు మఱియును జూడనే మనసువాఱె, వారిజముఖ లంతులఁ దేఁగ బనుచుఁ
దోలుకటివి చాల వని యూవఘూలంగాను. స ... వచ్చు విప్వచ్చునేమి మింక.

తే. తెమ్ము బంగారుకుండ జలమ్ము లనుచు, తెమ్ము లపమాన మంచిసుమమ్ము లనుచుఁ
దెమ్ము బాగైనకొమ్మఫలమ్ము లనుచు, మించుఁబోఁడిని నేరుపు మించఁ బలుకు. 142

క. యిమ్మైదవలె నున్నది యిటు, రమ్మని కొఱకొప్పు నివిరి భ్రమసితిఁ దరుణీ
కమ్మవిరినల్లగలు వని, క్రమ్మఱ మఱుపెట్టుగుట్టు గన రాకుండన్. 143

క. నిద్దంపుమేఁపసొమ్ములు, దిద్దినకస్తూరిబొట్టు దిగవల్వలు నై జిల్లీ
ప్రొద్దోకసింగారముతో, ముద్దియ చనుదేర మిగుల మోహాతురుఁడై. 144

చ. బలిమిని బట్టఁగాఁ దివురుఁ బట్టిన నొప్పక యిట్టు లున్నచోఁ
బలువు రెఱింగిరేని నగుఁ బాటని కొంకుఁ గలం బెఱుంగకే
కలయఁగఁ జూచుటల్ తగవు గాదని తెంపున నతండు కాంక్ష నై
చ్చెలుల నొకింత పాసి తనచెంత మెలంగుచు నున్న వేళలన్. 145

చ. అట జగదేకసుందరికి నై యతివేషముఁ బూని వచ్చినాఁ
డఁట తనచేయుభాగ్యమున నప్పువు బోణియె కొంత సేవ సే
యుంట కని వచ్చియుండు నఁట యొక్కొకపట్టున నొంటిపాటు గా
నఁట యతఁ డెప్పు డెప్పు డను టబ్బురమే మదిఁ దలంచుచున్. 146

ఉ. సుందరి రానిచో నెదురు సూచుచు నుండను బట్టి వచ్చుచో
నిందునిభాస్యచక్కఁదనమే కని చొక్కుచు నుండఁ బట్టె నీ
సందడిచేతనే యరుగఁబాఱెను బ్రొద్దిఁక వేళ యెప్పుడో
సాంద జపంబు నర్చనలు సల్పుట కాకపటుత్రిదండికిన్. 147

తే. వెలఁది కెమ్మోవిఁ గని జపావృత్తి మఱచెఁ
దరుణి లేఁగౌను గని హరిస్మరణ మఱచెఁ
గడమ యన నేల వేస మొక్కటియ తక్క
మఱచె నన్నియు నాకృత్రిమత్రిదండి. 148

మ. ఒడ లుప్పొంగు నొయారిఁ జూడ జపరాలార్ద్రక్ మెలంగన్ గగు
ర్పొడుచున్ ముద్దులగుమ్మ గంధకుసుమంబుల్ చేతి కందిచ్చునె
ప్పుడు వ్యాపారము లన్నియున్ మఱచు నప్పూఁబోణి రాకుండినన్
గడెసే పొక్కమహాయుగంబుకరణిన్ గన్పట్టు రాచూలికిన్. 149

క. ఆనందబాష్పములచే, నాని వధూదర్శనభావనాంబువులఁ దనలోఁ
దాన తలపోయువానికి, స్నానం బేమిటికి వేఱె జప మేమిటికిన్. 150

క. ఈరీతి నుండి నొకనాఁ, డారాజకుమారి యతని కాహార మిడన్
జేరి తదారామంబునఁ, గోరిమి నెచ్చెలులు వెంటఁ గొని తేరంగన్. 151

క. వెస లలనామణి బంగరు, వెసలల దొంతరలు డించి వినయము మది కిం
పొసఁగఁగఁ గంకణరవములు, పొసఁగఁగ నారసి రసాన్నములు వడ్డింపన్. 152

చ. చిలుకలకొల్కి వే యొకమచేముడి గొల్పెసుబాఱుకొప్పు నిం
పులు దులకింపు చుంబిభుజమూలరుచుల్ జిలుఁగుంబయంటలోఁ
గులుకుమిటారిగబ్బిచనుగుబ్బలుఁ జూచుటె కాని క్రీడిక
ర్మిలి మఱి లేదు భోజనముమీఁది యపేక్ష యొకించుకేనియున్. 153

తే. రమణి యొయ్యారములపైఁ బరాకు చేసఁ
జవి యెఱుంగఁడు వడ్డించునవి యెఱుఁగఁడు
భోజనము నేసి లేచె నారాజసుతుఁడు
తృప్తి యేరీతి నుండెనో తెలియరాదు. 154

క. అపు డతిరయమునఁ బన్నీ, రపరంజిపసిండిగిండియందుం గొని తాఁ
జలజాక్షి తెచ్చి యొసఁగం, గపటపుసన్న్యాసి ధౌతకరపంకజుఁడై. 155

క. నిగనిగనిచంద్రకాంతపు, జగతిపయిం గూరుచుండ జవ్వని వెనుకన్
బగడపుఁగంబముఁ జాటున, మొగ మించుక గానిపింప మురువు వటింపన్. 156

శా. కంగుల్ దీరినపైఠిణీయవిక చన్గట్టంటి రాణింపఁగా
జెంగల్వల్ సెలకొప్పునందు నొకపై చెంతం గుబాళింపఁగా
బంగారందియ ముక్కునం గమిచి పైపై నంచ యల్లింపఁగా
సింగారం బగుముద్దుఁజెల్వ తనకున్ జేదోయి వాదోయఁగాన్. 157

తే. ఏకతంబున వసియించి యిట్టులుండ
మదనమదనాగవలమానమానసాం బు
రుహుఁడు పురుహూతసుతుఁడు సేరుపునఁ బలికె
నాచకోరాక్షిఁ గ్రేఁగంటఁ జూచి యపుడు. 158

తే. చెలువ నిను రాజకీరంబు చెట్టవట్టె, గలికి నిను రాజహంసంబు కాలుద్రొక్కె
మంచిశకునంబు లివిగొ నామాటఁ జూడు, కన్నెయాలోనఁ బెండ్లిగాఁగలదు నీకు.

క. అనవుడు లజ్జావనతా, ననతామరస యయి వీరు నాఁగ మహాత్ముల్
తనసేసినసేవకుఁగా, మన మలరి వచించి రుచుచు మది నుత్సుకయై. 160

తే. కురులు కెంపులబొగడల సరయ దువ్వి
నిక్కఁజనుగుబ్బలఁ బయంట చక్కఁ జేర్చి
పలికెఁ గలకంఠి మోమునఁ దెలివి దొలుక
ముత్తియపుముంగఱ యొకింత మోవిఁ గదియ. 161

మ. అవుఁగా మీ రిట మున్ను గన్గొనినచాయ ల్లేవుగా నాఁటనుం
డి విశేషంబులు గొన్ని మిమ్ము నడుగన్ వేడ్కయ్యెడు న్నాకు నె
య్యవి గన్గొంటిరి పుణ్యభూములట రాజ్యంబుల్ మనోజ్ఞంబు లె
య్యవి యేయేపురముల్ కనంబడియె మీ కంటింట మార్గంబునన్. 162

క. మీ రింద్రప్రస్థముఁ గని, యా రాజ సభాసదుల సునాగా సుఖులై
నారంభము నొకచోఁ, జన్నారా వీరాగ్రణ్య సరసుఁ గలుఁగనరా. 163

సీ. ఎగుబుజంబులవాఁడు మృగరాజమధ్యంబు పుడికిపుచ్చకొను సన్నపుమువాఁడు
సెలవెండ్రుకలవాఁడు నీలంపుసికరంపు మెఱుఁగుఁజామనచాయ మేనివాఁడు
గొప్పకన్నులవాఁడు కోదండగుణకిణాంకము లైనముంజేతు లమరువాఁడు
బవిరిగడ్డమువాఁడు పన్నిదం బిడి డాఁగవచ్చు నందపువెన్నుమచ్చవాఁడు
తే. గరగరనివాఁడు నవ్వుమొగంబువాఁడు, చూడఁ గలవాఁడు మేలైనసొబగువాఁడు
వాని మేనత్తకొడుకు గావలయు నాకు, నర్జునుండు పరాక్రమోపార్జునుండు. 164

క. తద వారొ భూప్రదక్షిణ, మదరింపఁగఁ బోయి యామహామహులు సగం
బడి పుణ్యస్థలముల కన్నఁడు మీ రందందు నరుగ నరుఁ గానరు గా. 165

క. అన విని సమస్తభూములు, గనినారము తీర్థయాత్ర గావించుకొరకన్
కనుఁగొనినారము సంక్రందననందను ననిన మది మోదం బెన్నొందన్. 166

ఉ. ఎచ్చటఁ గంటిరో విజయు నెక్కడ నెక్కడ మాకు రాఁడుగా
యిచ్చటి కంచుఁ గోరికలు సిరికలెత్త రసోక్తిఁ బల్కఁగా
నొచ్చెము లేనిబిర మెద నూరఁగ నూఱఁగ సాగ వెంటనే
వచ్చనివింటివాఁ డపుడు పైఁదలిపైఁ దలిరాకుఁగైదువుల్. 167

ఉ. కోమలి యీగతి న్మదిఁ దగుల్పడఁ బల్కిన నవ్వి నిర్జర
గ్రామణిసూను మీ రిచటఁ గంటిరొ యంటివి కన్నమాత్రమే
యే మని చెప్పవచ్చు నొకయించుక భేదము లేక యీయనే
శ్రీ మయి యున్నవారమునుమీ యికచాంబుజపత్త్రలోచనా. 168

ఆ. తీర్థములను గ్రుంకి దేవతాసేవలు, సేసికొనుచుఁ బెక్కువాసరములు
గూండి యతఁడు మేము గోకర్ణమునయందు, నుంటి మసిన మచ్చెకంటి యలరు.

క. ఎక్కడి గోకర్ణం బన, నిక్కడి కది యెంతదూర మింతకు నతఁడే
చక్కటికి వచ్చునో లే, కక్కడనే యుండునొ యవలి కరుగునొ చెప్పుఁడా. 170

క. అని రా పవన మాటల, ననురాగము తేటపడఁగ నాడెడుమాటల్
విని చేసేరాయముచుఁడు, వనజేక్షణం గనియె నిల్పు నడ్డికిఁ బాఱన్. 171

క. పెమారు గ్రుచ్చి గ్రుచ్చి చెప్పు, డే మీ వడిగిదెవు మన సొకించుక నీ కా
భూమీశుమీఁద గలదో, తామరసనేత్రి నాకు దాఁపక చెప్పుమా. 172

ఉ. అక్కఱతోడ సుందనమునం దిటు వేఁడెదు గాన నెంతయున్
నిక్కము గాఁగఁ దెల్పెఁ దగ నీ కిటు లైన సురేంద్రసూతి యా
చిక్కిన నున్నవాఁ డనుచుఁ జెల్వినతోడనె మాటలాడకే
యెక్కడఁ బోదువో యని యెకించుక సంశయ మయ్యెడుం జెలీ. 173

క. ఆకపటి యతివేషముఁ, జేకొని యున్నాఁడు సకుఁ జెంతకు యెన్నా
ళ్లో కలదు వచ్చి యుండకు, సకీలక మించు లైన నీ నెఱుఁగవుగా. 174

క. నీకై తపముఁ జేసెద, నీకై వడి దాఁక నేల యే నర్జునుఁడన్
లోకోత్తరశుభలగ్నం, బో కోమలి నేను గోర్కు లాడఁగూర్చెఁగదే. 175

ఉ. నా విని యావిసీలకచ నవ్వుమొగం బటు గొంత వంచి యొం
తే వెఱ నిప్డెఱన్ మునిఁగి యీతనిఁ బార్థునిఁగా నొకింత మున్
భావమునం దలంచియును నమ్మక యమ్మక చెల్ల యూరకే
రేక లావచ్చు మంటి నని సిగ్గున దిగ్గున లేచి పోవఁగన్. 176

తే. ఏల పోయెదు నిలు నిలు బాల యనుచుఁ
జిఱునగవు నెమ్మొగంబునఁ జెంగలింపఁ
దమకమున లేచి మరులేచి తత్కరాంబు
జం బొడిసి పట్టెఁ జే సాఁచి సవ్యసాచి. 177

క. పట్టినమాత్రన దేవకి, పట్టికరాబ్జము లలాటపట్టిక చెమటల్
పెట్టె గగుర్పొడిచెం జను, కట్టోకయు సుమంత వీడెఁ గట్టుంగొంగున్. 178

క. మరుఁ డపుడు జేసితూపులు, ధరియించిన నేమి చెప్పఁ దరుణి న్నరునిన్
సరిగోలలఁ బడ జేసెన్, గారవంక రొాదల్ చెలంగఁ గ్రన్ననఁ గంటన్. 179

క. ఆరీతిం జేపట్టి వ, రారోహన్ వేనిమాటికై రాఁ దిగుచన్
దూరము వెస నరుగక యె, య్యారముగా నమ్రవదన యై యుండంగన్. 180

క. ఏమును చూచి యెఱుఁగ నిను, నీమును ననుఁ జూచి యెఱుఁగ వీవును నిపుడే
ప్రేమలు వినుకలి నేపై, పై మన కిర్వురకుఁ బర్వెఁ బర్వేందుముఖీ. 181

ఉ. శారికహారికంకణము సద్దున కంటుట గాదు కేలుమం
జీరఝళంఝళధ్వనికిఁ జేరుట గాదు పదంబు లంచవా
గ్ధోరణిమాధురీమహిమకున్ శుక మానుట గాదు చెక్కులో
సారసగంధి నాకొఱకు సారెకు వేఁడెదుగాదె లన్నియున్. 182

క. చిలుకలకొలికి కదె నాతోఁ, బలుకంగాఁ గొంత సిగ్గుపడియెదు ముందే
పిలుకా నీతో నైనను, బలుకంగా రాదె పలుకు బంగారంటవే. 183

మ. రతికిన్ భారతికిన్ వినోదకథలం బ్రాగల్భ్యముల్ జూపి యా
శ్రుతులం గుఱించి మాటవాసిఁ గను పెద్దల్ గారె మీవారలా
చతురత్వంబిట గొంత గానఁబడ దీచంద్రాననన్ గాంచి నన్
బ్రతికింపం గదె ముద్దుఁగీరమ సుధాబంధూభపద్గరమా. 184

ఉ. చంపకగంధి మోవి సరసం బగుబింబ మటంచు పట్టితే
లింపు తెలుంగుతోఁ దమి దలిర్పఁగఁ బల్కనఁ జెక్కుఁగెంటి ని
న్నింపున ముద్దుపెట్టుకొని యెన్నఁడు మన్నన సేయ నున్నదో
పెంపుమిగుల్క నిన్ను దనిపింతుఁ జుమీ చెలి నన్ను నేలినన్. 185

క. అని కేళీశుకముఁ బలికిన, మన మలరం గలికి పలికె మాటలతియ్యం
దన మింతంత యనఁ గూడని, తనయధరసుధాసమగ్రతం దెలుపంగన్. 186

తే. మీరలా యిది మీయంతవారలకును, బెద్ద లున్నారె యొకగి వారె పెండ్లి సేయఁ
గలరు వేగిరపాటింత వల దటంచు, విన్నపము సేయరాదె యో చిన్నిచిలుక. 187

తే. అని యుచితరీతి వెలయఁగ నాడుసాటి, రసికముద్రకు మిగులమానసము గరఁగ
పైపయిం బ్రేమ యగ్గలం బై పెరుంగ, నవ్వధూటి నొడంబడ ననుఁ గిరీటి. 188

క. మీవా రెఱుఁగుట యెన్నఁడు, గావించుట యెన్నఁ డింకఁ గళ్యాణంబుల్
నీ వేల జంపు నడపెదు, రావే మారాడ కింక రాకేందుముఖీ. 189

సీ. నన్ను గంధర్వవిధానను బెండ్లి యాడవే నీ కేల పడియెదే చిగురుఁబోణి
కలిఁ దేర్చి మదనసామ్రాజ్య మేలింపవే తల యేల వంచెదే జలజగంధి
వలులు వచ్చెదరు నాతలఁపు లీడేర్పవే తడ వేల చేసెదే ధవళనయన
మది నిచ్చగించి నామనవి యాలింపవే కద కేల వోయెదే కంబుకంఠి
తే. మనసు దాఁపంగ నేటికే యనుపమాంగి, చలము సాధింప నేటికే చంద్రవదన
మాఱుమా టాడ నేటికే మధురవాణి, చింత సేయంగ నేటికే దంతిగమన. 190

క. గబ్బిమరుం డోలి వెఱుఁగక, గొబ్బునఁ బైఁ బడెను నీవుఁ గూడని నార్తిల్
సుబ్బినఁ గార్యం బెక్కుడఁ, దబ్బిబ్బౌ గాక పూర్వతనువిబ్బోకా. 191

క. మీఁదన్ వియోగసాగర, మీఁదన్ గలవా లతాంగి యే మెఱుఁగ వయో
యీఁదా దన్నను మదనుఁడు, కోఁదా డనువాఁడు బిగువు కొనసాగునొకో. 192

క. ఏలే యాలేఖ్యాకృతి, యేలే ప్రాలేయకరముఖీ చూడ వయో
యేలే శైలేయస్తని, యేలే బాలేందునిటల యే లాఁతినటే. 193

సీ. ఆహార మింపౌకుచాగ్రమానక యున్న నాహార మింపుగాఁ దబ్జవదన
చెఱకుఁబా లొడవుపాలెఱ యొసిచోఁ గంతుచెఱకుఁ బాలౌదునే చిగురుఁబోణి
కళలు దేరదు నెమ్మొగంబు ముద్దాడ కున్నఁ గళలు దేరవు సుమీ కంబుకంఠి
వలపోసి దురమున నలరింప కున్న నవ్వల రే నిదురాదు కలువకంటి
తే. కోఁడు గాదు గదే ప్రేమ కను నాకు, నాటి యున్నది యెదఁ జిన్నవాఁటునుండి
యిటుల నేకాంతసమయ మెన్నఁటికి దొరకు, నేల తప్పించుకొనియెదవే లతాంగి.

మ. అని బాహాపరిరంభసంభ్రమరసాయత్తైకచిత్తంబునన్
దను వీక్షింప నెఱింగి యందియలమ్రోఁతల్ గేకినుల్ రా సఖీ
జను లేతెంచి రటంచు వే మొఱఁగి హస్తంబున్ విడం జేసి నే
ర్పునఁ దప్పించుక పోవ భూవరుఁ డనుం బూఁబోణికిం గ్రమ్మఱన్. 195

క. కలహంస కేకిశుకములు, పిలపిల నేతేర నీవు పెంచిన వనిగా
కలఁచెదవు మరుఁడు పైఁ గా, వలెఁ బెట్టిన దెఱఁగి తిరుగు వనజాతముఖీ. 196

క. వెలిదమ్మికలు వకోలఁకుల, యెలదెమ్మెర లోలయ వాని కెగఁ బోయుచు నో
చెలి యా మ్మని విరహులకుం, గలచిమ్ము ఘటించుఁ దుమ్మెదలది మ్మిచటన్. 197

సీ. కలకంఠి నీకటాక్షము గల్గ నిన్నాళ్లు మరుశిలీముఖముల సరకు సేయ
నలివేణి నీయాభిముఖ్యము గల్గ నిన్నాళ్లు చందమామ నొకింత సద్దు సేయ
రమణి నీప్రియవచనము గల్గ నిన్నాళ్లు కలికి రాచిలుక లక్ష్యంబు సేయఁ
గోమ నీకరావలంబము గల్గ నిన్నాళ్లు లేమావిచిగురాకు లెక్కసేయఁ
తే. జూడక మొగంబు ద్రిప్పి మాటాడ కిపుడు, చేసెగిచి పట్టుక పరాకు చేసినపుడె
యేమి పట్టునొ కైలాట మింకమీఁద, నకట దయ లేక విడనాడఁ దగునె నీకు.

క. మొక మెఱుక గలదు గదవే, మకరాంకుని యనుఁగుమేనమామను నీవుం
దీనమకలు సేయ నల నను, మకటా మేలగుట కేఁగునప్పుడైన వెలీ. 199

వ. అని యనేకప్రకారంబులం దనమనోరాగంబు తేటపడం బలికిన చెలుల నఱయు
నెపంబునం బరాకు చేసికొని నిలువెడుగు క్రమ్మిన నెమ్మొగంబు మకరందబిందు
కందళితారవిందంబు చందంబునం దనర నరవిందకుచ్చిళ్ళ నత్తి చెక్కుచు నొక్కింత
జాఱుపయ్యెంటఁ జక్కం జేర్చుచు నొక్కింత సడలువేనలి నలవరించుచుఁ గొండొక
చెదరు పాపటఁ గుదురుకొల్పుచుఁ జక్కనవిల్తుం డెక్కెక్కె వెన్నాడునోయను
భయంబునం బోలె నించుకించుక తిరిగి చూచుచు నయగారి హంసంబుల పై వెగటునం
బోలెఁ దలంచుచు నెయ్యెళవ్వ సకియులను జేసన్నుని రాచిల్కకుఁ బ్రియంబు
సెప్పుచు మగచేటి యంటియుండు ప్రసూనాలకయొక్క నరవిరిబాగుతో సోఁకినప్పు
రంపుటనంటుల నంటు ద్రాక్షపందిరుల చెరువులఁ జూదేని కాలువలు దాఁటి తెంగలుగ
బావులదగ్గఱ కుంకుమపేటి గోళ్ళు తీరోరపట్టి నట్టివేళ్ల చప్పరంబులపైన ప్రీడాభరం
బిడిచికొని పోవ నిర్విఘ్నంబున. 200

క. ఆఘనునిఁ బాసి మందీ, రాగోపము మెఱయు నాగనంగనపురికిన్
వేఘనజఘనతళుక్కున, మేఘము నెడఁబాసి పోవుమెఱుపో యనఁగన్. 201

క. ఎటువంటి నేస్తరి నిశా, విటునెల్లెఁడు నడుము నిల్చి వెడసిగ్గిడి చి
నటు చూచి యిటు నిటు చూపటుఁ, బటురయమున నేగె నాసుభద్రార్జునులన్. 202

తే. కోపమగువారి బెదరించి కూర్పఁ జేర్చుఁ, గూడిమనువారిఁ దమి గొల్పి కూర్పఁ జేర్చుఁ
గొమ్ములకు మగలకుఁ బెండ్లి కూర్పఁ జేర్చు, జగతి నింకేటి యుండగా కంబరారి. 203

## ఆశ్వాసాంతము.

శా. దాక్షిణ్యాకరమూర్తి షోడశమహాదానాదిపుణ్యక్రియా
దాక్షా యాత్రి తదీనరక్షణకళా ధౌరంధరీసత్కృపా
వీక్షా శాశ్వతకీర్తివైభవరమాభృచ్చోళసింహాసనా
ధ్యక్షా దుర్దమరాట్కిరీటదళసైకాక్షేయకాక్షేయకా. 204

క. కలహారంభణకౌతూ, హలపులకితభుజపరాక్రమార్జితనానా
జలదుర్గవనీదుర్గ, స్థలదుర్గాహార్య దుర్గసామ్రాజ్యనిధీ. 205

భుజంగప్రయాతము. అరాతిక్ష్మాభృద్భిదాంచత్కృపాణా
నరాధీశ్వరాకారనాళీకబాణా
స్థిరానందనారామసేవాధురీణా
విరాజచ్చతుష్షష్టివిద్యాధురీణా. 206

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధప్రసిద్ధసారస్వతసుధాసారజనిత యశోలతాంకూర వేమకూర లక్ష్మణామాత్యతనయ వినయధురీణ సకలకళాప్రవీణాచ్యుతేంద్ర రఘునాథభూపాలదత్తహస్తముక్తాకటకవిరాజమాన వేంకటకవిరాజప్రణీతం బయినవిజయవిలాసం బను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

---

శ్రీ.

# విజయవిలాసము

## తృతీయాశ్వాసము.

శ్రీధుర్యశౌర్యధైర్య
క్ష్మాధరమూర్ధన్య యాదిగర్భేశ్వర వి
ద్యాదికవితరణదీక్షా
రాధాసుత యచ్యుతేంద్రరఘునాథనృపా. 1

తే. అవధరింపు కథాకర్ణనాతిహేల, హర్షులైనట్టిదివ్యమహర్షులకును
తతసమస్తపురాణకథాశతాంగ, సూతుఁడై విలసిల్లెడుసూతుఁ డనియె. 2

క. ఆరీతి నంతిపురమున, నారీతిలకము సఖీజనంబులు గొలువం
జేరినపిమ్మట మదిలోఁ, గూరినపిమ్మట విరాళిఁ గొని నరుఁ గుండెన్. 3

తే. కృష్ణననుమతి రుక్మిణీకీరవాణి, వచ్చి భోజన మిడఁ దల వంచి యగ్ర
లంబయినచింత వలసియొల్లమి నతండు, సొగటులను బోయి కసిగాటులుగ భుజించె.

తే. మునుపు సైఁపదు సంతోషమున భుజింప, వెనుక సైఁపదు చింతచేతను భుజింప
బాలకడ నున్నయపు డెడఁబాసినపుడు, నొక్కతీ రయ్యె భరతవంశోత్తమునకు. 5

ఉ. ఎక్కడఁ జప్పుడైనఁ దరలేక్షణ వచ్చె నటంచు లేచు నే
దిక్కున నల్కుడైన సుదతీమణిపల్కని యాలకించు నే
చక్కిఁ దళుక్కుమన్న నలజవ్వని మైసిరి యంచుఁ జూచు న
మ్మక్క కిరీటి మోహసముదగ్రత నేమనవచ్చు నయ్యెడన్. 6

ఉ. చక్కెరకెంపుమోవిఁ గని సారెకుఁ జిల్కమొగంబు వేఁడఁగాఁ
నొక్కపుఁజల్వకప్పుజడఁ జూచి మయూరము లెల్ల సాఁపఁగాఁ
జక్కనితమ్మిపూవడుగుజాడలఁ గన్గొని రాజహంసముల్
త్రొక్కుడుపాటు చెందఁగ వధూమణి వచ్చుట లెంచు నెమ్మదిన్. 7

తే. మారుతమ్ములవాఁడికి మలయకూట, మారుతమ్ములవేఁడికి మట్టుమీఱు
చంద్రకిరణమ్ములకు శుకశారికాళి, చంద్రకిరణమ్ములకుఁ జాల జలదరించు. 8

చ. విరహిణులం గలంపఁ గలవీరులు వీ రని తమ్ముఁ జేర న
య్యురుకుచవాలుఁజూపులకు నోడుట నంకము కాఁగ మీనముల్

హారిణమునట్లనే తమశరాంశులు నోడెనొ కాక బాలికల్
గరఁపఁగ రాదె యేల ననుఁ గ్రాఁచెద రీమకరైణలాంఛనుల్. 9

క. ఇన్నాళ్లు సేవ సేయుచు, నున్నది యుం బోయె నేఁడయో కౌఁగిలి యి
మ్మన్నంతఁ జదువఁ బెట్టఁగ, నున్న మతియుఁ బోయె ననుటవో నిజ మయ్యెన్.

తే. అంతిపురమున కరుగుచో నింతి తిరిగి, యోరగాఁ జూచునపుడు శృంగారరస మ
పారముగ నుబ్బ జాలెత్తె గౌర దాని, చలమనోహరలోచనాంచలము చెలమ. 11

సీ. అర్జునుం డను నేనె యని తెల్పినంతనే మిట్టిమీఁదై పడె మెలఁతచూపు
గాంధర్వమునఁ బెండ్లి కమ్మనునంతనే పచ్చకప్పుర మయ్యె భామపలుకు
బలిమిమైఁ బట్టంగఁ దలకొనునంతనే యొకబండి కల్లయ్యె నువిదపిఱుఁదు
సొలపుఁబయ్యెదఁ దేఱి చూతు నన్నంతనే పచ్చపూసాయెఁబో పడఁతియూరు

తే. [illegible] వివరించి నే నేల జేల నైతిఁ, గోర్కి యెఱిఁగించి నే నేల గోల నైతి
బలిమిఁ జైఁ బడి నే నేల బయటఁ బడితి, బత్తి గనిపించి నే నేల పలుచ నైతి. 12

సీ. తెలివ కస్తురి చుక్క దీర్చి వచ్చినటెక్కు గీఱు నామము నాటితీరు గేరుఁ
దన్వంగి సరిపంచుఁ దాల్చి వచ్చినఠీవి వన్నె గట్టిన నాఁటిచెన్నుఁ దన్ను
వాల్గంటి కీల్గంటు వైచి వచ్చినచెల్వు జడ యల్లుకొను నాఁటిసవురు జౌరు
నొయ్యారి మెఱుఁగుసొమ్మూని వచ్చినసొంపు మణిభూష లిడు నాఁటిమట్టుఁ దిట్టు

తే. నాతిరాయంచగుమి గూడి ననుచుమురువు
చెలులు గొల్వంగ నను నాఁటి సొలపు నలఁపుఁ
జక్కఁదనముల ప్రోవైన చంద్రముఖికి
నిచ్చలపురూపు లెన్నైన నింపు నింపు. 13

ఉ. మిక్కిలి తేఱిచూడ మిఱుమిట్టులు గొల్పఁ జరించునప్పు డ
మ్మక్క దళుక్కునన్ మెఱసినట్లగు నే మన వచ్చు నద్దిరా
చొక్కపుఁబైఁడిబొమ్మ యనుచున్ జను లాడిన నాడి రింతెకా
కెక్కడిదోయి పో యలమృగేక్షణమేనికి నక్కడానికిన్. 14

ఉ. చిత్తజుఁ డగ్గి తూపుమొనచేసిన జేయఁగ నిమ్ము పైధ్వజం
బెత్తిన నెత్తనిమ్ము వచియించెనఁ గల్గినమాట గట్టిగా
నత్తరళాయతేక్షణకటాక్షవిలాసరసప్రవాహముల్
కుత్తుకబంటి తామరలకుం దలమున్కలు గండుమీలకున్. 15

క. అని తాల్మిఁ బాయు సేవకు, నని యెప్పటివలెనె తిరిగి యరుదేర దొకో
యని యూన సేయుం వచ్చిన, నన్నుతోదరి నింక విడువ నని తలపోయున్. 16

సీ. విరహాగ్ని కోర్వక విధి దూఱుకొనెడు తాఁ దపసివేషం బేల తాల్చినాఁడు
కదలేనిసెకలఁ గందెడుఘనోదయవేళఁ దెలిసియుఁ దా నేల వలచినాఁడు
శుకశారికార్భటులకుఁ దల్లడిలెడుఁ దా నుపవనంబున నేల యుండినాఁడు
కరగతస్వము పోవుకరణిఁ జింతిలెడుఁ దా వెలఁది నేటికిఁ బట్టి విడిచినాఁడు;

తే. నేరముల నెంచెద మటన్న నేరికైనఁ, గలవు పరికించి చూడ నందులకు నేమి
యంగసాంగత్యపారవశ్యమునఁ గాక, యెఱిఁగి యుండిన నతఁడు చేయేల విడుచు.

తే. ఉనికి శృంగారవన మఁట యొంటిఁ దగిలె
నఁట విరహి యంట యెంత సేయఁడు కిరీటి
నసమశరుఁ డింకఁ దనవైరి యగులలాట
లోచనుని గెల్చె నని దయఁ గాచెఁ గాక. 18

క. ఇటు లాతఁ డుండఁగా న, క్కుటిలాలక యంత నచటఁ గుసుమశరార్తిన్
బెటిలిపడి పాన్పుపై న, ట్టిటు వడి తనలోనఁ దానె యేకాంతమునన్. 19

క. ఏఁ గోరినచెలువుఁడె నను, దాఁ గానరె నంచు వచ్చి దగ్గఱి వేఁడం
గౌఁగిలి యీ కిట వచ్చితి, నౌఁ గాదని పెనఁగె యెంత యవివేక మహో. 20

ఉ. దిగ్గున లేచి నన్నతఁ డతిప్రమదంబునఁ జందమామతో
నిగ్గుటరంగుమీఁదికయి నెమ్మిఁ గరాబ్జము వట్టి యీడ్చినన్
బిగ్గఁ గవుంగిలించి సుఖసేరధిఁ దేలఁగ నీక నా కహో
సిగ్గను పేర వెంటఁ బడఁ జెల్లు నొకో ప్రతిబంధ మయ్యెడన్. 21

క. తొల్లిటివలె సేవకుఁ బోఁ, జెల్లునె మావారు పెండ్లి సేసెద రిదిగో
చెల్లెఁ దమ కంచుఁ బలికిరి, చెల్లిద మగుఁ గాదె తిరిగి యేఁ బై కొన్నన్. 22

సీ. ననుఁ దా వలచిపడ్డనలకుపల్ దీరంగఁ గైసేయ నెన్నఁడు గలుగునొక్కొ
పెనఁగి చే విడిపించుకొనిన నేరమి పోవఁ గలన నెన్నఁడు నిల్వఁ గలుగునొక్కొ
ప్రియ మెఱుంగక యడ్డపెట్టుకుందుముకుపోఁ గళ్యాణ మెన్నఁడు గలుగునొక్కొ
మోహతాపము దీఱ మోవిచక్కెరపానకమున నెన్నఁడు దేల్పఁ గలుగునొక్కొ

తే. యొంటి శృంగారవనములో నునిచి వచ్చి, నట్టినెంజిలియొల్ల వో నాన్యపాల
తిలకుఁ జేర్పంగ నెన్నఁడు గలుగునొక్కొ, యీముకవిసినకుచకుంభసీమయందు. 23

క. అని యెంచరానికోర్కులు, మనమునఁ దలపోసి భావమగ్నతచేతం
గనుమూయుఁ గలసినట్టులు, గని నంతస మందుఁ దెలిసి కళవళ మందున్. 24

సీ. ఉదయాద్రి యొరగలి నొరసి మీఁద వెలుంగు జలజారి వేఁడివెన్నెలలు గాయ
మారుకంటసెగ కోర్చి యాఱి తేఱినమారుఁ దలరుఁజిచ్చుటవాఁడిములుకు లేయ

బామకోలలతోడ సాము చేసినగాడ్పు విసపువిత్తై సోఁకి వెగటు చూపఁ
గ్రౌంచాచలముపోటుగంటి దూరినరాజహంసము ల్వడి హాళాహళులు సేయ

తే. వేగుసంతకు వలవంత వేఁగునంత, నంతిపురమున బ్రమదవనాంతరమునఁ
కృష్ణకృష్ణ యటంచు సాకీరవాణి, రామరామా యటంచు నారాజసుతుఁడు. 25

క. చెలులు ప్రసంగవశమ్మున, నలరెం గను విజయభవన మనిన న్నవలా
దెలియ వినుం గలయఁ గనుం, బలుమఱు బా గౌఁ గిరీటిపచ్చ లటన్నన్. 26

క. మనమున నున్నది మొగమునఁ, గనిపించుం గాన గట్టిగా మదిలో న
ర్జునభావ మునికి నపు డ, ర్జునభావము మొగమునందు సుదతికి నిల్చెన్. 27

సీ. పులకించె మే నేమి తలఁచుకొంటివె యంచు మేలంబు పచరించె మిత్రవింద
యిన్నాళ్లవలె మన సిచ్చి మాటాడవే యెందు దృష్టి యని కాళింది దెగడెఁ
జెలి పెండ్లికతఁ జెప్పఁ జెవి యొగ్గి వినవేమి కలదు లే యని గేలి సలిపె భద్ర
వలపువాసన మించెఁ గలికి నీమొగ మంచుఁ ద్రస్తరి నెఱపె సుదంత కొంత

తే. జాంబవతి నవ్వె లక్షణ సరస మాడె, నే లగడు సేసెదరె ముద్దరాలి ననుచుఁ
బలికె రుక్మిణి సత్య కన్గిలిపె నపుడు, చిన్నిమఱఁదలి మోహంపుఁజిన్నె లెఱిఁగి. 28

క. అంగన యిన్నాళ్లును ముని, చెంగటికిం బోటిపాటి సేవలు గావిం
పంగాఁ బోదువు నేఁ డటు, తొంగియుఁ జూడ వతఁ డేమి దోసము సేసెన్. 29

ఉ. అక్కఱఁ జూడ వేటి కల యచ్చిక బుచ్చిక సేయు నంచలం
జెక్కిలిగొట్టి దేమిటికిఁ జేరఁగ వచ్చినముద్దుఁజిల్కలన్
ముక్కుమొగంబుఁ జూడ కటు ముట్టను బొమ్మనె దేల బోట్ల నో
చక్కెరబొమ్మ నీవెగటువాడలఁ జూచిన వింత లయ్యెడున్. 30

ఉ. ఎవ్వనిఁ జూచి మేలుపడితే యరవిందదళాక్షి నీమనం
బెవ్వఁడు సొచ్చెఁ జెప్పఁగదవే మదకోకిలవాణి నిన్న నేఁ
డెవ్వనిచెల్వు నీయెదుట నెన్నఁ గదే వినతాంగి నేనె కా
కెవ్వరు నీకుఁ బ్రాణసమ మేటికి దాఁచెదవే తలోదరీ. 31

ఉ. బాలసమీరణంబు పయిపాటున నించుక సోఁకినం గడుం
దూలుచు నుండెఁ గా నల వినోదపుసుద్దులముద్దుఁజిల్కపై
వ్రాలినఁ గందెఁ గేలు పువువంటిది నీనునుమేను దేగతిం
దాళు నహో వియోగశిఖ దా నెవలోఁ దరిగోఁ దలోదరీ. 32

క. అని వారికి వారందఱు, మనమున దోఁచినటు లాడుమచ్చికమాటల్
విని సిగ్గున నయ్యలజ, ప్వని యూరక యున్న నపుడు వారలలోనన్. 33

ఉ. లెంకఁగ నేలుకోఁ గలదులే మగనిం దగితీపు సేసి మీ
నాంకునిపాద మాన మన మాదట వేఁడిన మాఱు పల్కఁగాఁ
గొంకెడు నంచు మీ రిపుడు గోలని చూడకు రమ్ము నేర్పుఁ బో
చంకలబిడ్డ లూడిపడ సారసలోచన మాటలాడఁగన్. 34

తే. క్రాఁగి యున్నది మిగుల నంగంబు చూడఁ, గలవరించుచు నున్నది కలదొ యేమొ
సోఁకు దల్లసన్న్యాసికే చూపవలయు, భామ నని పల్కె నాసత్యభామ నగుచు.

క. ఈలీల నుండి మన మిటు, మేలము లాడంగ నేమి మిడిమేలమొ యం
చాలో సత్య సుభద్రహి, తాళుల కిసుమంత యూరహస్యముఁ దెల్పెన్. 36

క. గుసగుసలఁ బోయి పలుపుల, కిసమస లని తెలిసి రసికకిసలయపాణుల్
బిసకిసలకుసుమవిసరము, వెసమసలక తెచ్చి శిశిరవిధిలాలస లై. 37

శా. పన్నీటన్ జలకంబు లార్చి చలువల్ పైఁ గట్టఁగా నిచ్చి మే
న న్నిండారఁగఁ జందనం బలఁది విన్నాణంబుగాఁ గప్పురా
న న్నామం బిడి క్రొమ్ముడిన్ విరిసరంబుల్ నించి హారావళుల్
చన్నుంగ్రేవలఁ దార్చి రప్పుడు చెలుల్ చంద్రాస్యకు న్నేర్పునన్. 38

సీ. బోటి మధువ్రతంబులకు దండము వెట్టి మకరంద మధురబింబమునఁ జిల్కఁ
జెలి గంధవహున కంజలిఁ జేసి నెత్తావిపువ్వుగుత్తు లురోజమున నమర్చి
నాళి బిసాహారపాళికిఁ బ్రణమిల్లి నవమృణాళములు బాహువులఁ గూర్చి
సకి గెందలిరుదిం లకు వందన మొనర్చి చిగురుటాకులు పాదయుగళిఁ జేర్చి

తే. సరగ నిటు లందఱును మీప్రసాద మనుచుఁ, బంచసాయకదేవతాబలము చెల్ల
వేఁడికొని తగినట్లు కావించి రపుడు, చంచలాక్షికి శిశిరోపచారవిధులు. 39

తే. కలయఁ బన్నీరు చిలికి శ్రీగంధ మలఁది
విరులు పైఁ దార్చ నపుడు డెప్పెఁ దరుణిమేటి
మగని నరు గెల్వ వలరాచమాటిటేఁడు
పూజ సేసినయగ్గజరాజ మనఁగ. 40

ఉ. అంగనగుబ్బచన్గుఱుఁగుటందపుమేలిపసిండికుండలం
బొంగఁ దొడంగ బొబ్బిలఁగఁ బూసినగందము తాపవహ్ని సం
పంగికటారిపీరునకుఁ బాలును బియ్యము లేనిపొంగలో
పొంగ లటంచు నయ్యలరుఁబోఁడులు సారెకు గేలి సేయఁగన్. 41

పంచచామరము.—

మెఱుంగుఁబోఁడి కిట్లు చల్వ మేర మీఱఁ జేసినం
గుఱుంగట న్నిలంగరాక కూర్మి వెచ్చ హెచ్చఁగాఁ

దుఱంగలించు చింతతోడ దూఱి పల్కరంత నే
మఱుఁగ మరుల్ మరున్మృగాంకమత్తకోకిలాదులన్. 42

క. విరివింటివాఁడవు గదా, శరణాగతులైనపాంథజనులను రక్షిం
తురు గాకిటుల నుపేక్షిం, తురె పైకము గూడఁ బెట్టఁ దొడఁగుచు మదనా. 43

క. అలరువిలుకాఁడ వమృతము, చిలికెడునెల యేలు సామి చేఁ గాదె వియో
గుల నేఁచఁగ విం డ్లమ్ములు, గలవారికిఁ దోసు చల్లకడవలవారే. 44

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనివాఁడవు గాన నీకె నా
చక్కనివారిఁ జంద్రుని వసంతునిఁ గూరుచుకొంటి వంద మా
జక్కరవింటిరాజ యొకసక్క మదే మని కూర్చుకొంటి వ
మ్మక్క యరూపకం బయినయాయెలదెమ్మెర నాలిబూతమున్. 45

తే. రమకు నట్టింటిపగవాఁడు కమలవైరి, కంసుఁ బోలినయుగ్రశేఖరుఁడు వాఁడు
మేనమామని చూడకు మాకు చెలిమి, యకట పైవచ్చు టెఱుఁగవే హరికుమార.

క. తరుణిమయితావి యీసునఁ, బురికొల్పెడు నిన్ను గంధవుంగొండ యిటుల్
పురికొల్పెనె తానుందా, మరకోలఁకులగమయ మలయమరుదంకురమా. 47

క. తెమ్మెర నీ కెంత తెమ్మెర, గమ్మవిలుకానిదొరవు గమ్మవి కొలఁదై
రమ్మని యలికికశుకనిక, రమ్మని గానిలిపి ముందరగ వచ్చితివా. 48

పంచచామరము.—

జోహారు మీకుఁ జల్లఁగాఁగఁ జూడుఁడో సమీరకం
జహారులార మంట మాని శంబరారిఁ గూడి యీ
గోహారు సేయ నేల యీచకోరలోచనన్ భుజం
గాహారుపాద మాన మీకుఁ గాక యింక రేఁచినన్. 49

క. వల పెక్కుడ లేదా యీ, యలికుంతలకలని వేగ నాయేఁచ కికం
జలికాలఁ ద్రోచి విడువుము, చెలి మిక్కిలి మనసు పేద కోకిలపాదా. 50

చ. శివుఁ డిటు రమ్మటంచు దయ చేసినచోఁ దల కెక్కితుగ్రవై
భవమునఁ జూచుచో నడుగు పట్టితి వే మన వచ్చు నీగుణం
బవు నవు నందినన్ సిగయు నందక యున్నను గాల్గఁ బట్టుకొం
దువు హరిణాంక వేలకొలఁదుల్ గద నీనడకల్ దలంపఁగన్. 51

తే. కలశవారాశిఁ బుట్టుట కప్పినయంట, శైలచాపశిరోధివాసంబుఁ గనుట
యెవ్వరికి నంటరాకుంట యెఱిఁగి కాల, కూటమన నేమి ననుఁ జంద్ర కేఁటనుండి.

తే. భువనజాతార్తికరమూర్తి వవుట కదలి, కదలి గరళంబు నిన్ను నొక్కటిగ గాంచి
త్రాగుకలఁ బోసికొమ్మని వేగ హరున, కిచ్చె నీరుచి యింక గొంచ కేల చంద్ర. 53

ఉ. చక్కరవింటిరాజు నగచాపునితో నెదిరించి పడ్డనాఁ
డెక్కడ నుంటి వీవు మధుఁ డెక్కడ నుండెను మందమారుతం
బెక్కడ నుండె సిగ్గు వడరే మిము డాతఁ దదృష్టరేఖచే
రొక్కని క్రమ్మఱం బ్రతికి రాఁగ వజీర్ణయినారుగా శశీ. 54

క. మాకలకంఠియు నీవును, నేకగ్రీవముగ నుందు రిన్నాళ్లు నయో
కోకిల యిపు డే లలఁచెదు, నీకగు నే యిగురుఁబోఁడినెత్తురు ద్రావన్. 55

క. కొమ్మపయి పక్షపాతము, నెమ్మెయి నెఱపుదు విదేల యేఁచెద వకటా
కమ్మఁగ నవాతుచక్కెర, క్రమ్మఁగ మా టాడుతవర కలకంఠవరా. 56

ఉ. కల్లరిత్రాఁచు నిప్పుకలు గైకొను కేకి చకోరపాళికిం
జెల్లినఁ జెల్లుఁ గాక సరసీజబిసంబు లిగుళ్లు మేసి ఖా
సిల్లెదుమీ కయో విషము చిల్కఁగ వేఁడిమి గుల్కఁ బల్కఁగాఁ
జెల్లునె రోమరాళపికశేఖరులార వచింపుఁ డింపుగన్. 57

క. రాచిలుకా కోమలి దెసఁ, జూచితె శ్రుతికటువు లనెదు శుకనామము మీ
కేచాడ్పునఁ దగు వల దిఁక, మాచెలిఁ గెరలించి తేని మాటలు వచ్చున్. 58

క. మననగుణం బని చాలఁగ, మది నమ్మితి మిమ్ము మొరయు మరియా దగునే
యదియును గాక మదాళులు, గద తుమ్మెదలార వెగటుగా నాడెదరే. 59

వ. అని బహూకారనికారమమకారచమత్కారంబులు గానంబడ నీప్రకారంబున. 60

క. శరదబ్జముఖులు మాటికి, శర దబ్జముఖుల్ దలంపఁ జాల్ నిలుఁ డంచుం
దరుణీమణి వేసరి యా, స్తరణసుమాదులను [illegible] తాపము చేతన్. 61

సీ. ఈక్రొవ్విరులు గ్రోలు నెలతుమ్మెదలు చెప్పఁ [illegible] మన్నవే చిగురుబోఁడి
యీకెంజిగురు మెక్కుకోకిలానీకముల్ పసివాఁడ కున్నవా వనజగంధి
యీనిండువెన్నెల లానుచకోరముల్ గసుగందకున్నవా కంబుకంఠి
యీతూండ్లు భుజియించుజాలి[illegible]ంపలు సొలసొలసి పోకున్నవా శోభనాంగి

తే. తెలిసి రా రమ్మ కలదు సందియము చాల, నులికి పడ కవి లెస్సలై యుండెనేని
వజ్రకాయములే యౌను వానికెల్ల, నపుడు విరహులయవధికి నవధి లేదు. 62

క. చలిగాలి గర్వ మణఁపం, గలిగెం జిలువ లని యుండఁగా వానిపయిన్
గలిగె శిఖావళము లయో, చెలి తప్పులె వాయసభము శిఖ యనువార్తల్. 63

తరల. అగము లెక్కుచు మిన్ను ముట్టు చహంకరించుబలంబుతో
మృగమదంబు నడంగఁ జేయుచు మేనికప్పు చెలంగఁగాఁ

బగలు మీఱఁగఁ బాంథకోటుల బాధ వెట్టుచు నుండు నీ
తొగ తగుల్ వెడవింటిబోయకుఁ దోడు వచ్చినవాఁడవో. 64

క. మకరందరసముఁ జిల్కెడు, చికిలిలకోరీలు చెఱకుసింగిణివిల్లుం
బ్రకటించితివి యిది యేమో, మకరాంకుఁడు చేఁదువగలు మానఁడు చెలియా. 65

చ. చిడిముడిపాటుతోఁ జెఱకుసింగిణిఁ బూని మధుప్రియత్వ మే
ర్పడఁగ తిలావు లున్నహరిపైని జివుక్కున నెక్కి యుక్కునన్
వెడలెడుచందుఁ జూచి తమి నేఁ డిదిగో పథ మాచరించుఁ బెం
పడరి లతాంగి పచ్చితురకోఁ గద యమ్మదనుండు చూడఁగన్. 66

తే. అనినఁ బవనుండు మనకు లోనైనవాఁడు, తోయజారాతిమనుజులత్రోవ రాఁడు
కాముతూపులు వెండ్రుకఁ గట్టఁబడును, జామ యేటికి నూరక జలదరింప. 67

తే. అనుచు నూఱడఁ బల్కె తత్ప్రాణసఖులు, దేవకీదేవి కీమాట దెల్ప కున్నఁ
గా దనుచుఁ జేరి చెలియున్న గాథ దెలిపి, రంతయటమున్న తెలిసిమురాంతకుండు.

ఉ. తల్లిని దండ్రి నాత్మజులఁ దమ్ముల రమ్మని యేకతంబునం
దల్లకిరీటి యున్నతెఱఁ గందు సుభద్రకు నైనమోహముం
దెల్లము సేసి మున్ మనమదిం గలయట్లనె యయ్యె నంచు రం
జిల్లి హలాయుధుం డెఱుఁగఁ జేయఁగ రాదు గదా వివాహమున్. 69

క. తనశిష్యుం డని దుర్యో, ధనునకు నీవలచి సమ్మతం బడఁ డటు గా
వున నిందుకుఁ బశుపతిపూ, జనమని యొక టిప్పుడు గద ప్రశస్తం బయ్యెన్. 70

చ. ఇరువదినాళ్లు రేపుమొద లిందుధరోత్సవలీల లచ్చటన్
జరిగెడు నేఁటి కెన్మిదవనాఁటికిఁ బెండ్లిముహూర్త మవ్వధూ
వరులకుఁ దెల్పి సల్పుఁడు వివాహవిధుల్ హలి గానకుండఁ గ్రీ
వరమున లగ్నవేళ కిటు వత్తు నటంచు నమర్చి దేవకిన్. 71

క. అంతటఁ బశుపతిపూజకు, నంతటఁ జాటంగఁ బనిచి హరి యరిగెఁ బ్రలం
బాంతకు వసుదేవుని ను, న్నంతర్ద్వీపమున కేఁగు మని యావెనుకన్. 72

క. యదువృష్ణిభోజకులజులు, కదలి రపు డనేకబాలికామణిభూషా
మృదులపరిధానపరిమళ, విదితమహైశ్వర్యధుర్యవిభవోన్నతులై. 73

ఉ. ఈగతి నంతరీపమున కెల్లజనంబులతోడ నేఁగి యా
దాగమవేద్యశాలికి నతామరపాళికి నిందుమౌళికిం
ద్యాగము భోగముం జెలులయాటలు పాటలు నిత్యకృత్యమై
సాఁగఁగఁ జూచు చుండి రల శౌరియు సీరియు సంభ్రమంబునన్. 74

తే. అంత నిచ్చట ద్వారకయందు దేవ, కీసతీమణి తాను రుక్మిణియుఁ బెండ్లి
పెద్దలై యర్జును సుభద్రఁ బెండ్లికొడుకుఁ, బెండ్లికూఁతురుఁ జేయ నపేక్షఁ జెలఁగి. 75

ఉ. కట్టిరి మంచిలగ్నమునఁ గంకణముల్ కరపంకజంబులం
బెట్టిరి మేనుల న్నలుఁగు మేలిమృగీమదకుంకుమంబులం
జుట్టిరి కైశికంబుల విశుద్ధమనోహరపుష్పమాలికల్
పట్టిరి పేరఁటాండ్రు ధవళంబులు పాడుచు నుల్లభంబులన్. 76

శా. ఇన్నాళ్ళ్వేది యొనర్పఁ గేళివనిలో నిం పొందు నమ్మాధవీ
పున్నాగంబులపెండ్లి సేయవలెఁ బూఁబోండ్లార రారే యటం
చు న్నేర్పుల్ దగ నొండొరుం బిలిచికొంచున్ సత్యభామాదిని
మ్యన్నేత్రామణు లప్పు డిర్వురకు నిందుల్ సేసి రంగందులన్. 77

క. అంతర్వాణీ పురోహితుఁ, డంగ వివాహోచితక్రియాకాండం బా
ద్యంతము గావించుటకై, సంతసమునఁ జేరి యున్నసమయమునందున్. 78

క. సంపంగినూనె యంటెన్, శంపాంగి కిరీటి కొకతె చనుదోయి పిసా
ళింపం గేల్జడ కటి నటి, యింపక్ గిటగిటని కొ నొకింత చలింపన్. 79

క. కలశస్తని మణికంకణ, కలశస్తనినాద మొలయఁ గా నొకతె వడిన్
దలఁ బ్రామి పసిఁడికొప్పెర, జలములు చెలు లంది యొసఁగ జలకం బార్చెన్. 80

లయవిభాతి.—
చలువ లొసఁగెన్ సరగఁ జెలువ యపు డొక్కతె
పలచితన మొప్ప నొకపొలఁతి తడి యొత్తెన్
గొలఁదిగ జవాది నొకవెలఁది తలఁ బూసె నొక
జలరుహదళాక్షి సిగ కలరుసరి చుట్టెన్
దిలక మిడియె న్నిటలఫలకమున నొక్కతెత
తెలి నిలువుటద్ద మొకచెలి నిలిపె మ్రోలన్
గలయ జవరా లొకతె మలయజ మలందె నొక
లలన విసరెన్ సురటి యలనరున కర్థిన్. 81

తే. ఓరగ వేసినసిగ వింత యొఱపుఁ జూచి
బవిరి దిద్దినచెంపలబాగుఁ జూచి
వడి గొలిపి యున్న మీసముబెడఁగుఁ జూచి
యపుడు తమలో సుభద్ర నెయ్యంపుఁజెలులు. 82

క. వారని త్రిదండివేసము, వేసి గదా మేలు సేసె వెస జన్నిదమే
వేసికొనవచ్చు నిసిగ, వేసికొనం గూడ దొండువేసము లైనన్. 83

క. దండము కాపాయంబును, గుండికయును మాని పెండ్లికొడుకై నాఁడా
ఖండలుని ముద్దుఁగొడుకు ద్ర, చండరుచి న్నేఁడు మంచిసన్న్యాసముగా. 84

మ. యతివేషంబుల నిన్నినాళ్లు మనయుద్యానాంతరక్షోణి ను
న్నతఁడా యీతఁ డదేటిమాట కనుఁగొమం డన్నఁడే సీతను
ద్యుతి యీరాజస మీ మొగంబుకళ లీయొయ్యార మీవీక్షణా
మృతలీలాభినయంబు లీసొగసు లీమీసాలలో నవ్వులున్. 85

క. ఈమహిమ యెందుఁ గలదే, భూమండలిలోన నితఁడె పో చక్కనివాఁ
డో మగువలార మును విన, మా మన్మథు నతనిమేనమామ న్మధునిన్. 86

క. ఈరాజుసేవఁ జేసిన, వారిది గద భాగ్య మీభువనమోహనశృం
గారునితోఁ గూడం గల, నారీమణిదే సుమీ జనన మూహింపన్. 87

ఆ. మంచిమగఁడు వలెనం చనుచుఁ గోరుచు నుంద
మంచిమగఁడు కలిగె మధువసుతుఁడు
మనసుభద్ర సుకృతమహిమ యే మనవచ్చు
మనసు భద్ర మయ్యె మనకు నెల్ల. 88

తే. అని నుతింప నలంకృతుఁ డగుచు గొంతి,గూర్మికొడుకు కుంద బంగారుకుంద యైన
కన్యకారత్నమున కాప్రకారమున నె,శిరసు మజ్జన మొనరించి చిగురుఁబోండ్లు. 89

ఉ. భామకుఁ గప్పుదేరు తెగబారెఁడు నిద్దపుసోగవెండ్రుకల్
వేమఱు దువ్వి భారమున వెన్కకు జాఱఁగఁ గొప్పు వెట్ట నో
హో మఱి వేయువెట్టినటు లొప్పెన దే మనవచ్చుఁ గాఁ గదా
తామరసాక్షి కెందుఁ దలిచంద్రులు వెట్టనిసొమ్ము పెన్నెఱుల్. 90

క. స్వకపోలకల్పితమనో, జ్ఞకళాగతి కెట్టు లౌను సరి చాయాచో
రకరుచిసందర్భం బని, ముకురము నగుకరణి నవ్వుమోము చెలంగన్. 91

ఉ. అద్దము చూచి చంద్రముఖ యందముగాఁ దిలకంబు కస్తురిన్
దిద్ది యనేకరత్నమయదివ్యవిభూషలు దాల్చి యయ్యెడన్
ముద్దులు గుల్కు కుందనపుముక్కలిపీఁట వసించెఁ దమ్మిరా
ముద్దియ గద్దియం బొలుచుముద్దియ యుద్ది యనన్ శుభోన్నతిన్. 92

చ. తనయునిపెండ్లి కేఁగవలె ధాత్రికి నిక్కులవారి నెల్లఁ దో
డ్కొని చనుదెమ్ము నీ వని గడుం గుఱి సేసి సురాధినాథుఁ డ
వ్వనపతి కంపినట్టిశుభవార్తల బంగరుఁగమ్మచుట్ట నా
దినకరమండలం బపరదిగ్గిరికూటముఁ జేర నయ్యెడన్. 93

క. నందకుమారానుజ యటు, లం దననందనుఁడు గట్ట దైవతపతి వే
ద్యం దెచ్చుతాళిబొట్టనఁ, జందురుఁ దరుణరుచిఁ బ్రాగ్దిశం గన నయ్యెన్. 94

సీ. కులదేవతను దెచ్చి నిలిపిరి మాణిక్యచకచకల్ గలపెండ్లిచవికెదండ
నైరేనిఁ గొని వచ్చి రైదువల్ పాటలు పాడుచు శుభవేళ వీడు కలరఁ
బులుకడిగినముత్తెముల బాసికంబులు నరవిఁ గట్టిరి నేర్పు సంఘటిల్లఁ
దలఁబ్రాల కేర్చి ముక్తామణుల్ నించిరి పసిఁడిపళ్లెముల సంభ్రమము మీఱఁ

తే. బణవశంఖధమామికాపటహకాహ, ళారవంబులు సెలఁగెర ఘోరు కలఁగ
సకలవినియోగములజనుల్ సకుతె గాఁగ, నంతిపురమున నుత్సవం బయ్యె నపుడు.

తే. తడవు సేసె ముహూర్తంబు దగ్గఱించె, నేమొకో యన్న రాఁడనియెదురుసూడఁ
దనదుగారాబుఁజెలియలిమగని సెఱింగి, మాటలోపల వచ్చె నమ్మాధవుండు. 96

క. ఒక రొకరి సెలుఁగ నుండఁగ, నొకరివెనుక నొకరు వచ్చి రొక సెపమున నా
నకదుందుభిసారణసా, త్యకులును బ్రద్యుమ్నసాంబు లక్రూరాదుల్. 97

క. హరి వచ్చునంతలో నా, హరియుం జనుదెంచెఁ దనయుఁ డాత్మఁ దలంపన్
సుర లచ్చరలు మహర్షి, శ్వరులు నరుంధతియు గురుఁడు శచియును దానున్. 98

ఉ. చక్కరవింటిరాజు సొకసక్కెము లాడఁగఁ జాలు సొక్కుఁడుం
జక్కఁదనంబు గల్గుసెలసాహసపుంగొమరుండు మ్రొక్కఁ గా
నక్కనఁ జేరి మే నివిరి యాదల మూర్కొని చొక్కు చుండె లో
సొక్కనువేడ్క నిక్కు చెవి నీలనిసొక్కవజేరుఁ డయ్యెడన్. 99

మ. సుముహూర్తం బిదె తెం దటంచు గురుఁ డచ్చోఁ జెల్ప దేవేంద్రుఁడుం
దమదేశంబున నుండి తెచ్చినసువర్ణత్కామకోటీరము
ఖ్యమణీభూషలతోడ బాసికము సింగారించి మందారదా
మము కంఠంబునఁ జేర్చి పెండ్లికొడుకుం బ్రాగ్దంతి సొక్కించినన్. 100

వ. అయ్యవసరంబున. 101

సీ. ఉపరిభాగనిరంతరోన్నమితము లైన ముత్యాలగొడుగులమొత్త మలర
నుభయపార్శ్వములువాత్మహుళ్యాలితము లైన వింజామరలకలాపుంజ మమరఁ
గళ్యాణవైభవశక్తిజపము లైన తూర్యనాదములచాతుర్య మొనరఁ
బృథులప్రదక్షిణార్చిశ్మేదురము లైన దివ్వటీలసమష్టి నివ్వటిల్ల

తే. నపుడు ప్రద్యుమ్నుఁడు జయంతుఁ దవల నివలఁ
బసిఁడిబెత్తంబులను బరాబరులు సేయ

నడచి వచ్చిరి హరిపురందరులు మ్రోల
సంభ్రమంబున మందహాసంబు దొలఁక. 102

చ. అనిమిషభావ మీసమయమందు ఫలించె నటంచుఁ గోరికల్
వెనుకొనఁ బైనపైన బడి వే తటకాపడి యూర్వశీవిలా
సిని మొదలైనయచ్చరలు చెంతలఁ జేరి సహస్రదృక్తనూ
జుని యొడలెల్లఁ గన్నులుగఁ జూచిరి మానసముల్ గరంగఁగన్. 103

ఉ. దేవకియింట నుండి యిటు దీర్ణతఁ బెండిలికూఁతు రున్నతో
జావనిజానిజానిజగృహాంగణసీమకు నేఁగి యెంతయున్
ఠీవి ఘటిల్ల సాత్యకి వడిం గయిలా గొసఁగం గిరీటి యై
రావతమున్ డిగెన్ ద్విజపురంధ్రులు ముత్తెపుసేసఁ జల్లఁగన్. 104

తే. నరవరోత్తముఁ డటు శుభోత్తరముగాఁగఁ, గుడిపదము మున్నుగా నిడి కడప దాఁటి
యువతు లొసంగ దీవన లావహిల్లి, మోదమున నేఁగెఁ గళ్యాణవేదికడకు. 105

శా. శ్రీరంజిల్లఁ బసిండి పెండ్లిచవికం జేరంగ నవ్వేళఁ గ
న్యారత్నంబును దోడితెచ్చిరి జనానందంబుగాఁ బాడుచున్
పేరంటాండ్రురుమంత్రవర్ణపరతనార్తిన్ గర్గుఁడున్ దేవతా
పౌరోహిత్యధురంధరుండు శుభమొప్పన్ మ్రోల నేతేరఁగన్. 106

క. మెత్తుముగదె మన మెపుడుఁ దిలోత్తమచక్కఁదన మీతలోదరి యెదుటన్
మెత్తఁబడె దానిచెలు వని, యత్తఱి గుసగుసలఁ బోయి రచ్చర లెల్లన్. 107

తే. వేయుఁగన్నులు వలయుఁ బో వీరిఁ జూడ, నని కవుల్ దంపతులచెల్వు వినుతిసేయఁ
గాదు పదివేలకన్నులు గావలె నని, చూచు చుండె సహస్రవిలోచనుండు. 108

చ. కలరొకొ యెవ్వరైన నవుఁ గాదని యడ్డము పల్కువార లీ
యిల మఱిఁ దా నెఱుంగనటు లెంతటిమాయలకాఁడు కన్యకా
తిలకము దార వోయ వసుదేవుని గట్టడ సేసి వేయిక
న్నులు గలవేలుపుం బలెఁ గనుంగొను చుండె మురారి చెంగటన్. 109

క. మధుకరవేణులు కొందఱు, మధురోక్తులు వెలయఁ దెర యమర్చిరి సరగన్
మధుమథనజనకుఁ డంతట, మధుపర్క మొసంగె నృపకుమారాగ్రణికిన్. 110

తే. దేవకి యొసంగఁ గా వసుదేవుఁ డపుడు, చంద్రకాంతపుగిండి గొజ్జంగనీటఁ
బసిఁడిపళ్లెములోఁ బదాబ్జములు గడిగి, తనదు మేనల్లునకుఁ గన్య ధార వోసె. 111

ఉ. మూరలఁ జేసి యష్టమహిషుల్ దగువారు నొసంగ నావలం
గోరిక నిక్కి నిక్కి కనుఁగొంచు సుపర్వు లెసంగ వాద్యముల్

బోరు కలంగ నంగములు పొంగ వధూవరులం గడానిబం
గారపుమెట్టుఁబ్రాలపుటికల్ గదియించిరి గొంద ఱైదువల్. 112

క. వడిఁ దెఱవల్ దెర వంపం, బడఁతుక నగుమొగము గానఁబడియెన్ గొంతల్
తడఁబడఁగ శరన్మేఘముఁ, బెడఁబాసి చెలంగుచంద్రబింబమువోలెన్. 113

క. అమృత మొలుకునధరంబున, గుముదచకోరముల నేలుకొనుశుభదృష్టిన్
గమలములకళలు గైకొను, రమణీమణిముఖముఁ దెఱచి రాజన వలయున్. 114

చ. పొలయలు కందు వేఁడుకొనుపొందికఁ దెల్పెడులీల సిగ్గుదొ
ట్రిలినముఖాబ్జ మెత్తి మెడక్రిందికి హస్తయుగంబు సాఁచి వే
నలిఁ దెమలించి సౌఖ్యకలనస్థితి గట్టిగఁ బట్టి కట్టెన
వ్వెలఁదుకకంఠసీమఁ గురువీరుఁడు మంగళసూత్ర మయ్యెడన్. 115

చ. తమతమవార లొండొరులపైఁడి గరంబుల ముత్తియంపుఁబ
ళ్లెము నిడి చేయిమీఱఁగవలెం జుమిసి కిసి యచ్చెరింపఁగా
నమితముగా సుభద్రపయి నర్జునుఁ డర్జునుపై సుభద్రయుం
దమిఁ దలఁబ్రాలు వోసి కెలనవ్వను సిగ్గును లోఁ దొలంకగన్. 116

తే. అగ్ని సాక్షిగఁ బెండ్లాడినట్టి ప్రియవ
ధూటియును దాను బంగారుపీఁటమీఁద
నుచితగతి వెలయంగఁ గూర్చుండి పాక
శాసని చెలంగె దీవించి సేస లిడఁగ. 117

తే. మృగమదముచెంతఁ గుంకుమరేఖవోలె, నీలమణిపొంత నుదిరిపాస్రేకువోలె
మేఘముకుఱంగటను నెగ మెఱపువోలె, నర్జునునిచెంగట సుభద్ర యలరె నపుడు.

చ. కలుగుఁ గళావిశేషము నగంబున బెండ్లి యనన్న నట్టివా
రల కటువంటపట్ల నెలప్రాయము రూప మొయారమూని పే
ర్కలిగినరాచకూఁతు రఁట రాకొమరుం డఁట యేమి చోద్య మో
పొలుపుమిటారిసిగ్గరులు చూపరచూడ్కికి విందు సేయుటల్. 119

క. అంతటఁ గౌలోమీమఘు, వంతలయుం బెండ్లికొడుకు వందన మిడఁ ద
త్ప్రాంతమునఁ బెండ్లికూఁతురు, గొంతటి కల వంచి మ్రొక్కఁగొంకుచు నున్నన్.

శా. ఎంచం గాఁ దగు నత్తమామలను దాసిత్వేల్పులం గా మనసు
ప్రాంచద్భక్తిని సాధ్వి యందు పది మీపట్ల న్నిజం బయ్యెనేఁ
డంచుం జేరి శచీపురందరుల కాహ్లాదంబుగాఁ బెక్కు మ్రొ
క్కించెన్ దేవకి యప్పు డర్థిహిమరుగ్బింబాలికన్ బాలికన్. 121

మ. ప్రణయం బొప్పఁగఁ గృష్ణునిం గని సుపర్వస్వామి యీసర్వల
క్షణముల్ గల్గినకన్య నుంచివరునిం గాఁ జూచి మీ కేర్పచై
పుణి మీకే తగు నంచుఁ బల్కఁ బరమాప్తుల్ మీరు రాఁగా విభ్రం
భణవృత్తిన్ సెలవిత్తుఁ బెండ్లి యని యప్పద్మాక్షుఁడుం బల్కఁగన్. 122

సీ. వియ్యంపుమర్యాద వేగుఁజామున శచిజాని బువ్వాన భోజనము సేసి
గుమగుమవాసించుకుంకుమకస్తూరి యమరవల్లభునిహస్తమున కిచ్చి
గంబూర గుల్కనతాంబూల మింద్రుఁ డందుకొనదో సేనానిదోయిట నిడి
పీతాంబరముల విప్పి యనేకములు వజ్రిచేతిసంజ్ఞ జయంతుచేతి కొసఁగి

తే. కేలఁ గేల్వట్టి కొన్ని వాకిండ్లు గడచి, రాఁగ విచ్చేసి యుండుఁడు రా వల దని
బలిమి బలభేది యెదురుగ నిలిచి మ్రొక్క, వేడుక మురారి కేల్మోడ్చి వీడుకొలిపె.

క. అంతకు మును పే హరి య,త్యంతకుతూహలముతోడఁ దగుమేరల న
య్యంతఃపురిభోజసుతా, కాంతను బౌలోమి ననుపఁ గట్టడ సేసెన్. 124

తే. రుక్మిణీదేవి తమయత్త మ్రోల శచికిఁ, బసిఁడిగిన్నియఁ గస్తూరి యొసఁగ నామె
చేఁ దిగిచి దేవకీదేవిమీఁదఁ జిలికి, వదినెగా రని యొకకొంత వావి సెలపె. 125

ఉ. వీయపురాల వైతి గదవే యిపు దత్తవు తొంటివావి నో
తోయజనేత్రుఁ గాంచినవధూమణి నీసుతఁ బెండ్లి యాడఁగా
నాయమ నాకుమారునకు నర్మిలి హత్తఁగ నత్త వావిచే
నాయువు గల్గువాఁడవు నటంద్రు శుభం బగు దీన నెంతయున్. 126

తే. అని సరసలీల నుడుగర లంది యపుడు, పారిజాతంబుకతన మున్ బరిచయంబు
చాలఁ గల్గుటఁ బ్రియముతో సత్యభామ, తనకు మ్రొక్కిన నింద్రాణి సెనరులోడ.

ఉ. చెల్లెల లెస్సలే పెరటిచెట్టుగ నాటినపారిజాత ము
త్ఫుల్లనవీనసూనములతోఁ గలసిల్లుచు నున్నదా సదా
యుల్లము దానిమీఁదటనె యుండును నా కది ప్రాపుఁబ్రోపుఁ బు
ట్టిల్లును జొచ్చి నిల్లునయి వృద్ధి నొసంగెడు నీకు నెంతయున్. 128

క. అని యుచితోక్తుల వారల, మనములు రంజిల్లఁ జేసి మన్ననతో న
య్యనిమిషలోకాధీశ్వరు, ననుఁగుంబట్టంపుదేవి యరిగిన యంతన్. 129

తే. ఏల యాలస్య మిఁక నిందుఁ బ్రోలు సొచ్చి, నాగవల్లి సేయుందురుగాక వేగ కదలి
పొండు దంపతు లని ధనుష్కాండరథహ, యంబుల నొసంగి నరుఁ బయనంబుసేసి.

ఉ. చంద్రకిపింఛలాంఛనుఁడు చంద్రిక లీనెడునవ్వుమోముతో
నింద్రజురాక ధర్మజున కేర్పడగా శుభలేఖ వ్రాసి తే

చెంద్రిక పెట్టి యందుపయిఁ జెంద్రికవన్నియపాలు సుట్టి ని
స్తంద్రత దానె ముద్రయిడి చారులచే బనిచెన్ రయంబునన్. 131

క. ఈరీతి నన్ని యమర్చి, యారాతిరి యేఁగి శౌరి యశఃసుత నుండెన్
సీరికద దేవకియుఁ దన, గారాబుఁగుమారి నంపఁ గా రమ్మనుచున్. 132

తే. అత్తవారింట సకలభాగ్యంబు లున్న, మగనిమీఁదఁటఁ దన కౌంత మక్కువున్న
నాఁడుఁబుట్టువు పుట్టింటి కాసపడును, గావున సుభద్రయొకతీరుగాఁగ నుండె. 133

తే. తల్లిదండ్రులు గారానఁ దన్నుఁ బెనుప, వదినెలన్నలుఁ గడుగారవంబు నెఱప
నల్లయూరంత జలగంబునందు నుండి,యొకతె నెఱబాసి పోన నెట్లోర్చునదను. 134

క. అట్టులఁ దొంగలిరెప్పలఁ, దొట్టెడుబాష్పములతోడఁ దొట్రిలుముద్దుం
బట్టిఁ గని కనుపు దుమ్మలు, చుట్టఁగ నది మట్టుపఱిచి శుభ మొనరంగన్. 135

తే. వింతఁటే మేమి మేనత్త గాంతిదేవి, శౌరి వేఁడియుం బెండ్లాడినాడు మీర
లొండొరులు నీవిభుండు లోకోత్తరుండు,దొరకెనుసుభద్రమంచికాఁపురమునీకు.

క. ఈలోనఁ జూడవచ్చెద, మేలే చింతిల్ల దనుచు నెంతయుఁ బ్రేమన్
గేలం గ్రమ్మడి దువ్వుచు, బాలన్ దీవించి తల్లి పనుపన్ వేడ్కన్. 137

మ. సకియ ల్గొందఱు వెంట వచ్చి మణిభూషల్ చక్కఁగాఁ దీర్చి చెం
ద్రికపూవన్నియజిల్గుఁజేల కటి నెంతే గట్టిగాఁ జుట్టి పెం
డ్లికుమారుండు కరాగ్ర మూఁత యొసఁగన్ బ్రీడావతిం దేరి మీఁ
దికి నెక్కించిరి మందహాసకలనాదేదీప్యమానాస్యలై. 138

తే. అటులఁ దేరెక్కి దంపతు లరుగఁ జూచి, జనులు రతిమన్మథులు వీర లని తలఁచిరి
హరితురంగము లించుని ల్లలరుగాపు, లొదవ యుండంగ సందియ మంపనేల. 139

ఉ. పచ్చనిపచ్చడంబుదొర పంపిన త్రోవనె పోవునంతలో
వచ్చుటఁ దెల్లవారె నిటఁ దర్జునుఁ డీమె సుభద్ర వీరిఁ బో
నిచ్చిన మాట వచ్చు బలకృష్ణులచేత నటంచుఁ దారు తా
రెచ్చరికై పృథుశ్రవసుఁ డేలిక గాఁ గలప్రోలికావరుల్ 140

క. అలబలము లసంఖ్యములై, అలబలములు సేయుచుండ నప్పుడు గలఁకం
గలకంఠీమణి రిపుమద, కలకంఠీరవుని ధవునిఁ గని వికసిత యై. 141

పంచచామరము.—

హుటాహుటిన్ హలాయుధుం డహో మహోగ్రుఁడై తనం
తటం దటాన నిప్పు డీవిధం బెటింగి వచ్చెనో
ఘటాఘటీల నెల్లఁ ద్రోవఁ గట్టి పట్టఁ బంచెనో
యటో యిటో యెటో ఘటోద్భటార్భటుల్ ఘటిల్లెడున్. 142

తే. తేరుగడపఁగ మాయన్న దిద్దె నన్ను, నేయ నేరిచె వింట నొక్కింత నాకు
నావదినె సత్యభామ మున్నరకుఁ డైన, సిరిచి మున్నరకాసురు గెలిచెఁ గాదె. 143

క. అని రాజకన్య గావున, మనమునఁ గలధీరత న్మును మనుకయుఁ దెలుపన్
విని యట దరహాసంబున, మును జెక్కిలి చికిలిగోట నొక్కుచు వేడ్కన్. 144

క. నన్నెవ్వనిఁ గాఁ జూచితి, కన్నియ నీచేయుచుంటఁ కార్యం బిటు నే
మున్నది చూతము చెండెద, భిన్నాభిన్నములు గాఁగ సేనల నెల్లన్. 145

క. నీవేడు కేల గాదనఁ, గావలె నటువలెనె తేరు గడపు మటంచున్
చేవిలునమ్ములుఁ గైకొనె, నావిజయుండు సమరసన్నాహనదోహలుఁడై. 146

ఉ. అంతటిలోఁ బృథుశ్రవసుఁ డాదిగఁ గల్గినవీరయోధు ల
త్యంతకఠోరతోమరశరాసనబాణకృపాణపాణులై
పంతము లాడుచుం బదరి పైఁబడఁ జూచుబలంబు లెల్లఁ బా
ముంతట సంకట న్నిలిపి యడ్డముగం జని యాధనంజయున్. 147

ఉ. స్యందనముం దురంగములు జాగిరె పో బలరాముచెల్లెలీ
యిందునిభాస్య యీమె నెరకెయ్యపుఁ బోయెదు రానమారమే
మందురు యాదవుల్ విననఁ నీయిటువంటివె రాచవారితోఁ
బొందులు గానకుండఁ గొనిపోఁ దగవా మిముబంటివారికిన్. 148

క. అనుటయు నే మీకనినం, గనకుండిన వానఁ జూనఁగలరా మీరల్
మనవలసిన నీమాటలఁ, గనిలేరు చయుం దటాయుఁ బైఁ బడి రాఁగన్. 149

ఆ. రారరారు మనెడిరట్టడిత్తనములు, పోపొపొమ్ము మనెడిపొగరువగలు
పొడువు పొడువు మనెడి బెడిదంపునీరముల్, విడువు విడువు మనెడివీఁక లెసఁగ.

ఉ. ముందరవెన్కఁ జక్కరణి ముంచుకొనం జొరయింప కిం పొన
ర్పం దరళాక్షి దేరుగడపన్ గడకంటనె పాఱఁ జూచి విం
టం దొడి యేయుటల్ బయలొనర్పక యెంతటినేరుపౌర పౌ
రందరి యందఱిన్ శరపరంపర నొంచె నలానె నయ్యెడన్. 151

సీ. కొండలవలెనున్న కొమ్ముఁగత్తులభద్రదంతావళముల మొత్తములు బెదరి
యంబుధితెరలచందంబునఁ దుటుములై ఘాసిల్లు ఘంఘాణబలము లావవి
విరివిరియై మేఘముల్ పెరిగి వచ్చిన జోక ఘనపతాకల శతాంగములు మత్తి
వెసరుసానల్ చేర్చువిధమునఁ గనిపించు గడలపౌఁజులు సమగ్రముగఁ గూడి

తే. యుక్కుపాడిరాల రోషంబు పిక్కటిల్ల, నొకరొకరి కేవవెట్టు నత్యుగ్రసింహ
రవములు నిలంగ సైనికప్రభులు దాన, సిలి రుదారశిలీముఖార్చులు నటింప, 152

ఉ. ఎత్తినయాయుధంబు లవి యెన్నియు యన్నిటి నన్నితూపులన్
దుత్తునియల్గఁ జేసి మఱి తోడనె ప్రానగఁ జేతు లాడ నీఁ
డత్తరుణీరథాశ్వములయాడకు రావిడఁ దంప తున్కయే
నత్తరి నాతఁ డే మనఁగ నాశరలాఘవసావధానతన్. 153

మ. రకపుంజెయ్యులఁ దా వినోదముగ సారథ్యంబు గావించుక
న్యకపైఁ బెట్టినచూపె కాని యిటు సేనన్ జూచుటా లేదు సా
యకపంక్తుల్ నసుచున్ సహస్రములు గా నయ్యారె విప్వచ్ఛుచే
తికిఁ గన్నుల్ గల వంచు నెంచి రపు డెంతే వీరయోధాగ్రణుల్. 154

ఉ. ఈరకులంబు సర్వ మొకజోకయి వచ్చి యెదిర్చె నేని నే
నీరమణీశిరోమణి గ్రహింపక పో నని కట్టిగా నహం
కారము మీఱఁ గంకణము గట్టుక యుండెను విష్వ దర్జునుం
డౌర రణంబు పెండ్లి యొ కంచు నుతించిరి వీరపుంగవుల్. 155

ఉ. అమ్మెయి వాజివారణభటావళిఁ గప్పినతూపు లేమనన్
దెమ్మలుగా దటాకములనిండు శరమ్ములఁ బుష్పవాటులం
గ్రమ్ముశిలీముఖంబుల ధగద్ధగితోన్నతసౌధగోపురా
గ్రమ్ములయందు వ్రాలెసుఖగమ్ముల నెన్నిన నెన్న శక్యమే. 156

క. అలుఁగులపోకడలును మై, యలయుకలును మీఁదుమిక్కిలై కడు లోనై
బలములు దమతమబాహా, బలములు నటఁ బనికి రాక భయవిహ్వలులై. 157

ఆ. ఒక్కమొగముగాక నుఱికిరి సైనికుల్, దిక్కుమొగము లగుచు జిక్కుభటులు
మ్రొక్కి రీటియలు దటుకుక్కనఁ బడవైచి, యక్కిరీటియెదుట నాఁగఁ గలరె. 158

వ. ఇత్తెఱంగున జయాంగనాసంగమంబునం బొసంగియుఁ జెక్కు చెమర్పక యక్కురు
వీరుండు సారథ్యనిపుణత్వంబునకు మెచ్చి యుచ్చిగురుఁబోఁడి నవారితప్రేమాతి
శయంబునం గౌఁగిలించి యెక్కించుక లేక మోవనిసాయురగస్థలంబున నీటుచ
కుంకుమరేఖ లంటించి మీవారికి సూడు దీర్చితి వని నవ్వుచు, నవ్వలం గొంతద
వ్వరుగు చున్న ప్రచ్ఛన్న వేషంబునఁ దనరాక కెదురు చూచు చున్న విశారదప్రము
ఖాప్తపరివారంబుల గారవించి మురారిప్రేరితదాశార్హనివేదితార్హమార్గంబున మహా
రణ్యంబులును గిరివరేణ్యంబులును నదీనదంబులును జనపదంబులుం గడచి స్వదేశం
బు గాంచి యుల్లాసంబున నందంద విశ్రమించుచుఁ జనం జనఁ జారులవలనం దెలి
సి యగ్రజానుశాసనంబున నానాసేనాసమన్వితులై మాద్రిసుతులెదుర్కొని యం
పాయసానతులు సమర్పింప నుపగూహనబహూకృతు లొనర్చి దశదిశాదుస్సహా

నిస్సాణప్రముఖనిస్వానంబులు బోరుకలంగ నలంకృతనిస్తులస్తంబేరమాశ్వోద్ధుంభై
గగనోల్లేఖతోరణధ్వజోల్లోచప్రాంచత్సిచయప్రచయప్రచలత్ప్రచలాకిచిత్రచ్ఛ
వివ్యాప్తహేమచ్ఛవిఫలగుళుచ్ఛవిరాజద్రాజరంభాస్తంభవిజృంభితప్రతిమందిరం
బును, విలోకితదిదృక్షువతీవ్యాకోచలోచనప్రాచుర్యవిభ్రాజమానతనూజోత్సవదిదృ
క్షాకృహితానేకవిగ్రహగవాక్షాంబకవిడంబిధర్మహర్మ్యనికరంబును, నీరాజనలాజా
క్షతకుసుమకిసలయవ్యాకీర్ణకలశగ్రహణాశుమహీలేఖమహిళాభూయిష్ఠద్రాఘిష్ఠవే
దికాంతరంబును నగునింద్రప్రస్థపురంబును, సకలజనరంజనకుశలవిశాలకటాక్షకృపా
రసావేశంబునఁ బ్రవేశించి మున్ను సుభద్రముహూర్తంబున సుభద్రాభద్రభద్రేభ
యానం జతురంతయానంబున శుద్ధాంతంబున కనిపి ధౌమ్యాదుల కభివందనంబుఁ గా
వించి యాశీర్వాదంబులు గైకొని నిజాగమనసంతోషరసోత్సేకభూషితసుప్రసన్నా
ననవిప్రసూనుండును, రత్నసింహాసనాసీనుండును నగుధర్మసూనునకు సాష్టాంగం
బెఱఁగి, భీమసేనునకు నమస్కరించి యంతఃపురికిం జని కుంతీదేవికి వందనం బా
చరించి ద్రుపదనందన ననుసరించి యిష్టాలాపంబుల సుఖం బుండె. 159

ఉ. అంతట ద్వారకాపురమునందు సభాపరిపాలుఁ డర్జునో
దంతము యాదవుల్ దెలియునట్లు హజారమునందు భేరి య
త్యంతరుషాకషాయితహృదంతరుఁడై చఱపించె మించె ది
గ్దంతిఘటాశ్రవఃపుటభిదాచణభీషణభూరిభాంకృతుల్. 160

క. ఆవాదము విని హాలి మొగ, లైనయదూద్వహులు పురికి నరుదెంచి సభా
సీను లయి నరునికపటవి, ధానము మఱి మఱియు నడిగి తప్తాశయు లై. 161

తే. యతి యనుచు వేషభాషల నటమటించి, పొంచి తఱి వేచి కన్నియఁ గొంచు నరిగె
దొంగకుసన్న్యసి మనుమాట తిరము గాఁగ, నర్జునుం డద్దిరా యెంతదుర్జనుండు.

శా. ఏతన్మాత్రమె కార్యభార మని పైయెత్తెన్న కే నేఁడు ని
ర్భీతిన్ బాలికఁ గొంచుఁ బోవ నుచితంబే కందగర్వంబు దు
ర్నీతుల్ యాదవవీరసింహములతో నే నా బలారా బలా
రాతిప్రోద్భవుఁ డెంత చేసె నిది తీరా వీరరాణ్మౌళికిన్. 163

ఉ. వంచన చేసి యిట్లు చెలువం గొనిపోవఁ బ్రలంబవైరి సై
రించునె ధర్మదాధవవరేణ్యులభూములు దున్ని ధూళి గా
వించఁడె కిండికిండిగఁ బ్రవీరవిరోధికిరీటరత్నము
ల్వంచఁడె ఘోరసీరముసలంబులు వ్యర్థములే ధరించుటల్. 164

క. అని కాళిందీభేదనుఁ, డనువాక్య మొకింత విన్న యంతనె మేఘ
ధ్వనిఁ గెరలెడుమదకేసరు, లన యాదవాగ్రేసరులు మహామత్సరులై. 165

ఉ. యాదవవార్ధి వెల్లివిరియన్ మఱి యాఁగెడుపాటివీరుఁ డీ
క్ష్మాదిని లెవ్వఁ డిందులకు మీరలు గావలె నేమె చాలమే
పోదుమె కట్టితెత్తుమె ఋభుప్రభునందనుఁ డెంత వానికం
ద్రే దురమం దెదిర్చినను లేవు మదంతుము మాటలేటికిన్. 166

తే. అని యుదగ్రహాలగ్రహావ్యగ్రుఁ డైన
యన్నమాటలు సభవార లన్నమాట
లేమి చవిగామియును దాల్మి యోమి భక్త
జనకుశలకామి యలయదుస్వామి కనియె. 167

క. యదురాజకులశిరోమణి, యెదురా మీ కొకరుఁ డుచిత మెఱిఁగియుఁ బరు లెం
చ దురాప కోప మూనుట, చదురా తెగరానిచోట సైరణ తగదే. 168

క. ద్రోణాచార్యులశిష్యుఁడు, బాణాసననిపుణుఁ డరినృపాలకమకుటీ
శాణాగ్రతేజలోగ్రకృ, పాణాంచద్భుజుఁ డతండు ప్రభుమాత్రుండే. 169

ఉ. ఆపురమర్దనుం డయిన నాతని నడ్డము దాఁకి నిల్వఁగా
నోపఁడు మత్స్యయంత్రము మహోద్ధతి నేసి స్వయంవరంబునన్
ద్రౌపదిఁ గైకొనం జెనకురాజకుమారులపా టెఱుంగమే
మూఁపులు మూఁ డగున్ రిపుచమూఁపులఁ గన్నపుడే కిరీటికిన్. 170

ఉ. మాలిమి లేదు గాన ననుమానము నామదిఁ దోఁచె నప్పుడే
బాలిక సేవ సేయఁ బనుపన్ వలదంటిని గాదె దానికే
మేలువు కల్గు మేనమఱఁ డంతయె యాతఁడు నైన నైనదే
లోలత నింక నాగవలిలోపల నిష్ఠుర మేల పల్కఁగన్. 171

ఉ. క్రీడిసమాను లెంచఁ గలరే యిల యేడులలోనఁ దూలఁ డో
నాడఁడు వైరి యైన విడనాడఁడు నెయ్యము కోపగించియుం
బాడఁ గలట్టివాఁడు పరిపుండు సుభద్రకు హర్షవార్థిలో
నాడక నంతకంటె నను వైనవరుం డిఁక నెవ్వఁ డవ్వలన్. 172

ఉ. నమ్మినవారు పాండునృపనందను లందఱిలోన బెద్దగా
నిమ్మె గణించు ధర్మజుఁడు మీరటకున్ విజయంబు సేయ నే
గ న్మిందు కేఁగుదెంచి కడుఁ గన్నులఁ గప్పకొనుం బదుం దనం
దమ్ము[illegible] [illegible] [illegible] సహం[illegible]గన్. 173

మ. గజకంఖాణశతాంగపత్తిబలవర్గంబుల్ సమగ్రంబులై
భజియింపం బితృపుత్త్రపౌత్త్రసుహృదాప్తశ్రేణిఁ గూడం బ్రియా
నుజుఁడుం దాను సమస్తవస్తుధనసందోహంబుతో వచ్చె స
ర్వజనానందకరంబు గాఁగ నటు లింద్రప్రస్థముం జేరఁగాన్. 174

ఉ. అంతకు మున్నె కృష్ణుఁడు హలాయుధుఁ దోడ్కొని వచ్చుచున్నవృ
త్తాంత మెఱింగి తివి మెఱయన్ నగరిం గయిసేయఁ బంచి య
త్యంతవిసితి ధర్మజుఁడు దమ్ములుఁ దా నెదు రేఁగి రేవతీ
కాంతునకుం బ్రణామములు గాన్కలు సేసి యథాక్రమంబునన్. 175

మ. చెలువం దెచ్చుచు నుండి యీసున శునాసీరాత్మజుం డమ్మహా
బలముం జేరఁగఁ బోరు మేదురదురాపక్రోధముం బాసి లో
నలరం గౌఁగిటఁ జేర్చె శంభుజభుజాహంకారరేఖానిర
ర్గళమార్గప్రబహుంప్రలంబహ బహుంకారంబుగాఁ బల్కుచున్. 176

ఉ. బావ యటంచు వాని నెదురన్ భయభక్తుల మ్రొక్కవచ్చున
ద్దేవకిపట్టి ధర్మజుఁ డతిత్వరితమ్ముగఁ గ్రుచ్చి యెత్తి త
ద్భావ మెదం గదుప్పడఁగఁ దార్చినభంగిఁ గవుంగిలించి మా
కీవ గదయ్య సర్వశుభహేతువు నిచ్చలు నంచు నెంచుచున్. 177

తే. కెడల బలరామకృష్ణులు నడుమఁ దాను, భద్రదంతావళము నెక్కి పాండవేయ
ముఖ్యుఁ డతిరాజసంబున మువ్వెలుంగు, పోలికఁ బొసంగ వచ్చెను ప్రోలి కపుడు.

ఉ. అంతిపురంబులో నరిగి యన్నకు వందన మాచరించునా
కుంతికి మ్రొక్కి భక్తిఁ దమకుం బ్రణమిల్లినద్రౌపదీసతిన్
స్వాంతము రంజిలం బలికి శ్యామహరిత్ పరిధాను లొప్ప రం
ఱంతకు నిష్టబాంధవసమాగమసౌఖ్యమునం జెలంగుచున్. 179

క. దొర పెట్టినవారు పెట్టిరో, యని దాసీవితుదు లున్నహావణికలులుపా
పరిషిపము నింద్రభోగమె, దొరకెను దమకననివారు తుది లేరాకడున్. 180

క. వీయమువారికి నిట్లు ద, వీయముగా నుండి వచ్చి విపులశ్రమముల్
దీయ ముదం బొనరిచి కడుఁ, దీయము కనిపింపఁగా యుధిష్ఠిరుఁ డనియెన్. 181

క. చనువున బలిమిం గన్నియఁ, గొని వచ్చి వివాహ మాటకు స్వతంత్రులఁ గా
నొనరించినార మము ని, ట్లనుకూలత గల్గుబంధు లనిం గలరే. 182

తే. ఆదినారాయణుం డీవుఁ రాసురారి, యురగకులభూషణుండ వీ వరసిచూడ
నిట్టిమాబాంధవము గల్గ నెట్టిదకము, సేసినార మొకో మేము సీరపాణి. 183

చ. అని ప్రియభాషణంబుల మనోజ్ఞము రంజిలఁ జేయ సంభ్రమం
బున హలి సర్వసన్నహనముం దగ నిల్చెదు రేఁగి పెండ్లి సే
సినదొర యొందు లేఁ డనఁగఁ జెల్లెలి ముద్దులబిడ్డఁ గోరికల్
పెనఁగొనఁ బెండ్లికూఁతుఁగను బెండ్లికుమారుఁగఁ జేసి వేడుకన్. 184

సీ. సకలవాద్యములు బోరు కలంగ నెడ మీఁక నలుఁగులు నులుపాలు నడుచుచుండ
నిఖిలబాంధవరాజనికరంబు మేలైన యంబరల్ గొని వచ్చి పాడగనంగ
నాశ్రితవిద్వత్కవిశ్రేణులు యథేష్టసంభాషణల జాల సంభ్రమింప
విందులఁ గర్పూరవీటికాంబరవసంతముల నెల్లఁ నంత తసిని నొసఁగ

తే. బ్రియము వినయంబు దోఁప యోజకతఁ గల్గి, యచ్యుతాగ్రజభీమసేనాగ్రజన్ము
లంతటఁ మహాత్ములను జగం బెంచఁ జేసి, రుచిరగతి నొప్ప వైవాహికోత్సవంబు. 185

ఉ. అంతట నైదునాళ్లను మహామహిమం దగి దంపతుల్ గృహా
భ్యంతరదేశతార్యనతు లైనన కర్మిలి మ్రొక్కి రుక్మిణీ
కాంతుఁడు వల్కె లేనగవు గ్రమ్మఁగ మీ రిటు లెల్లకాలముల్
మింతురుగాక శోభనము మీఁదను శోభనమై ముదంబునన్. 186

క. అని దీవించిన లోలో, నను ముసిముసినవ్వు లోలయ నమ్రాననులై
తనరిరి వా రామాటకు, పునరభివాదనము సేయువోల్కి జనింపన్. 187

చ. తొలఁకెడు ప్రేమ బంధుగులతో మణిపాత్రికలందు నప్పుడు
జ్వలదమృతాన్నముల్ కొలముసామికి నప్పనగాఁగఁ బండువె
న్నెలబయలన్ భుజించి నెఱసీ తిసఁగన్ సగపాలుగింబురా
గులికినకమ్మవీడె మొకకొమలి యీఁగొని క్రీడి వేడ్కన్. 188

ఉ. చందురురాతిబాగడపుజంటబవంతి వెడందయంకణం
పుందగు లోని పార్శ్వమునఁ బొల్పగుపల్వగ కెంపుటంచుటా
కుం దెలిగుండకంబములఁ గ్రొంజిగిబోదెల నందగించి పై
పందులఁ బంచవర్ణమణిజాలకముల్ రహిఁ జూప లోపలన్. 189

ఉ. బంగరుమేలికంబములఁ బాటిలువాటపుమధ్యరంగముల్
చెంగట జీవరత్నములచెక్కడపుంబని మించుటెజ్జయి
ల్లుంగల వజ్రపుంబలుక లోవ పొసంగిన నొక్కచప్పర
మ్ముం గలభావచిత్రనవమోహనకేళిగృహాంతరంబునన్. 190

చ. కెలఁకుల వజ్రముల్ నడుమఁ గెంపులు మూలల ముత్తెముల్ పర
స్థలములఁ బచ్చలుం దనరి జాలి బిగం బసి హర్మ్యనందముల్

తెలియఁగఁ జేరి చూడఁ గడు వింతయుఁ గోటికిఁ గోటి యైనను
న్విలువ యొనర్పరానియొకనిద్దపుమంచము పై వసింపఁగన్. 191

ఉ. గోవజవాదికస్తురియుఁ గుంకుమ గంధము పైఁడిదిన్నెలన్
దావి గుబుల్కొనం గెలకఁ దార్చిరి పంజరకీరశారికల్
దేవ పరాకు సామి యని తెల్పఁగ రత్నపుఁగీలుబొమ్మలే
కావలెఁ గొంద ఱందు నుడిగంపుఁటొయారపుముద్దుజవ్వనుల్. 182

క. అందలికొందలిరుంబోం, డ్లందలికందళితశుకముఖాలాపరసం
బందలిమందలిమంజులు, నందలిబొందళ్ఁది తెరలు నవలం గలవే. 193

ఉ. చక్కఁదనంబు లెల్ల నొక చక్కిని దొంతరగాఁగ నిల్చెనో
యొక్కఁడఁ జూడఁ జూడ్కి కదియే విడిప ట్టగుఁ జూడఁ జూడఁగా
మిక్కిలి వింతయై మెఱయు మెచ్చులకున్నల పీ దొకింత య
మ్మక్క నుతింపఁగాఁ దరమె యాపడకింటివిలాససంపదల్. 194

తే. ఉండె నరపతి యందు సే నుబ్బుచుండ, నఖిలసామ్రాజ్య మేలినయంత వేడ్క
రమ్య మగునిల్లు మేలైనరాజముఖియుఁ, గల్గె నఁట యంతకన్న భాగ్యంబు గలదె.

క. అంతటఁ బ్రాణసఖితతి, కాంతామణిఁ గాంతుకడకుఁ గదియించుట కై
వింతగ మోమునఁ జెఱుఁగ, వింత గనంబడఁగ ముదితహృదయాంబుజ లై. 196

సీ. జడకుచ్చుఁ గైసేయుముడువు చెడియు విరుల్ వేవలి పట్టిన వీడకుండఁ
జేర్చుక్క నతి యింద తీర్చుము తిలకంబు కస్తూరి చెమటచేఁ గరఁగకుండ
గొనుఁబంటరవికఁ గుంకుమగంధ మలఁదుమో చేల యెంత యొరసినఁ జిటులకుండఁ
మొలనుం లిడిగ బొటిచలువ పొందుగఁ గట్టు సయ్యాటలను సెవి సడలకుండ

తే. తరుణి కీలుచ్చుఁగడ మెచ్చు తప్పదనుచు, నేరుపరు లైనవారిఁగా మెఱుఁగుటంత
గాంతనవసంగమార్హశృంగారవిభవ, లీల నలరించి రాజవరాలి నపుడు. 197

క. తడ వేటికి లేజవ్వని, విడె మీవలెఁ బతికి మంచివేళ సుమీ యి
ప్పుడు రాకన్నియ పల్లభు, కడఁ బెనఁగుడు గాక పెనఁగఁ గా దిటఁ దగునే. 198

సీ. ప్రియముతో రమ్మని పిలిచినఁ జేరఁ బోయెదవు గా కూరకుండెదవు సుమ్ము
చెంతఁ గూర్చుండఁగఁ జేఁ జాపఁ గూరుచుండెదవు గా కూరకుండెదవు సుమ్ము
విడెము చేతి కొసంగ వినయంబుతోడ నందెదవు గా కూరకుండెదవు సుమ్ము
మధురోక్తి వినఁ గోరి మాటాడ మాఱుపల్కెదవు గా కూరకుండెదవు సుమ్ము

తే. కాక బిగుఁ బైనఁ గొంత సిగ్గరితనంబు, గదలుకొని యున్నఁ గ్రక్కునఁ గదపు రాక
చక్కఁగ నొకింతసే పటు సమ్ముఖమున, నిలువుమీ రత్నపాంచాలిచెలువు మీఱి.

క. అనవలసి యుంటి మింతే, నినుఁ జూచిన నింద్రతనయునికి నింద్రతనూ
జునిఁ జూచిన నీకును మఱి, మన సూరక యున్నె పూర్ణిమాచంద్రముఖీ. 200

సీ. చిలుక నీచేఁ గాక చెలిచేత నుండదే నిమిరి యిప్పుడె మాట నేర్పవలెనె
యెదుటఁ గానిన వేయి కిడినారు దెమ్మని వీణ యిప్పుడె మేళవింపవలెనె
పటముగానుకఁ దెచ్చిపట్టిన దిప్పుడే చిత్తర్వునకు హర్వు చెప్పవలెనె
మంచిమాటలు దోఁచె నంచును బలుకలో నిప్పుడె కవిత వ్రాయింపవలెనె

తే. గంట నెప్పి నవారిఁ గ్రేఁగంట గనెదు, లెంప పోద మటన్న నటుంపు మనెదు
వడిగ రావమ్మ కంచియే పనుకటిల్లు, కన్నియలఁ గంటి మిటు లెంచుఁ గానమ్మ.

ఉ. ఎక్కడ దైన వేడుక మెయిన్ శుభవేళలఁ బాసు పెక్కుచో
నొక్కనుమంత సిగ్గు వడు చుండెను లేజవరాండ్రు లేకొ యో
యక్క యిదేమి యింత గలదా సుఖి రే పిటువంటివారె పొ
దక్కఁ బెనంగువారలు సదా మగనిం బిగికౌఁగిలింతలన్. 202

క. ఏకతమునఁ జెప్పదు మో, కాకందఱు వినెడునట్లు గాఁ జెప్పదు మో
మా కొక్కటి దోఁచినయది, నీ కెక్కడఁ గోప మగునొ నీరేజముఖీ. 203

ఉ. కేవలభక్తితో నచటఁ గేలివనంబున నీవు సారెకు
న్సేవ లొనర్చుచోఁ గలుగునే కత యేకత నిందు వచ్చుచోఁ
ద్రోవల నిల్తురే కత వధూవరు లిద్దఱు నొక్కటైనచో
నీవగఁ బాఱునో మనసు లెవ్వ రెఱుంగుదు రమ్మ జవ్వనీ. 204

ఉ. వేగిరకాఁడు మన్మథుఁడు వెన్కను ముందును జూడఁ డంచున్
వేగిరకాఁడు నీవిభుఁడు వీరిఁ గటాక్షములందె యేలఁ జా
ల్వేగిరకత్తె నీ వుచితరీతిఁ దలంతువొ వేళ యొంగువో
యాగరువంపుసిగ్గు లవు డెక్కడనుండు సరోజలోచనా. 205

ఉ. కన్నులఁ జేసి చూచినమొగ మ్మిటు త్రిప్పినఁ జే విదిర్చినం
గన్నుబొమల్ ముడించినను గాదన దుందుల కేమి యున్న యా
రున్న తెఱంగు నంగకము లున్న తెఱంగుఁ దలంచి చూచినం
గన్నియ మాకు నమ్మికలు గావు సుమీ పదిలక్ష లేనిపోయిన్. 206

తే. అయెఁ గా కుండె మంచిదే యాదు కేమి, కొంచెపే పిటు నవ్వితి మింతె మేము
చాలు నిఁక నైన యాగేల సరసములెనె, ప్రొద్దు పోయెను బదవమ్మ ముద్దుగుమ్మ.

చ. అని కయిదండ యొక్కమృదువల్లకపాణి యొసంగ నొక్కతె
హానివమాత్రికోపమనఖాంకుర పాపట చక్కదువ్వ కో

భవశకునమ్ము లొక్క కలభాషిణి ముందఱఁ దెల్ప మందగా
మిని యనుటెల్ల నప్పు డిఁక మిక్కిలిగాఁ దనయాను నిల్వఁగన్. 208

ఉ. తాలిమిఁ గ్రుంగఁ ద్రొక్కి మది దత్తరముల్ దమియున్ భయంబు హే
రాళము గాఁగ మైఁ జెమట గ్రమ్మఁగఁ గొంకుచు మెల్ల మెల్ల నే
బాలిక యేఁగ దెంచె విభుపాలికిఁ బ్రాణసఖుల్ త్రిమల్పఁగా
యేలిక మ్రోలకున్ మనవి సేయఁగ నయ్యభిమానిపాలికన్. 209

ఉ. చంచలనేత్ర రాఁ గలుగుసంభ్రమ మేమనవచ్చు వాసవ
ముంచుకొనెన్ సమస్తగ్రహముల్ మిఱుమిట్లులు గొంచు నల్లడల్
ముంచుకొనెం గనుంగొనలు ముంగిటి కించుక రాక తొల్తనే
ముంచుకొనెన్ నృపాలునకు మోహము గోర్కులు నెమ్మనంబునన్. 210

తే. మఱుఁగఁ గోరముకన్నియ తెఱఁగుఁ జూచి
చూడఁ గోరెడి రఘువరాజునందఁ జూచి
వలఁతు లయినట్టి సూసుమిత్రిపాలను లప్పుడు
కూర్చి నమకూర్చి యిరువుర సుమిత్రి యనిరి. 211

తే. తేరు నా నెట్లు గడపెదో తెలియరాదు, తెరు గనలించునట్లు దో తేరవలనె:
గన్నె యుండాఁక నే మెఱుంగదు సుమయ్య, తేరుగడ కాఁగ మెల్లనె దిద్దుకొనుము.

క. పాటలబింబాధర కసి, గాటల కోప వని చలునగలు దెలుపంగా
నేటికి నెఱిఁగి నమ్ముము, మాటిన నిచ్చెదవు మీ చేతి దిఁకన్. 213

తే. మీర తెఱఁగంగ బలసు శృంగార మెల్ల
యువతితిలకంబుకంటె నోనమునోను
విభుఁ డది మెచ్చి కర్పూరవీటి యొసఁగ
ముద్దుమొగ మెత్తరాదె యో మోహనాంగి. 214

క. బలరాజు గొల్చునంతటి, చెలువుం డని నీవు డెందమునఁ గనుఁగొనఁ జెప్పె డిదేమీ
కలఁ డిఁక నీపాలింటన్, తెలియుము యలచంపమాము జేజే యెపుడున్. 215

క. రావక్క వక్కలాకులు, గోవక్క శుభోక్తముగఁ గొబ్బున విభుచే
నీవక్క సేవ సేయుము, నీ యక్కఱ కలిగె రమణునికిఁ జిత్తము రాన్. 216

తే. అనుచుఁ గప్పురబాగాలు నాకుమడుపు
లచ్చకోరాక్షి చేతి కందిచ్చి మిగుల
నంతికము సేర్చి చేపట్టు మయ్య కోర్కు
లాదవఁ గాఁ సేయు నాసామి యువతిశయము. 217

క. అసి కన్నియ హస్తాబ్జముఁ, దన శ్రీహస్తమునఁ జేర్పఁ దాత్పర్యమునన్
గొని యామాటలచతురత, మనమున మెచ్చుకొనురసికమణి వేమాఱున్. 218

చ. కలయఁగ మంచిలగ్న మిది గట్టిగ నే గడె లెన్నియయ్యెనో
తెలిసెద నంచు నొర్తుఁ జనుదేర నదే మని యొర్తు నెచ్చెలిం
బిలిచెద నంచు నొర్తె నొకపేరిడి వారిటు లేఁగి రంద ఱ
చ్చెలియలవెంట నే సగము సిగ్గరి గన్ దరుణీలలామకున్. 219

ఉ. పంచశిలీముఖంబులును బచ్చనివిల్లును బూని యెక్కసం
బించుచు నిర్భరం బెనఁచి నెమ్మిఁ గరంచుకడంకఁ జూడుమీ
యంచు గవాక్షసీమ నపు డాయెలతెమ్మెరఁ గూడి వేడుకన్
బొంచులు సూడఁ గాఁ దొడఁగె బో మకరాంకుఁడు గాన కుందఁగన్. 220

తే. పతియు సతికేలుపట్టినపట్టు విడక
పెడమఱల వామకరమునఁ బిరుదుఁ జుట్టి
పట్టి రా నీడ్చి కూర్చుండఁ బెట్టినపుడు
తొడ తొడయుఁ దాఁకఁ దమిసిగ్గు గదసు నుంక. 221

సీ. నెఱికొప్పుఁ గొనగోర నిమిరినయంత నే తళుకులేముద్దుఁజెక్కిలి చెమర్చెఁ
దళుకులేముద్దుఁజెక్కిలి నొక్కినంత నే వలిగుబ్బచనుఁగవ పులకరించె
వలిగుబ్బచనుఁగవ నలమినయంత నే నతనాభినీవిబంధంబు ప్రిదిలె
నతనాభినీవిబంధము నంటునంత నే తను వెల్లఁ బరవశత్వంబు నొందె
తే. నవలఁ జెప్పెడి దేమి యానవరసికుఁడు, తావిచెంగావిచక్కెరమోవి గ్రోలి
కుసుమశరుకేళి నేమేమిగుఱుతు లిడెనొ, బాలయెఱుఁగదు సౌఖ్యాబ్ధిఁ దేలియపుడు.

క. గాఢాలింగనవిముఖము, రూఢాంగస్వేదభరము రుంద్రవ్రీడా
గూఢాపాంగము నగుచు న,వోఢాసంగమము వేడు కొసఁగెం బతికిన్. 223

సీ. వీడుకొప్పునసామ విరిదండ దెరఁ గ్రమ్మఁ గమ్మకస్తురిబొట్టు చెమ్మగిల్లఁ
దనువున మేల్పూఁత తావిమాత్రమె చిక్కఁ జిక్క చన్గవ సరుల్ చిక్కువడఁగ
నొసలిపై ముంగురుల్ ముసిరి ముద్దువటింపఁ జూపు పాతకంతకు సొలపుఁ జూపఁ
జిన్నారిచెక్కులు చెమటఁ జిత్తడి నొంద నందంద యూర్పులు సందడింప
తే. నపుడు సమ్మతి పతి వేడ నవఁగి పెనఁగి, లోనుగాకుండియును మృగీవిలోలనయన
యతని నానందవార్ధి నోలార్చె నౌర, కలయికలఁ గల్గుహారువులకలిమివలన. 224

తే. నొక్కి పలుమొన బలుమొన నొక్కు సేర్చె, నంటి గోరులచేఁ గళలంట సేర్చెఁ
జొక్కి బిగిఁగౌఁగిలింతలఁ జొక్కు సేర్చెఁ, జెలువుఁడు నవోఢఁ బ్రౌఢఁగాఁ జేయునపుడు.

సీ. ఒలిబిలివలినాలి మొలకతెమ్మెరలు గమ్మని మేనితావుల ననుసరింప
నలరుఁదేనియ లాని యలరుతుమ్మెదదిమ్ము జంటచూపుల వెనువెంటఁ దిరుగఁ
జిగురాకుమేఁతలఁ బొగరొందుకోయిలల్ పాటల నీటు వెంబడి వెలుంగఁ
గుల్కుఁ బల్కులముద్దుగుల్కు చిల్కల నేర్పు పలుకులబెళుకులపజ్జ నిలువ
తే. పలితియుఁ బలితియును నారామతతుల నతుల
రతులఁ బెనఁగిరి చతురత లతిశయిల్లఁ
దొలుతఁ దమ నేఁచువారలె కొలిచి యుండ
వేడ్కఁ గన్నను మఱి వేఱె వేడ్క గలదె. 226

క. నెల మసలె నంతఁ గాంతకు, నెలకొనె వేవిళ్లు పెల్లు నిద్దపుమేనం
దళతళ మని మెయిపూఁతల, తళతళఁ బసుకొత్తఁ గ్రొత్తధవళిమ దోఁచెన్. 227

సీ. కలదు లేదో యనుకొను గానఁగ నయ్యె ఱెప్పల నలసత గప్పుకొనియెఁ
గులుకుఁ జన్నుబ్బులు పలుదలై మెఱుఁగెక్కె నూఁగారుపైఁ గప్పు నూలుకొనియెఁ
జెక్కుటద్దంబుల నెక్కొనెఁ దెలినిగ్గు బడలిక నడుపులఁ గదలుకొనియెఁ
బట్టాటచెమటలచిత్తడి మెయినిండె సారెకు నూర్పులు సందడించె
తే. నరుచి గన్పించె నొకచెల్వ మంకురించెఁ
వళులు సమ మయ్యెఁ బొట్టముల్ దఱుచు మీఱె
మొలచెఁ గోర్కులు నెమ్మేన నిలిచె నలఁత
నెలఁత కేర్పడఁ దొలుచూలు నిలుచు నపుడు. 228

మ. కలుముల్ గన్నులఁ జిల్కు కల్కి మదిలో గన్నట్టిచందాన నా
కలశాంభోనిధివీచికల్పకరువుం గన్నట్టియందంబునన్
గలకంఠీకులరత్న మంత శుభలగ్నంబందు నిం పొందఁగాఁ
గులదీపం బగునట్టిపట్టిఁ గనె దిక్కుల్ దీప్తిఁ బెం పెక్కఁగన్. 229

క. ఋభువిభుసుతునకుఁ దనయుఁడు, ప్రభవించినసమయమున గుబాలునఁ గురిసెన్
నభమున సుమనోవర్షము, గుభగుభనినదములఁ గ్రందుకొనె దుందుభులున్. 230

తే. అపుడు పార్థుఁడు శుభలేఖ ననుప ననుప, మానవిభవుండు శౌరి సమానమాన
వాధినాథులు గొలువంగ నరుగుదెంచె, చెలిమిలోఁ దుత పాండవు లెదురుకొనఁగ.

క. హలి సాత్యకితోడఁ గుతూ,హలి యై తనసరస రాఁగ నంగనయును దా
నల బలరిపుసుతునగరికి, నలబలము చెలంగ నరిగె హరి గని వేడ్కన్. 232

క. మన్యువిదగ్ధుఁ డల శత,మన్యుతనూభవుఁడు లోకమాన్యవిపశ్చి
న్మాన్యులయనుమతి సుతు నభి,మన్యుం డని పేరు వెట్టె మది ముదమొదవన్. 233

క. చెల్లెలికిని మఱఁదికి మే, నల్లునకు ననర్ఘ్యమణిమయాభరణంబుల్
వల్లభయుం దాను యదుకుల, వల్లభుఁ డపు డొసఁగె బంధువర్గము మెచ్చన్. 234
తే. కువలయాక్షులు వెనుచుమక్కువల వలన, నేటఁ బెరిఁగెడివాఁ డొక్కపూఁటఁ బెరిఁగి
మెల్లమెల్లన శైశవ మెల్ల జాఱ, నందె యౌవన మారాజనందనుండు. 235

సీ. మనుమార్గమున భూమి మనుమార్గ మంతయు స్థిరబుద్ధి యగుటయు స్థిరుఁడు తెలుప
బాటవన ద్వైరిపాటనక్రమ మెల్ల దరవర్జితుఁడు వృకోదరుఁడు తెలుప
రంగదుత్తుంగతురంగాధిరోహ ముద్దండబాహుఁడు నకులుండు తెలుప
సురభిరక్షణకీర్తి సురభిళదిఙ్మండలుం డగుతపనుజన్ముండు తెలుప
తే. వివిధకోదండపాండిత్యవిలసనంబు, తానె తెలుపంగ నేర్చె నతనయుఁ డెపుడు
సేవ సేయఁగ సంతతశ్రీ వెలుంగ, విజయుఁ డలరారె శాశ్వతవిజయుఁ డగుచు.

క. శ్రీరాజిలు రఘునాథో, ర్వీరమణుని పేర వెలయు విజయవిలాసం
బారోగ్యభాగ్యసంప, త్సారస్వతజయము లొసఁగుఁ జదివిన వినినన్. 237

## ఆశ్వాసాంతము.

ఉ. శ్వేళగభీరణాంధన విజత్వర శుభ్రయశోనిశాల ధా
రాళగళన్మదద్విరదరాజికరాజసభాంగణా ఘనా
వేలగరిష్ఠదానపదవీపరితోషితకాళిగాసమా
చోళకవిద్విజస్తుతవచోలస చోలగమానభంజనా. 238

స్రగ్విణి.—
దుగ్ధవారాశివిద్యోతికీర్తి సుధా, భుగ్ధరీణామనాగ్భోగవర్తి స్పృహా
దృగ్ధుతాశేషధాత్రీమరున్నిస్స్వతా, స్నిగ్ధసారస్వత స్సిద్ధసారస్వతా. 239

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధప్రసిద్ధసారస్వతసుధాసారజనితయశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యతనయ వినయధురీణ సకలకళాప్రవీణాచ్యుతేంద్రరఘునాథభూపాలదత్తహస్తముక్తాకటక కవిరాజమాన వేంకటకవిరాజప్రణీతంబయినవిజయవిలాసం బనుమహాప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

విజయవిలాసము

సంపూర్ణము.

---

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1929.

# ఆంధ్రగ్రంథములు.

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి | 1 | 4 |
| అడవిమల్లెలు | 0 | 8 |
| అనంతునిఛందము, ఛందోదర్పణము | 0 | 14 |
| అనిరుద్ధచరిత్రము | 0 | 8 |
| అప్పకవీయము, నూతనముద్రితము | 2 | 8 |
| అంబరీషోపాఖ్యానము, సటీక | 0 | 4 |
| ఆంజనేయదండకము, హనుమద్దండకము | 0 | 2 |
| ఆంధ్రభాగవతము | 5 | 8 |
| ,, మేలుప్రతి 2 సంపుటములు | 7 | 8 |
| ఆంధ్రభారతము, 7 సంపుటములు | 14 | 0 |
| డిటో 3 సంపుటముల ప్రతి | 13 | 0 |
| ఆదిసభాపర్వములుగల సంపుటము | 2 | 0 |
| ఆరణ్యపర్వము | 2 | 0 |
| విరాటోద్యోగపర్వములు | 2 | 0 |
| భీష్మద్రోణపర్వములు | 2 | 0 |
| కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు | 2 | 0 |
| శాంతిపర్వము | 2 | 0 |
| ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు | 2 | 0 |
| ఆదిపంచకము, ఒకటేసంపుటము | 5 | 8 |
| యుద్ధపంచకము ,, | 3 | 12 |
| శాంతిసప్తకము ,, | 3 | 12 |
| ఆంధ్రభారతవిమర్శనము | 0 | 8 |
| ఆంధ్రబ్రహ్మాండపురాణము | 5 | 0 |
| ఆంధ్రలలితోపాఖ్యానము | 1 | 8 |
| ఆంధ్రభాషాభూషణము | 0 | 2 |
| ఆంధ్రభాషార్ణవము | 0 | 12 |
| ఆంధ్రనామసంగ్రహమువగైరా | 0 | 12 |
| డిటో కాలికోబైండు | 1 | 0 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| ఆంధ్రచంద్రాలోకము, సటీక | 0 | 8 |
| ఉత్తరరామాయణము | 2 | 0 |
| ఉత్తరహరివంశము | 1 | 8 |
| కవికర్ణరసాయనము | 1 | 8 |
| కళాపూర్ణోదయము | 2 | 4 |
| కాశీఖండము, క్రొత్తకూర్పు | 1 | 8 |
| కుచేలోపాఖ్యానము, సటీక (భాగవత) | 0 | 4 |
| డిటో ఘట్టుప్రభుకృతము | 0 | 6 |
| కృష్ణరాయవిజయము | 0 | 8 |
| గజేంద్రమోక్షము, సటీక | 0 | 6 |
| డిటో కాలికోబైండు | 0 | 8 |
| గోపీనాథరామాయణము, 2 సంపుట | 7 | 8 |
| చాటుపద్యమణిమంజరి, 1-వభాగము | 1 | 4 |
| డిటో 2-వభాగము | 1 | 10 |
| చెన్నబసవపురాణము | 1 | 2 |
| జైమినిభారతము | 1 | 0 |
| తెనుఁగుసమస్యలు | 0 | 2 |
| దసరాపద్యములు | 0 | 1 |
| నరసభూపాలీయము, అట్టబైండు | 0 | 10 |
| నలోపాఖ్యానము, సటీక | 0 | 6 |
| నలచరిత్ర, ద్విపద | 0 | 14 |
| నిర్వచనోత్తరరామాయణము | 1 | 0 |
| నిరంకుశోపాఖ్యానము | 0 | 6 |
| నీతిపద్యసంగ్రహము, సటిప్పణము | 0 | 4 |
| నీలాసుందరీపరిణయము | 0 | 4 |
| నృసింహపురాణము | 1 | 0 |
| పంచతంత్రము, నారాయణకవిది | 0 | 12 |
| ప్రభావతీప్రద్యుమ్నము | 0 | 10 |
| డిటో కాలికోబైండు | 0 | 14 |
| పారిజాతాపహరణము | 0 | 8 |
| బ్రహ్మోత్తరఖండము | 1 | 0 |
| భాస్కరరామాయణము | 4 | 0 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| భోగినీదండకము | 0 | 1 |
| మార్కండేయపురాణము మారనది | 1 | 12 |
| మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామి శాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగముద్రించియున్నారము | 2 | 0 |
| మూన్నాళ్లముచ్చట | 0 | 4 |
| మొల్లరామాయణము, చిన్నసైజు | 0 | 10 |
| రసికజనమనోభిరామము | 0 | 12 |
| ,, కాలికోబైండు | 1 | 0 |
| రంగనాథరామాయణము, ద్విపద | 3 | 0 |
| రంగరాయచరిత్రము | 0 | 8 |
| ,, కాలికోబైండు | 0 | 12 |
| రాఘవపాండవీయము, సటీక | 2 | 4 |
| రాజయోగసారము, ద్విపద | 0 | 4 |
| రాజశేఖరవిలాసము | 0 | 8 |
| ,, కాలికోబైండు | 0 | 14 |
| రామరాజీయము, చక్కనిప్రతి | 0 | 12 |
| రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి | 0 | 8 |
| ,, కాలికోబైండు | 0 | 12 |
| రుక్మిణీకల్యాణము, సటీక | 0 | 8 |
| ,, కాలికోబైండు | 0 | 10 |
| రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము | 0 | 10 |
| ,, కాలికోబైండు | 0 | 14 |
| లంకావిజయం(రావణదమ్మీయము) | 1 | 4 |
| వసుచరిత్రవిమర్శనము | 1 | 0 |
| వసుచరిత్ర, సవ్యాఖ్యానము | 4 | 0 |
| విక్రమార్కచరిత్రము, జక్కనకవి | 1 | 4 |
| ,, కాలికోబైండు | 1 | 10 |
| విజయవిలాసము | 0 | 8 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| విదురనీతి, సటీక, (ఆంధ్రభారతం) | 0 | 5 |
| వేంకటాచలమాహాత్మ్యము | 1 | 0 |
| ,, కాలికోబైండు | 1 | 6 |
| వేమనపద్యములు, చక్కనికూర్పు | 0 | 6 |
| ,, బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో | 1 | 4 |
| ,, (3000) ఆంధ్రతాత్పర్యము | 3 | 8 |
| వైశ్యపురాణము | 1 | 4 |
| శకుంతలాపరిణయము, కృష్ణకవి | 0 | 12 |
| శశిరేఖాపరిణయము, అప్పప్పకవి | 0 | 12 |
| శివలీలావిలాసము | 0 | 6 |
| శృంగారనైషధము, శ్రీనాథకవి | 1 | 0 |
| ,, కాలికోబైండు | 1 | 6 |
| శృంగారశాకుంతలము, పినవీరభద్రకవి | 0 | 12 |
| సహస్రకంఠరామాయణము | 0 | 12 |
| సప్తమస్కంధము, సాధారణప్రతి | 0 | 6 |
| ,, సటీక, చిన్నసైజు | 1 | 0 |
| సారంగధరచరిత్రము | 0 | 8 |
| సానందోపాఖ్యానము | 1 | 0 |
| సీతారామాంజనేయసంవాదము, సటీక, చక్కనిప్రతి | 2 | 0 |
| ,, మేలుప్రతి, కాలికోబైండు | 3 | 8 |
| సులక్షణసారము, సటీక | 0 | 8 |
| ,, కాలికోబైండు | 0 | 12 |
| హరిశ్చంద్రోపాఖ్యానము | 0 | 12 |
| ,, మేలుప్రతి, కాలికోబైండు | 1 | 2 |
| ఆంధ్రనాయకశతకము | 0 | 4 |
| మాతృశతకము | 0 | 1 |
| సుమతిశతకము, సటీక | 0 | 3 |
| కుమారీశతకము ,, | 0 | 3 |
| దాశరథీశతకము ,, | 0 | 4 |
| మానసబోధశతకము ,, | 0 | 8 |
| భాస్కరశతకము ,, | 0 | 4 |
| కలువాయిశతకము ,, | 0 | 4 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| నృసింహశతకము | 0 | 3 |
| చంద్రశేఖరశతకము | 0 | 2 |
| దేవకీనందనశతకము | 0 | 2 |
| సర్వేశ్వరశతకము | 0 | 2 |
| సుబగిమన్నశతకము | 0 | 2 |
| కాంతాలలామశతకము | 0 | 4 |
| కృష్ణశతకము | 0 | 2 |
| వృషాధిపశతకము | 0 | 2 |
| నారాయణశతకము | 0 | 2 |
| సింహాద్రినారసింహశతకము | 0 | 3 |
| జగన్నాయకశతకము | 0 | 2 |
| ప్రసన్నరాఘవశతకము | 0 | 3 |
| రామరాఘవశతకము | 0 | 2 |
| రామరామశతకము | 0 | 2 |
| రామతారకశతకము | 0 | 4 |
| రామప్రభుశతకము | 0 | 2 |
| రామలింగేశశతకము | 0 | 3 |
| భద్రాద్రిరామశతకము | 0 | 2 |
| శివముకుందశతకము | 0 | 2 |
| సదానందయోగిశతకము | 0 | 2 |
| ఒంటిమిట్ట రఘువీరశతకము | 0 | 2 |
| కాళహస్తీశ్వరశతకము | 0 | 2 |
| కాళహస్తిశతకము, 'సాంబశివామహాప్రభో' | 0 | 2 |
| కుక్కుటేశ్వరశతకము | 0 | 3 |
| చిత్తబోధశతకము, తాత్పర్యసహితం | 0 | 3 |
| కామధేనువుకథ | 0 | 2 |
| శ్రీవివేకానందవిజయము | 1 | 12 |
| ప్రాచీనదేశచరిత్రలు | 1 | 12 |
| భారతమణిమణులు, ప్రథమభాగం | 0 | 12 |
| ,, ద్వితీయభాగము | 0 | 8 |
| శ్రీమహాభక్తవిజయము | 4 | 0 |
| నీతిచంద్రిక, చిన్నయసూరిగారిది | 0 | 8 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| పంచతంత్రము, వచనము, సులభశైలి | 0 | 8 |
| హితోపదేశము, సులభశైలి | 0 | 12 |
| సంగ్రహరామాయణము | 0 | 10 |
| సంగ్రహభారతము | 1 | 0 |
| తెనాలిరామలింగనికథలు, జీవితము | 0 | 4 |
| సంస్కృతనాటకకథలు | 1 | 4 |
| దశకుమారచరిత్రము, సంజీవరాయశాస్త్రిది | 1 | 8 |
| మదనకామరాజుకథలు | 0 | 14 |
| దక్కనుపూర్వకథలు | 1 | 8 |
| భోజునికథలు | 0 | 8 |
| విక్రమార్కునికథలు | 0 | 8 |
| బేతాళునికథలు | 0 | 8 |
| పరమానందయ్యశిష్యులకథలు | 0 | 3 |
| వైద్యులకథలు | 0 | 4 |
| తాతాచార్యులకథలు | 0 | 6 |
| నలుగురుమంత్రులకథలు | 0 | 4 |
| అయిదుగురుదొంగలకథలు | 0 | 6 |
| శ్రీ[illegible]గారి ఉపన్యాసములు | 0 | 2 |
| సూరతు కాంగ్రెసు ఉపన్యాసము | 0 | 2 |
| స్వామిరామతీర్థజీవితము | 0 | 2 |
| శ్రీరామానుజాచార్యచరిత్ర | 0 | 2 |
| శాలివాహనచరిత్ర | 0 | 3 |
| శ్రీలాలాలజపతిరాయిజీవితము | 0 | 2 |
| రామకృష్ణపరమహంసచరిత్రము | 0 | 3 |
| బాలగంగాధరతిలకుచరిత్రము | 0 | 4 |
| శ్రీగోపాలకృష్ణగోఖ్లేజీవితము | 0 | 2 |
| శ్రీమహాదేవగోవిందరానడేజీవితము | 0 | 2 |
| శివాజీచరిత్రము, ప్రతిమతో | 0 | 8 |
| శ్రీశంకరాచార్యచరిత్ర ,, | 0 | 3 |
| శ్రీవేమనయోగిజీవితము ,, | 0 | 2 |
| దాదాభాయినౌరోజీచరిత్ర ,, | 0 | 2 |

| ప్రతి 1-కి | | రూ. | అ. |
|---|---|---|---|
| శ్రీ కరంచంద్ గాంధిజీవితము | ,, | 0 | 4 |
| బుద్ధచరిత్రము | ,, | 0 | 4 |
| నెపోలియన్ చక్రవర్తి చరిత్రము | | 0 | 4 |
| సోదరినివేదితజీవితము | ,, | 0 | 2 |
| శ్రీ గైక్వారుగారిజీవితము | ,, | 0 | 2 |
| వివేకానందస్వామిజీవితము | ,, | 0 | 2 |
| శ్రీ కృష్ణదేవరాయచరిత్ర | ,, | 0 | 3 |
| అనిబిసెంటుచరిత్ర | ,, | 0 | 4 |
| లార్డుక్లైవు జీవితము | ,, | 0 | 8 |
| శ్రీ చిత్తరంజనదాసుజీవితము | ,, | 0 | 4 |
| ఆలీసోదరులజీవితము | ,, | 0 | 4 |
| మైరావణచరిత్ర, చక్కనికూర్పు | | 0 | 2 |
| మదనమోహనమాళవ్యాగారి జీవితము | | 0 | 2 |
| చైతన్యజీవితము | | 0 | 4 |
| శ్రీ రామమూర్తిగారి ఆంధ్రకవి జీవితములు | | 3 | 8 |
| అనాథసాగరము చక్కరాయ సముద్రచరిత్ర | | 0 | 12 |
| రామదాసుచరిత్ర, ప్రతిమతో | | 0 | 12 |
| ఈసపునీతికథలు | 1-వ భాగము | 0 | 6 |
| డిటో | 2-వ భాగము | 0 | 8 |
| అరేబియన్ నైట్సుకథలు | | 1 | 4 |
| రేచుక్కపగటిచుక్కకథలు | | 0 | 3 |
| మర్యాదరామన్నకథలు | | 0 | 2 |
| షేక్స్పియర్ నాటకకథలు | | 1 | 8 |
| పరిహాస్యవినోదకథలు | | 0 | 12 |
| సీతారామము | | 1 | 4 |
| సత్యసేనవిజయము | | 0 | 4 |
| దుర్గేశనందిని, నవల | | 0 | 8 |
| ఐవన్హో, నవల, క్రొత్తకూర్పు | | 0 | 8 |
| మదాలస | ,, | 0 | 10 |
| సుజనరంజని | ,, | 0 | 8 |

| ప్రతి 1-కి | | రూ. | అ. |
|---|---|---|---|
| రోషినార | ,, | 0 | 12 |
| ఉన్మాదిని | ,, | 0 | 4 |
| రాధారాణి | ,, | 0 | 4 |
| లీల | ,, | 0 | 4 |
| టిప్పుసుల్తాన్ | ,, | 1 | 4 |
| అస్తమయము, నవల | | 0 | 8 |
| రాజర్షి | | 0 | 11 |
| తారాబాయి, చక్కనినవల | | 0 | 12 |
| దిలారాము | ,, | 1 | 4 |
| సాంఘికదౌర్జన్యము | | 0 | 14 |
| ఆనందమఠ, నవల | | 0 | 12 |
| మనోహరి, నవల | | 0 | 14 |
| వీరబాల | | 0 | 8 |
| లాలాబాయి | ,, | 0 | 8 |
| ఆంధ్రరాష్ట్రము | ,, | 0 | 14 |
| విజ్జలదేవి, నవల | | 1 | 4 |
| కపాలకుండల | | 0 | 12 |
| లక్షణ, నవల | | 0 | 10 |
| సౌందర్యశిల | | 1 | 0 |
| హేమలత | | 0 | 12 |
| రామచంద్రవిజయము | | 0 | 12 |
| వచనవ్యాకరణము | | 0 | 4 |
| ఆంధ్రశబ్దచింతామణి, టీక | | 0 | 8 |
| హిందూ ఇంగ్లీషుబాలశిక్ష | | 0 | 4 |
| హిందూతెలుగుబాలబోధ | | 0 | 3 |
| హిందూతెలుగు మొదటివాచకము | | 0 | 8 |
| పెద్దబాలశిక్ష | | 0 | 8 |
| ఆంధ్రద్రవిడబాలశిక్ష | | 0 | 8 |
| తెలుగుసామెతలు, ఇంగ్లీషర్థముతో | | 1 | 0 |
| అద్వైతసంగ్రహము | | 0 | 2 |
| పాకశాస్త్రము | | 1 | 8 |
| అధ్యాత్మరామాయణకీర్తనలు | | 0 | 10 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| చైత్రయపనములు | 0 | 14 |
| వాసుదేవమననము | 0 | 10 |
| ఆకాశవిమానములు | 0 | 8 |
| శ్రీగాంధిమహాత్ముని హైందవ స్వరాజ్యము | 1 | 0 |
| ,, సహాయనిరాకరణతత్త్వము | 0 | 6 |
| గాంధిమహాత్ముని జీవితము, వ్యాసములు, ఉపన్యాసములు ఉపదేశములు, ప్రథమభాగము | 1 | 8 |
| కాశీబొబ్బిలినాటకము | 0 | 12 |
| శ్రీమదాంధ్రవచనభాగవతము ద్వాదశస్కంధములు | 7 | 0 |
| తిలకుగారి సెడిషన్ కేసు, ఉపన్యాసములు | 0 | 14 |
| పంజాబుఅల్లరి, సహాయనిరాకరణోద్యమము. దేశీయ మహాసభవారిచే నిర్మింపబడిన కమిటీవారి రిపోర్టు ననుసరించి ఆంధ్రప్రజాసంఘము వారిచే చిత్రపటములతో ప్రకటింపబడినది | 0 | 8 |
| యజుర్వేదసంధ్యాగ్రహము | 0 | 8 |
| ఆంధ్రశబ్దమంజరి | 0 | 4 |
| బాలవ్యాకరణము, శ్రీచిన్నయసూరిది | 0 | 12 |
| ఆంధ్రకన్నడబాలశిక్ష | 0 | 3 |
| బాలచంద్రోదయము, అలఘుకౌముది బ. సీతారామాచార్యులవారిది | 0 | 8 |
| శబ్దార్థచంద్రిక, శ్రీమహంకాళి సుబ్బారాయకృత ఆంధ్ర నిఘంటువు | 4 | 0 |
| వాశిష్ఠరామాయణము, ద్విపద | 1 | 4 |

| | ప్రతి 1-కి రూ. | అ. |
|---|---|---|
| షడ్భాషామంజరి (ఆరుభాషల ఒక చిత్రికి) | 1 | 0 |
| **Sankaranarayana's Telugu—English Dictionary.** శంకరనారాయణగారి తెనుగు-ఇంగ్లీషు నిఘంటువు | 5 | 0 |
| **Sankaranarayana's English—Telugu Dictionary.** శంకరనారాయణగారి ఇంగ్లీషు-తెనుగు నిఘంటువు, అనేక క్రొత్తపదములు చేర్చి సంస్కరించి మరల ముద్రింపబడినది | 8 | 0 |
| నీతిచంద్రిక | 0 | 4 |
| ప్రహ్లాదచరిత్ర, ప్రతిమలతో | 0 | 4 |
| సావిత్రి | 0 | 6 |
| హరిశ్చంద్ర | 0 | 6 |
| ఇండియన్ పినల్ కోడ్, అను ఇండియా దేశపుశిక్షాస్మృతి 1860-వ సం\|పు 45-వ ఆక్టు | 4 | 0 |
| గ్రామోద్యోగస్థుల మాన్యుయల్, అనగా మునసబు, మణియగారు, కరణముల మాన్యుయల్ | 2 | 0 |
| గ్రామమునసబు మణియగార్ల స్పెషల్ టెస్టుపరీక్షా ప్రశ్నోత్తరములు. రెండుభాగములు. | 1 | 8 |

## వావిళ్ల వాచకపుస్తకములు:—

| | | |
|---|---|---|
| మొదటితరగతిపుస్తకము | 0 | 3 |
| *రెండవతరగతి పుస్తకము | 0 | 3 |
| *మూడవతరగతిపుస్తకము | 0 | 4 |
| *నాల్గవతరగతిపుస్తకము | 0 | 5 |
| సులభగణితము, మొదటిభాగము | 0 | 8 |

*టెక్స్టుబుక్ కమిటీవారిచే అంగీకరింపబడినవి.

**వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,**
**292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.**